26-01Pg1exHMNWJQETCBV.qxd:26-01Pg1exHMNWJQETCBV.qxd 1/1/02 8:40 AM Page 1

ఫోటోపై సంభాషణ... గత వారంలోని ప్రత్యేక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
fb.com/vaartha



శుభాకాంక్షలు
76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.
-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ &మేనేజింగ్ డైరెక్టర్

Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
26-1-2025 ఆదివారం సంపుటి: 30 సంచిక: 358 పేజీలు: 14 వెల: 8.00

# సుపరిపాలనకు దిక్సూచి భారత్



## దేశ ప్రజలకు రాష్ట్రపతి ముర్ము గణతంత్ర దినోత్సవ సందేశం

**న్యూఢిల్లీ, జనవరి 25:** స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ ఏడాది గణనీయమైన నిర్ణయాలతో మరింత ముందుకు వెళుతున్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. గణతంత్రదినోత్సవం సందర్భంగా ఆమెదేశప్రజలనుద్దేశించి తన సందేశం ఇచ్చారు. ప్రపంచదేశాలకు ధీటుగా ఎదుగుతున్న భారత్ ఆర్థికవృద్ధిలో కూడా పోటీపడుతోందని, దీనివల్ల ఉపాధి అవకాశాలుపెరిగాయని, రైతులు, కార్మికుల ఆదాయవనరులు పెరిగాయని అన్నారు. 25 కోట్లమందిని పేదరికంనుంచి విముక్తి కల్పించామని రాష్ట్రపతి అన్నారు. ఒకదేశం ఒకే ఎన్నిక వ్యవస్థతో విధానాల్లో ఉన్న లోపాలను అరికట్టడంతోపాటు ఆర్థికభారాన్ని తగ్గించుకోగలుగుతామని ఆమెఅన్నారు. రాష్ట్రాలపైనా ఆర్థికభారం తగ్గుతుందన్నారు. ఎన్నికల షెడ్యూలు నిర్దేశించే బిల్లు దేశ సుపరిపాలనకు నాందిపలుకుతుందని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కాలంనాటి ఆలోచనా విధానాల శకలాలను రూపుమాపేందుకు ప్రధాని మోడీ ఆధ్వర్యంలో విశేష కృషిజరుగుతోందన్నారు. కొత్త ఆధునిక చట్టాలు తెచ్చామని, ఐపిసి, సిఆర్‌పిసి, సాక్ష్యం చట్టం స్థానంలోనే బిఎన్ఎస్, బిఎన్ఎస్ఎస్, బిఎస్ఎలను తీసుకురాగలిగామని ముర్ము పేర్కొన్నారు. సంక్షేమానికిప్రాధాన్యం, ప్రాథమిక అవసరాలను తీర్చడం, అందరికీ పక్కా ఇల్లు, సురక్షిత మంచినీటి అవసరాలను తీర్చడం ద్వారానే సమ్మిళిత వృద్ధిని >>2

# అమరావతి అభివృద్ధి మొదలు

- దావోస్ నేపథ్యంలో రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు
- ఒకప్పుడు ఐటి, ఇప్పుడు ఎఐ గురించి చర్చలు
- బిల్‌గేట్స్ సహకారం మనకుంది..
- 15% జిడిపి వృద్ధి రేటు మా లక్ష్యం: సిఎం చంద్రబాబు



**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి మళ్లీ మెదలయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. శనివారం మీడియాతో ముఖ్యమంత్రి మాట్లాడుతూ,2028 తర్వాత జీడీపీ వృద్ధిరేటులో చైనాను భారత్ అధిగమిస్తుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గూగుల్ కంపెనీ వస్తే చాలా ఉద్యోగాలు వస్తాయన్నారు. మనం జాబ్ అడగడం కాదు.. ఇచ్చే స్థితిలో ఉండాలని సీఎం వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ.12,148 కోట్లు ఇవ్వడంతో పనులు పునః ప్రారంభం అయ్యాయని చెప్పారు. డయాఫ్రమ్ వాల్ పనులు మెదలుపెట్టినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం మళ్లీ రివైవల్ ప్యాకేజీ ఇచ్చిందని పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని చంద్రబాబు చెప్పారు. దావోస్ పర్యటన అనంతరం సిఎం చంద్రబాబు సచివాలయంలోను, ఉండవల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలోనే వేర్వేరుగా మీడియాతో మాట్లాడారు..దావోస్ పర్యటనకు సంబంధించిన వివరాలను సిఎం మీడియాకు తెలియజేశారు. దావోస్ అనేది నాకు కొత్త కాదు.. దావోస్‌కు వెళ్లాలని ట్రెండ్ చేసింది నేనే అని అన్నారు. మొట్టమొదటి సారిగా 1995 ముఖ్యమంత్రి అయ్యాక.. 1997 నుంచి దావోస్‌కు వెళ్లినట్లు తెలిపారు. కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసం దావోస్ పర్యటన కొనసాగిందన్నారు.. వివిధ కంపెనీల దిగ్గజాలతో సిఎం సమావేశమై ఎపిలో పెట్టుబడులు పెట్టాలని కోరామన్నారు.. అందుకు వారు సానుకూలంగా స్పందించారు కూడా. తన పర్యటనలో పాల్గొన్న మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ ప్రపంచంలో అత్యుత్తమ కంపెనీలతో మాట్లాడి,రాష్ట్రానికి మంచి పెట్టుబడులు రావడానికి దోహదం చేసారు. దావోస్ పర్యటన కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ కంపెనీలకు చెందిన ప్రతినిధులను కలిసి వారితో ఒప్పందాలు చేసుకునే వీలు కలిగిందని తెలిపారు. ఏప కంపెనీలో ఒప్పందాలు చేసుకున్నామో ప్రజలకు తెలియజేశారు. దావోస్ పర్యటన సందర్భంగా చేసుకున్న ఒప్పందాలపై చాలా మందికి అనుమానాలు ఉన్నాయని విమర్శలు గుప్పించారు.

అమరావతిలో మీడియాతో ఆయన మాట్లాడారు. ఈ ఆర్థికసదస్సులో.. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, నేచర్ ఫార్మింగ్ గురించి మాట్లాడుకున్నాం.. ఐటీ నుంచి ఏఐ వరకూ చర్చించాం అన్నారు. వెయ్యి కి.మీ సముద్రతీరం ఏపీకి గొప్ప అవకాశం అని.. దీన్ని సమర్ధవంతంగా వినియోగించుకుంటే బ్లూ ఎకానమీ పెరుగుతుందని కొనియాడారు. ఒకప్పుడు ఐటీ అంటే.. హైటెక్ సిటీ అనేలా గుర్తింపు తీసుకొచ్చాం అని సిఎం అన్నారు. దావోస్‌లో 27 కంపెనీల ప్రతినిధులతో సమావేశాలు జరిగాయన్నారు. అమరావతిలో పనులు ప్రారంభం కానున్నాయని విద్య, వైద్యం, ఇన్‌ఫ్రా >>2



డి. నాగేశ్వర రెడ్డి (పద్మ విభూషణ్) | నందమూరి బాలకృష్ణ (పద్మ భూషణ్) | ఎం. నగఫణిశర్మ (పద్మశ్రీ)

### డి. నాగేశ్వరరెడ్డి సహా 7గురికి పద్మ విభూషణ్

## బాలకృష్ణకు పద్మభూషణ్, నాగఫణిశర్మకు పద్మశ్రీ

### 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ

### రెండు తెలుగు రాష్ట్రాలకు ఏడు పద్మ పురస్కారాలు

139 మందికి పద్మ పురస్కారాలు ప్రకటించిన కేంద్రం 4లో



తెలుగు పద్మశ్రీలు: మంద కృష్ణమాదిగ, కె.ఎల్. కృష్ణ, రాఘవేంద్రాచార్య, మిర్యాల అప్పారావు

# జగన్ వద్దన్నా.. రాజీనామా చేశా

### అసత్యాలు పలుకలేకే రాజకీయాల నుంచి తప్పుకుంటున్నా..

### కాకినాడ పోర్టు కేసుతో ఎలాంటి సబంధం లేదు: విజయసాయి రెడ్డి



శనివారం న్యూఢిల్లీలో రాజ్యసభ చైర్మన్‌కు రాజీనామా సమర్పిస్తున్న విజయసాయి

**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త :** ప్రస్తుత పరిస్థితుల్లో వైఎస్సార్సీకి న్యాయం చేయలేక తన సీటు కూటమికి పోతుందని తెలిసినా రాజీనామా చేస్తున్నానని విజయసాయిరెడ్డి ప్రకటించారు. రాజ్యసభ చైర్మన్‌కు రాజీనామా పత్రం ఇచ్చిన తర్వాత మీడియాతో మాట్లాడారు. రాజీనామాలకు వైఎస్సార్సీకి న్యాయం చేయలేకపోతున్నందుకే రాజీనామా చేశానన్నారు. జగన్‌కు చెప్పే రాజీనామా చేస్తున్నానని ఆయనవద్దన్నారని.. పార్టీ అండగా ఉంటుందని చెప్పా రన్నారు. కానీ తాను మాత్రం రాజీనామా నిర్ణయం మారదని చెప్పానన్నారు. తాను నీతి, నిజాయితీగా బతకాలనుకుంటున్నానని, చెడ్డపేరు తెచ్చుకోవడం ఇష్టంలేదని విజయసాయిరెడ్డి చెప్పుకొచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో అబద్దాలు చెప్పకపోతే రాజకీయాలు చేయడం కష్టమని, అబద్దాలు చెప్పలేక రాజకీయాల నుంచి వైదొలుగుతున్నానన్నారు. బెంగళూరు, విజయవాడ, విశాఖల్లో ఒక్కో ఇల్లు ఉంది కానీ.. ఇంకేమీ లేదన్నారు. తన కుమార్తె, అల్లుడికి వేల కోట్లు ఉన్నాయని వారి ఆస్తులు తనకు ఆపాదిస్తే ఏమీ చేయలేనని చెప్పుకొచ్చారు. చంద్రబాబును రాజకీయంగా వ్యతిరేకించాను తప్ప.. వ్యక్తిగతంగా వైరం పెట్టుకోలేదని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. చెన్నైలో ఉన్నప్పటి నుంచి పవన్ కల్యాణ్‌తో పరిచయం ఉందన్నారు. కేసుల మాఫీ కోసం రాజీనామా చేశానని అంటున్నానని.. ఎన్ని ఇబ్బందులు పెట్టినా జగన్ కేసుల్లో అప్రూవల్‌గా మారలేదన్నారు. కూటమి ప్రభుత్వం చాలా కేసులు పెట్టిందని.. అయినా ధైర్యంగా ఎదుర్కొంటానన్నారు. పోర్టుకేసుతో తనకు సంబంధం లేదని సాయిరెడ్డి చెప్పుకొచ్చారు. వైసీపీలో >>2

## పుణేలో కొత్త వైరస్
# జిబి సింద్రోమ్
### 73 కేసులు గుర్తింపు

**పూణె, జనవరి 25:** ప్రపంచదేశాలు ఇప్పటికే పలు వైరస్‌లతో సతమతం అవుతుంటే భారత్‌లో ఇపుడు కొత్తగా మరో వైరస్ బయటపడింది. తాజాగా మహారాష్ట్రలోని పూణె ఆసుపత్రుల్లో 73 కేసులు బయటపడ్డాయి. వీరిలో 14 కేసుల్లో తీవ్రత ఎక్కువ ఉన్నట్లు గుర్తించడంతో కేంద్రంకూడా అప్రమత్తం అయింది. కేంద్ర వైద్యఆరోగ్యశాఖనుంచి ప్రత్యేక ప్రతినిధిబృందం ఇపుడు పూణెకు చేరుకున్నారు. ఇంటింటా సర్వేను ప్రారంభించారు. ఈ వైరస్ వివరాలపై ఇప్పటికేవిచారణను ప్రారంభిం చారు. గులియన్ బార్‌సింద్రోమ్ >>2

## ఇద్దరికి కీర్తిచక్ర
## 14మందికి శౌర్యచక్ర
# అవార్డులు


**న్యూఢిల్లీ, జనవరి25:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్రం కీర్తిచక్ర, శౌర్యచక్ర అవార్డులను ప్రకటించింది వీటితోపాటే 93 గ్యాలంట్రీ అవార్డులను కూడా రాష్ట్రపతిద్రౌపది ముర్ము ఆమోదించారు. త్రివిధదళాలకు చెందినవారిని గ్యాలంట్రీ అవార్డులకు ఎంపిక చేస్తున్నసంగతి తెలిసిందే. కీర్తిచక్ర అవార్డుకు ఒకరు, ముగ్గురినిశౌర్యచక్ర అవార్డులకు మరణానంతరం ఎంపికచేసారు. పంజాబ్‌రెజిమెంట్‌కు చెందిన 22 రాష్ట్రా రైఫిల్స్‌లోపని చేస్తున్న మేజర్‌మంజిత్‌కు కీర్తిచక్ర అవార్డు లభించింది. ఆర్టిలరీ రెజిమెంట్‌కుచెందిన నాయక్ దిల్వార్‌ఖాన్‌కు మరణానంతరం కీర్తిచక్ర అవార్డునిచ్చారు. ఇక శౌర్యచక్ర అవార్డుల్లో రాష్ట్రీ రైఫిల్స్‌నుంచి యాంటి టెర్రిస్టు ఆపరేషన్‌లో పాల్గొన్న మేజర్ ఆశిష్ దహియాతో పాటు మేజర్‌కునాల్, మేజర్ సతేందర్‌ధంకర్, కెప్టెన్ దీపక్‌సింగ్, అసిస్టెంట్ కమాండెంట్ ఏషెన్‌థంగ్‌నికాన్, సుబేదార్ వికాస్ తోమర్, సుబేదార్ మోహన్‌రామ్, హవల్దార్‌రోహిత కుమార్, హవల్దార్‌ప్రకాష్ తమంగ్‌లకు శౌర్యచక్రఅవార్డులు లభించాయి.



శనివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన ఇండొనేసియా అధ్యక్షుడు ప్రబోవొ సుబియాంతో

## ద్వైపాక్షిక బంధం మరింత పటిష్టం

భారత్, ఇండొనేసియా అధినేతల వెల్లడి 2లో





# రిపబ్లిక్‌డే వేడుకలకు సిద్ధమైన మున్సిపల్ స్టేడియం

**విజయవాడ జనవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** 76వ గణతంత్ర దినోత్సవం జరుపుకోనుంది. దేశవ్యాప్తంగా రిపబ్లిక్ డే సంబరాలు ఘనంగా జరగనున్నాయి. మరోవైపు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది. రిపబ్లిక్ డే సందర్భంగా రేపు ఉదయం 9 గంటలకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ పథాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. పలు శాఖల మంత్రులు, ప్రధాన కార్యదర్శులు కూడా హాజరుకానున్నారు. అనంతరం గవర్నర్ సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించనున్నారు. స్టేడియంలో కవాతులతో పోలీసులు, ఇండియన్ ఆర్మీ, ఎన్సీసీ దళాలు స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందాలు పాల్గొననున్నాయి. కార్యక్రమంలో భాగంగా పలు ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన నిర్వహించనున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. మరోవైపు రాష్ట్ర శాసన మండలి, అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టుల్లో గణతంత్ర దినో >>2

26-1pg2exHMNWJQETCBV.qxd:26-1pg2exHMNWJQETCBV.qxd 1/1/02 8:42 AM Page 1





రిపబ్లిక్‌డే రోజున ఢిల్లీలో ప్రదర్శించే ఏటికొప్పాక బొమ్మల శకటం

# ఏటికొప్పాక బొమ్మలతో ఎపి శకటం

**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** గణతంత్ర దినోత్సవం వేళ కర్తవ్యపథ్‌లో ఏటికొప్పాక బొమ్మలతో కూడిన ఆంధ్రప్రదేశ్ శకటం ఈసారి ప్రత్యేకంగా నిలవనుంది. ఇది మన పూరా కళాకారుల ప్రతిభకు దక్కిన అరుదైన గౌరవం.అనకాపల్లి జిల్లా ఏటికొప్పాక బొమ్మలు మన రాష్ట్ర కీర్తి కిరీటంలో కలికితురాయిగా మారుతున్నాయి. కళాకారుల ప్రతిభతో, సాంప్రదాయబద్ధంగా ఎటు చూసినా నునుపుగా ఉండే ఈ కళాఖండాలు ఎన్నో ఏళ్లుగా చిన్నారుల చేతుల్లో ఆటవస్తువుల్లా మారి మెరుసు న్నాయి. ఎలాంటి రసాయనాలు ఉపయోగించకుండా అడవిలో దొరికే కట్టెలతో ఈ బొమ్మలు తయారు చేస్తారు. శకటంపై ప్రదర్శించనున్న బొమ్మలను తయారుచేసేందుకు సంతోష్ అనే కళాకారుడు ఎంతో శ్రమించి తయారు చేస్తున్నారు. బొమ్మలు దేశవిదేశాల్లోనూ ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకతను సగర్వంగా చాటిచెబుతున్నాయి. ఎటు చూసినా నునుపుగా ఉండే ఈ కళాకండాలు ఎన్నో ఏళ్లుగా చిన్నారుల చేతుల్లో ఆటవస్తువుల్లా మారి మురిసిపోతున్నాయి. చివరికి దేశ ప్రధాని మోడీని సైతం మైమరిపించాయి. ఏటికొప్పాక బొమ్మలు మన రాష్ట్ర కీర్తి కిరీటంలోని ఓ కలికితురాయి.

# జగన్ వద్దన్నా.. రాజీనామా చేశా

>> తన ప్రాధాన్యాన్ని ఎవరూ తగ్గించలేరన్నారు. జగన్ కేసులో అప్రూవర్‌గా మారాలని తనపై ఒత్తిడి వచ్చిందని విజయసాయిరెడ్డి వెల్లడించారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తనపై కేసు నమోదు చేశారని చెప్పారు. లుకౌట్ నోటీసులు కూడా జారీ చేశారని వివరించారు. తన రాజీనామాతో కూటమికే లాభమని ఆయన చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కాకినాడ పోర్టు అంశంలో తనపై కేసు నమోదు చేశారని చెప్పారు. తనపై లుకౌట్ నోటీసులు జారీ చేశారని తెలిపారు. కేవీ రావుతో తనకు సంబంధాలు లేవని సాయి రెడ్డి స్పష్టం చేశారు. విక్రాంత్ రెడ్డిని కేవీ రావు వద్దకు తాను పంపించలేదని అన్నారు. సిఐబి తనను విచారణకు పిలవలేదని తెలిపారు. రాజకీయాల నుంచి తప్పుకుంటే తాను బలహీనుడిగా మారుతానని... అలాంటప్పుడు రాజీనామా చేస్తే తనను కేసుల నుంచి ఎందుకు తప్పిస్తారని ప్రశ్నించారు. న్యూస్ ఛానల్ పెట్టే అంశంపై పునరాలోచన చేస్తానని చెప్పారు. బెంగళూరు, విజయవాడలో ఒక్కొక్క ఇల్లు, వైజాగ్‌లో ఒక అపార్ట్‌మెంట్... ఇవే తన ఆస్తులని తెలిపారు. బిజెపి ఎంపీ పదవి గురించి కానీ, గవర్నర్ పదవి గురించి కానీ తనకు ఎవరి నుంచి ఎలాంటి హామీలు లేవని చెప్పారు. కాగా జగన్ మోహన్ రెడ్డి అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడని, తనలాంటి లాంటి వాళ్ళు 1000 మంది పార్టీ మారిన..ఆయనకి ప్రజాదరణ తగదని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తూ రాజీనామా పత్రాన్ని రాజ్యసభ చైర్మన్‌కు అందజేయగా దానిని ఆమోదించారు. విజయసాయి రాజీనామాతో రాజ్యసభలో ఒక స్థానం ఖాళీ అయినట్టు రాజ్యసభ బులెటిన్ విడుదల చేసింది. విజయసాయిరెడ్డి రాజీనామా వ్యవహారం ఇలా ఉండగా, వైఎస్ వివేకా ఘటనపై కూడా ఆయన స్పందిస్తూ మరికొన్ని సంచలన ప్రకటనలు చేశారు. వివేకానందరెడ్డి చనిపోయినట్టు తెలిసి షాక్‌అయ్యానని, వెంటనే అవినాష్‌రెడ్డికి ఫోన్ చేసి వివరాలు అడగగా, అవినాష్ మరో వ్యక్తికి ఫోన్ ఇచ్చారని, ఆ వ్యక్తి గుండెపోటుతో వివేకా చనిపోయినట్టు తనకు చెప్పారని సాయి రెడ్డి వెల్లడించారు. ఫోన్‌లో వచ్చిన సమాచారమే మీడియాకు చెప్పానని ఆయన స్పష్టం చేశారు.

# అమరావతి అభివృద్ధి మొదలు

>> రంగాల్లో కీలకంగా మారుతుందని స్పష్టం చేశారు. పోలవరంలో కూడా కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణంతో పనులు ఊపందుకున్నాయన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పనులు పూర్తి చేసి నీళ్ల ఇస్తామని స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం 11,457 కోట్లతో రివైవ్ ప్యాకేజ్ ఇచ్చిందని గుర్తు చేశారు.

ఒకప్పుడు ఐటీ గురించి మాట్లాడేవారు.. ఇప్పుడు ఏఐ గురించి మాట్లాడుతున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. అప్పుడు ఐటీ.. ఇప్పుడు ఏఐ యుగం, భవిష్యత్ అంతా గ్రీన్ ఇండస్ట్రీ, గ్రీన్ హైడ్రోజన్ మాత్రమే ఉంటుందన్నారు. భవిష్యత్ అంతా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మీదనే ఉంటుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం భవిష్యత్‌లో బాగా ప్రాధాన్యత సంతరించుకుంటుందన్నారు. మొన్న నేను జూరిచ్ వెళ్లినప్పుడు 500 మంది తెలుగు వాళ్లు వచ్చారు. అందులో చాలా మంది కంపెనీలు పెట్టారు. 100 దేశాల్లో తెలుగువాళ్లు ఉన్నారు. రాబోయే ఐదేళ్లలో మన వాళ్ళు.. అన్ని దేశాలకు వెళతారు. సీఐఐతో కలిసి సింగపూరులోని ఐఎమ్‌బీని కలుపుకొని గ్లోబల్ లీడర్షిప్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తాం. అమరావతిలోనే ఈ సెంటర్‌ను ఏర్పాటు చేస్తాం. మిగతా దేశాల్లో చాప్టర్‌లు ఉంటాయి. దావోస్ అంటే అందరు ఎన్ని ఎంవోయూలు చేశారని అంటారు.

**రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు..**

దావోస్ పర్యాటనంశాలతో పాటు పెట్టుబడుల గురించి సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "విమర్శలు చేసేవారు ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమైనా తీసుకువచ్చారా?. మాతృభూమి మీద ప్రేమతో వచ్చిన అమరరాజాను వేధించారు. కానీ ఎన్డీయే ప్రభుత్వంలో అటువంటి వేధింపులు ఉండవు. రూ.95 వేల కోట్లతో బిపిసిఎల్ రిఫైనరీ ఏపీలో స్టార్ట్ కాబోతుంది. అతిపెద్ద రిఫైనరీ రామాయపట్నంలో రూ.96 వేల కోట్లతో వస్తుంది. మిట్టల్ ప్లాంట్ అనకాపల్లికి వస్తోంది. రూ.1.35లక్షల కోట్లతో పనులు మెదలుపెడుతున్నారు. మరో సంవత్సరంలో కాకినాడకు గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ రాబోతుంది. మొత్తం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులతో వివిధ పరిశ్రమలు ఏపీకి రాబోతున్నాయి. గూగుల్ హెడ్‌తో మొన్న మాట్లాడాం. వారికి ఉన్న సమస్యలన్నీ తొలగించా. గూగుల్ సెంటర్ వైజాగ్‌లో ప్రారంభమైన వెంటనే అది గేమ్ ఛేంజర్ అవుతుంది. టీసీఎస్ కూడా వైజాగ్‌లో సెంటర్ ఏర్పాటు చేయబోతుంది. వైజాగ్ త్వరలో ఐటీ హబ్ కాబోతుంది.

**బిల్ గేట్స్ సహకారం..**

దావోస్ పర్యటనలో బిల్ గేట్స్‌తో మాట్లాడిన సమయంలో ఏఐ, దీప్ టెక్ ప్రాజెక్టుల్లో ఏపీకి అడ్వైజర్‌గా ఉండాలని ఆయన్ని కోరాను. అందుకు బిల్ గేట్స్ అంగీకరించారు. బిల్ గేట్స్ వైద్య రంగంలో కొన్ని వినూత్న పద్ధతులు ఏపీలో చేద్దామని చెప్పారు. ప్రివెంటివ్, క్యూరేటివ్ మెడిసిన్‌లోనూ వినూత్న పద్ధతులకు గేట్స్ మిలిందా ఫౌండేషన్ సహకరిస్తుందని ఆయన చెప్పారు. అయితే ఇవన్నీ చేయాలంటే సుస్థిర పాలన, ప్రభుత్వం కొనసాగింపు ఉండాలి. ఆ దిశగానే ప్రయత్నాలు చేస్తున్నాం. దావోస్ పర్యటనకు వెళ్తే మనం నాలెడ్జ్ అప్ గ్రేడ్ చేసుకోవచ్చు. ప్రపంచం ఎటు వెళ్తుందో తెలుసుకోవచ్చు. ప్రపంచం ఇప్పుడు గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఇండస్ట్రీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మీద నడుస్తోంది. మనం కూడా ఆ దిశగా వెళ్లాల్సిన అవసరం ఉంది. ఉత్పత్తులు చేసే వస్తువులు గ్లోబల్ రేంజ్‌లో తయారు చేస్తే ఎక్కువ రేటు సంపాదించవచ్చు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌లో దేశంలోనే ఏపీ హబ్‌గా మారాలి. ఇందు కోసం ప్రయత్నాలు ప్రారంభించాం.

**15శాతం జీడీపీ వృద్ధి రేటు మా లక్ష్యం**

2047 నాటికి 15 శాతం వృద్ధి రేటుతో 58 లక్షల తలసరి ఆదాయం నమోదు చేయించడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. సాంకేతికత పెంచడం, వ్యవసాయం, సేవల రంగం, టూరిజం, ఆక్వా ఇలా అన్ని రంగాల్లో ఎపి అభివృద్ధి చెందేలా చేయడం తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తమ లక్ష్యాల సాధనలో భాగస్వామి కావాలని బిల్ గేట్స్‌ను కోరానన్నారు. బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ద్వారా సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు. డీప్‌టెక్, అగ్రి టెక్ లాంటి సాంకేతికతను లక్ష్యాల సాధనకు వినియోగించుకుంటామని అన్నారు.

**వ్యవస్థలను నాశనం చేసి మాపై విమర్శలా?**

గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసి వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వాళ్లు మమ్మల్ని విమర్శిస్తున్నారు. ఐదేళ్లలో రూ.1000 కోట్ల ప్రాజెక్టయినా తెచ్చారా అని నేను ప్రశ్నిస్తున్నాను. పెట్టుబడుల కోసం దావోస్ వెళితే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఒక వ్యక్తి మీద కోపంతో ఒక వ్యవస్థను నాశనం చేయడం ఏ రాష్ట్రంలోనూ జరగలేదు. ప్రజలకు నష్టం చేశారు. సింగపూర్ ప్రభుత్వానికి నేటికీ విశ్వసనీయత ఉంది. అమరావతికి అడగగానే మాస్టర్ ప్లాన్ ఉచితంగా తయారుచేసిచ్చారు. కానీ వారి మీద కేసులు పెట్టి వేధించారు. అమరావతి బ్రాండ్ నాశనం చేశారు. వీళ్ల అరాచకం చూశాక మన ఏపీకి ఎవరు వస్తారు చెప్పండి. నాయకుడిపై నమ్మకం లేకనే నేతలు వారి దారి వారు చూసుకుంటున్నారు.విధ్వంసం చేసిన వ్యక్తులు ఇంకా గొంతు చించుకుటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమర్ రాజా లాంటి సంస్థలను ఏపీ నుంచి తరిమేశారన్నారు. సాధారణ పౌరుడుకి మెరుగైన జీవన ప్రమాణాలు ఇవ్వడం, తలసరి ఆదాయం పెంచడమే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు.




శనివారం న్యూఢిల్లీలో జాతీయ ఓటర్ల దినోత్సవ అవార్డులు ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ద్వైపాక్షిక బంధం మరింత పటిష్టం

**న్యూఢిల్లీ, జనవరి 25:** భారత్ ఇండోనేసియా దేశాలమధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతంచేసుకోవాలని రెండు దేశాలు నిర్ణయించాయి. రక్షణ ఉత్పత్తుల తయారీ, వాణిజ్యరంగాల్లో పరస్పరం మేలుజరిగేవిధంగా ముందుకువెళ్లాలని నిర్ణయించుకున్నాయి. ఈ మేరకు ఇండొనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ప్రధానిమోడీ మధ్య జరిగినసమావేశంలో ఒప్పందం కుదరింది. సుబియాంతో మూడురోజుల భారత్ పర్యటనకు వచ్చిన సంగతి తెలిసిందే. ఆదివారం ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లోజరిగే రిపబ్లిక్‌డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. శనివారం సమావేశం ముగిసిన తర్వాత ఇరుదేశాధినేతలు మీడియాతోమాట్లాడారు. భారత్‌కు ఇండోనేసియా కీలక భాగస్వామి అని మోడీ వ్యాఖ్యానించారు. 10 సభ్యదేశాలు కలిగిన ఆసియాన్‌తోపాటు ఇండోపసిఫిక్ కూటమిలో ఇండోనేసియాకు భారత్ అత్యంతప్రాధాన్యత ఇస్తోందన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా సంబంధాలు పటిష్టంచేసుకునేందుకు రెండుదేశాలు అంగీకరించినట్లు తెలిపారు. ద్వైపాక్షిక విధానాలకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించామని మోడీ తెలిపారు. రక్షణ ఉత్పత్తుల తయారీ రంగంలో భారత్ ఇండోనేసియా కలిసి పనిచేయబోతున్నట్లు చెప్పారు. ఇండోపసిఫిక్ ప్రాంతంలో చైనా నౌకల సంచారం పెరుగుతున్న నేపత్యంలో సముద్ర రక్షణను బలోపేతంచేసే దిశగా ఇరుదేశాలమధ్య కీలక ఒప్పందం జరిగింది. కృత్రిమమేధ, ఇంటర్నెట్ డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనపై ఇరు దేశాలు పరస్పర సహకార ఒప్పందం చేసుకున్నాయి. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచు కునేందుకు ఇండోనేసియా కూడా సిద్ధంగా ఉందని ఆదేశ అధ్యక్షుడు సుబియాంతో అన్నారు. ఫిన్‌టెక్, ఎఐ, ఐఒటి, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రారంగాల్లో మరింత సహకారాన్ని పెంపొందించుకోవాలని నిర్ణయిం చినట్లు వెల్లడించారు. ఇండొనేసియానుంచి గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయిన నాలుగో ప్రముఖుడు ప్రబోవో సుబియాంటో అని మోడీ ప్రశంసించారు.

# సుపరిపాలనకు దిక్సూచి భారత్

>> సాధించగలుగుతామని రాష్ట్రపతి అన్నారు. అణగారిన వర్గాలయిన ఎస్సీ, ఎస్టీ, ఒబిసిలకు కూడా ప్రభుత్వ ఫలాలు నేరుగా లభిస్తున్నాయని ఆమె అన్నారు. దేశప్రజాస్వామ్య వ్యవస్థను మరింత పటిష్టం అయిందనడానికి వీలుగా మొత్తం 15 మంది మహిళా సభ్యులు కీలకపాత్రపోషించారని ద్రౌపదిముర్ము కొనియాడారు. దేశ ఆర్థికవృద్ధి సంక్షేమంలో ఇపుడు మహిళలు కూడా కీలకపాత్రపోషిస్తున్నారని అన్నారు. 20వ శతాబ్దం స్వాతంత్ర్య సమరయోధులు ఆనాటి స్వాతంత్ర్యపోరాట పటిమను గుర్తుకు తెస్తున్నారని, మహాత్మాగాంధీ, రబీంద్రనాథ్‌ఠాగోర్, బాబాసాహెబ్ అంబేడ్కర్ వంటి మహనీయులు చేసిన కృషిని చాటిచెపుతున్నారన్నారు. స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సహోదరత్వం వంటివి ఆధునిక ఆచరణీయ విధానాలని నాగరిక వారసత్వ సంపదలో వీటన్నింటినీ ప్రజలు అలవరుచుకోవాలన్నారు. స్వాతంత్ర్యపోరాటంలో పాలుపంచుకున్న గిరిజన యోధుడు బిర్సా ముండా 150వ జయంతిని కూడా నేడు అధికారిక వేడుకగా నిర్వహించుకోగలుగుతున్నామని, స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత భారత దేశ అభివృద్ధి ప్రపంచదేశాలకు సైతం తలమానికంగా నిలిచిందని ఆమె కొనియాడారు.

# పుణేలో కొత్త వైరస్ జిబి సిండ్రోమ్

>> (జిబిఎస్) అనిచెపుతున్న ఈ వైరస్ చికిత్సతో నివారించుకోవచ్చని అధికారులు చెపుతున్నారు. నాలుగు రోజుల్లోనే నాలుగురెట్టు కేసులు పెరిగాయి. ప్రాథమికంగా 26 కేసులను గుర్తించిన అధికారులు వీటిలోపెరుగుదలను కూడా గుర్తించారు. అయితే జిబిఎస్ కారణంగా ప్రాణహానిలేదని, ఇప్పటివరకూ మృతిచెందినట్లు ఒక్కకేసుకూడా నమోదుకాలేదు. పెద్ద ఆసుపత్రుల్లో నెలకు ఒకటి రెండుకేసులు వస్తున్నట్లు వైద్య అధికారులే చెపుతున్నారు. గడచిన వారంరోజుల్లో 14 మంది రోగులు ఆసుపత్రుల్లో చేరి వెంటిలేటర్ చిక్సిలు పొందుతున్నారు. క్యాంపిలోబాక్టర్ జెజుని అనే వ్యాధికారక బ్యాక్టీరియా ఈ జిబిఎస్ వైరస్‌కు కీలకమని వైద్యులు చెపుతున్నారు. మనిషిలోని రోగనిరోధక వ్యవస్థపై దాడిచేస్తుందని వైద్యనిపుణులు చెపుతున్నారు. అలాగే మనిషి నరాలను నిర్వీర్యంచేస్తుందన్నారు. మూత్రనమూనాలను సేకరించి పరీక్షలుచేయడంద్వారా ఈ వ్యాధికార బ్యాక్టీరియాను గుర్తించవచ్చని ఆసుపత్రుల్లో చెపుతున్నారు.

# సిద్ధమైన మున్సిపల్ స్టేడియం

>> త్సవ వేడుకలు నిర్వహించనున్నారు. రేపు ఉదయం 8 గంటలకు అసెంబ్లీ భవనం ప్రాంగణంలో శాసన మండలి అధ్యక్షులు కె.మోషేన్ రాజు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఉ.8.15 గం.లకు అసెంబ్లీ భవనం వద్ద శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. సచివాలయం మొదటి బ్లాకు వద్ద ఉదయం 7.30 గంటలకు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సీఎస్ విజయానంద్ పాల్గొననున్నారు. నేలపాడులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వద్ద ఉ.10 గం.లకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింఘ్ ఠాకూర్ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 26-01-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి రా. 8.55
జ్యేష్ఠ ఉ. 8.25
వర్జ్యం : సా. 4.37-6.16
దు.సా. 4.33-5.18
రాహుకాలం - సా. 4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** తెలివితేటలకు పదును పెట్టి వ్యాపార లావాదేవీలలో లాభపడుతారు. నూతన వస్త్ర కొనుగోలు.

**వృషభం:** గతంలో మీవలన సహాయమును పొందిన వ్యక్తులు అవసరమైనప్పుడు అందుబాటులో ఉండరు,

**మిథునం:** చిన్న చిన్న పనులకు కూడా ఎక్కువగా శ్రమించవలసి వస్తుంది. ఆశ్చర్య కరమైన విషయాలను తెలుసుకుంటారు.

**కర్కాటకం :** ప్రజా సంబంధాలు వృద్ధి చేసుకోవడానికి ప్రాముఖ్యతనిస్తారు. ఖర్చులు బరువుగా పరిణమిస్తాయి.

**సింహం:** నూతన ఆదాయ మార్గాలను ఈ క్రమంలో అన్వేషిస్తారు. కీళ్ళ నొప్పులు బాధిస్తాయి.

**కన్య :** కీలక విషయాలలో గోప్యతను పాటించడం ఎంతైనా అవసరం, దూర ప్రయాణాలు.

**తుల :** మీ సలహాలు, సూచనలు కోరుతూ ఇతరులు మిమ్మల్ని ఆశ్రయిస్తారు. వస్తు సేకరణ.

**వృశ్చికం:** ఎంతసేపూ ఎదుటివారు మీకు హితవు చెప్పడమేగానీ, కనీసం మీరు చెప్పేది ఎవరు వినరు.

**ధనుస్సు:** గతంలో అమ్మే ఉద్దేశ్యంలో కొన్న స్థలాన్ని ఇప్పుడు అమ్మకానికి పెడతారు. ఆదాయం పెరుగుతుంది.

**మకరం:** పొదుపుపైన దృష్టిని సారిస్తారుగానీ, అనుకూల ఫలితాలను అందు కోలేరు.

**కుంభం:** రొటీనే సంతకాలు, అగ్రిమెంట్లు, ఆర్థికపరమైన లావాదేవీల విషయంలో నిదానం అవసరం

**మీనం :** ప్రతి విషయాన్ని కీడెంచి మేలెంచమన్న విధంగా ఆలోచిస్తారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఇస్రోకు గుండెకాయ మన శ్రీహరికోట

**శ్రీహరికోట (తడ), జనవరి 25 ప్రభాతవార్త:** శ్రీహరికోటలో అంతరిక్ష ప్రయోగ కేంద్రం ఏర్పడినప్పుడు ఇంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఏ ఒక్కరూ అనుకోలేదు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు మన తెలుగు నేల శ్రీహరికోట గుండెకాయగా మారింది. ఎంతో పురాణ చారిత్రక ప్రసిద్ధి చెందిన ఈ నేల ప్రస్తుతం అగ్రదేశాలతో పోటీపడి సత్తా చాటుతోంది. దేశాన్ని ఏలిన రాష్ట్రపతులు, ఉప రాష్ట్రపతులు, ప్రధానులు, ఉప ఉపప్రధానులు, మహా విజ్ఞానవంతులైన శాస్త్రవేత్తలు ఈ నేలలో కాలుమోపారు. ఐదు దశాబ్దాల ముందు శ్రీహరికోట పరిస్థితి వేరు. ఇప్పటి పరిస్థితి వేరు. అప్పట్లో చల్లా యానాదులు, తూర్పురెడ్లుగా పిలిచే ఒక తెగ వారు ఈ దీవిలోని 18 గ్రామాల్లో నివసించేవారు. అయితే డాక్టర్ విక్రమ్ సారాభాయ్ శ్రీహరికోటను గుర్తించి అంతరిక్ష ప్రయోగ కేంద్రానికి అనుకూలంగా ఉంటుందని కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేశారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటకు సమీపంలో ఉన్న శ్రీహరికోట దీవి ఒకవైపు బంగాళాఖాతం, మరోవైపు పులికాట్ సరస్సు వలన చుట్టూ నీళ్లతో నిండి ఉండేది. ఈ దీవిలోని గ్రామాల ప్రజలు తమకు ఏ సరుకులు కావాలన్నా పడవలలో తడకు వెళ్లి అక్కడి కొనుగోలు చేసి మళ్లీ పడవలలో తిరిగి వెళ్లేవారు. క్యాలెక్స్ దోమలు, బోదకాలు వ్యాధులతో బాధపడేవారు చిన్న కమతాలుగా మారి వ్యవసాయం పనులు చేసుకునేవారు. ఆ గ్రామాల ప్రజలను జాతి ప్రయోజనాల దృష్ట్యా అప్పటి ఉమ్మడి నెల్లూరు, ఉమ్మడి చిత్తూరు జిల్లాలకు తరలించిన కేంద్రప్రభుత్వం వారికి కొన్నిచోట్ల పునరావాసం కల్పించింది. 1971 అక్టోబర్‌లో శ్రీహరికోట హై ఆటిట్యూడ్ రేంజ్ (షార్)గా దీన్ని పేర్కొన్నారు. ఆ తర్వాత సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ షార్‌గా మార్పు చేశారు.

1979 నుంచే మన ఉపగ్రహాల ప్రయోగం

మొట్టమొదట కేరళలోని తుంబాలో కొన్ని చిన్న రాకెట్లను ఎగరేసిన ఇస్రో అనంతరం షార్ నుంచి ఉపగ్రహాలను ప్రయోగించే స్థాయికి చేరుకుంది.

### ఈ నెల 29న ఉదయం ప్రతిష్టాత్మక శత ప్రయోగం

### ప్రపంచ శాస్త్రవేత్తల చూపు మన షార్ వైపు

వందలాది మినీ ఉపగ్రహాల పరిశోధనల అనంతరం 1979 నుంచి మనమే స్వయంగా ఉపగ్రహాలు, రాకెట్లు రూపొందించుకునే స్థాయికి చేరుకున్నాం. ప్రారంభంలో స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ 3 (ఎస్ఎల్‌వి3) పేరుతో నాలుగు రాకెట్లు ఆగ్మెంటెడ్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎఎస్ఎల్‌వి) సిరీస్‌లో మరో నాలుగు ఉపగ్రహాలను ప్రయోగించారు. ఆ తర్వాత అసలు సిసలైన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్ఎల్‌వి) సిరీస్ మొదలయింది.

ఈ నిజమైన రాకెట్‌ను వివిధ రూపాల్లో డిజైన్లు చేసి ఇప్పటికి 60 ప్రయోగాలు చేపట్టారు. ఆ తర్వాత జియో సింక్రనస్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ప్రస్తుతం జరుగుతున్న 100వ ప్రయోగంతో 17 సంఖ్యకు చేరనుంది. వీటన్నింటికీ తోడు ఎక్కువ బరువు గల ఉపగ్రహాలను అంతరిక్షంలో చేర్చడానికి అప్పట్లో బాహుబలిగా పేరు తెచ్చుకున్న మార్క్3, ఎల్‌విఎం3 వంటి సిరీస్ కొనసాగుతోంది. ఈ తరహా రాకెట్‌తోనే చంద్రయాన్-3ని ప్రయోగించి అగ్ర రాజ్యాల సరసన భారత్ చేరింది. మళ్లీ తక్కువ ఎత్తులో ఉపగ్రహాలను ప్రవేశపెట్టడానికి స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ అనే నూతన సిరీస్‌ను ప్రారంభించారు. ఇవన్నీ ఇలా ఉంటే వివిధ పరిశోధనల కోసం ఇతర రాకెట్లు కూడా శ్రీహరికోట నుంచే నింగికి ఎగిరాయి. ఎపిఎల్‌వి, ఆర్ఎల్‌వి, ఎటివితో పాటు ప్రైవేటు సంస్థలు రూపొందించిన స్కైరూట్, అగ్నిబాణ్ ప్రయోగాలు కూడా శ్రీహరికోట నుంచే జరిపారు. దీంతో శతక ప్రయోగానికి షార్ సిద్ధమయింది. ఈ మధ్యలో కేంద్రప్రభుత్వాల్లో మార్పులు, రాష్ట్రప్రభుత్వాల్లో వచ్చిన మార్పులు కూడా షార్ అభివృద్ధికి ఏమాత్రం ఇబ్బంది పెట్టలేదు.

# దావోస్‌లో విస్తృత చర్చలు

**విజయవాడ జనవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** దావోస్ సదస్సులో కీలకంగా మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ వ్యవహరించారు.ఒక స్థిరమైన ప్రణాళికతో ఆయన జాతీయ. అంతర్జాతీయ స్థాయి కంపెనీలతో ఆయన చర్చలు జరిపి,పెట్టుబడులకు ఒప్పించారని మంత్రి కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.గత ఐదేళ్ల వైకాంగ్రెస్ పార్టీ పరిపాలనలో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్ పునరుద్ధరణే లక్ష్యంగా ప్రపంచ ఆర్థిక సదస్సు లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తన గళాన్నివినిపించారు. దావోస్ వేదికగా నాలుగు రోజులపాటు జరిగిన డబ్ల్యూఈఎఫ్‌లో 30 మందికిపైగా గ్లోబల్ పారిశ్రామిక వేత్తలతో ఆయన భేటీ అయ్యారు.రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులకు వినిపించారు. విరామం లేకుండా వరుస భేటీలు కొనసాగించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ప్రకటించిన పెట్టుబడిదారుల అనుకూల విధానాలు ప్రోత్సాహకాలు, పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం, కృత్రిమ మేధ,క్లీన్ ఎనర్జీలాంటి రంగాల్లో ప్రాధాన్యతలను పారిశ్రామికవత్తేలకు లోకేశ్ వివరించారు.

# ఆరోజు తిరుపతిలో భక్తుల రద్దీని ఎందుకు ఊహించలేకపోయారు!?

**తిరుపతి,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆలయంలో ముగిసిన పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు ముందుగానే వరుసగా మూడురోజులకు ఒకేసారి టోకెన్లు జారీచేస్తామని ప్రకటన చేసిన టిటిడి అధికారులు, భక్తుల రద్దీని ముందుగానే ఎందుకు ఊహించలేకపోయారనేది ఇప్పుడు సమాధానం లేని ప్రశ్నగా మారింది. సాధారణంగానే మోక్షమార్గం వైకుంఠద్వార దర్శనాలకు భారీగా భక్తులు తమిళనాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాల నుండి రావడం పరిపాటి. అదీ టిటిడి ఒకేసారి 1.20లక్షల దర్శన టోకెన్లు ఆఫ్‌లైన్‌లో జారీచేయడం కూడా తొక్కిసలాటకు కారణంగానే భావిస్తున్నారు. ఈనెల 8వతేదీ రాత్రి తిరుపతిలోని బైరాగిపట్టెడ పద్మావతిపార్కు, శ్రీనివాసం, విష్ణునివాసంలో భారీగా భక్తులు చేరారు.ఇక్కడ సరైన ఏర్పాట్లు, భక్తుల నియంత్రణ చర్యలు తీసుకోవడంలో భద్రత యంత్రాంగం విఫలమైందనే బాధిత భక్తుల వాదన వినిపించారు. పదిరోజుల వైకుంఠద్వారదర్శనాలకు భక్తుల రద్దీ అనూహ్యంగా ఉంటుందని ముందుగానే తెలిసినా అందుకు అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో ఎవరి నిర్లక్ష్యం, ఎవరి తప్పిదమనేది ఇప్పుడు విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తి విచారణలో తేలనున్న అంశం. క్షేత్రస్థాయిలో 8వతేదీ మధ్యాహ్నానికి పరిస్థితి అంచనా వేసినా సాయంత్రం 6గంటలకు అందుకు తగ్గట్లు చర్యలు తీసుకోవడంలో టిటిడి అధికారులు, విజిలెన్స్‌సెక్యూరిటీ, పోలీసు అధికారులు, రెవెన్యూ యంత్రాంగం కూడా సరైన నిర్ణయాలు తీసుకోలేకపోయారనేది తప్పిదంగానే భావిస్తున్నారు. రాత్రి సమయంలో ఒక్కసారిగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనపై సిఎం చంద్రబాబునాయుడు కూడా జిల్లా కలెక్టర్ , టిటిడి ఈఓపై తీవ్రస్థాయిలో

### అందుకు తగ్గట్లు భద్రత ఏర్పాట్లు చేయలేదెందుకు

### సిఎం చంద్రబాబు అధికారులపై ఆగ్రహం

ఆగ్రహం చెందారు. వ్యూహాత్మకంగా భక్తుల రద్దీని అంచనావేయడంలో పోలీసు,రెవెన్యూ, టిటిడి విజిలెన్స్ అధికారులు విఫలమవడం, ముందుగానే పసిగట్టలేక భద్రత విధుల్లో నిమగ్నమైన పోలీసు అధికారులు విఫలమయ్యారనే విషయం సిఎం తప్పుపట్టారు. కుట్రపూరితంగా జరిగిందా?లేక ఉన్నఫళంగా భక్తుల రద్దీనేపథ్యంలో చోటుచేసుకుందా అనేది మంత్రుల కమిటీ కూడా అనుమానాలు వ్యక్తం చేశారు. సాధాణంగా రద్దీనెలకొంటే అదనపు పోలీసు బలగాలను రప్పించడం, భక్తులను నియంత్రించి ఒకక్రమపద్ధతిలో అనుమతించడం చేయాలి. అలాంటిదేమీ ముందుజాగ్రత్తలు తీసుకోకుండా

పద్మావతిపార్కువద్ద భక్తులను వదలడానికి గేట్లు తెరవడం కూడా పెద్ద ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. ఈఘటనపై ఇప్పటికే రెండు కేసులు కూడా నమోదయ్యాయి. మొత్తంమీద న్యాయవిచారణకు ప్రభుత్వం ఆదేశించడంతో మూడునాలుగురోజుల్లో విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణమూర్తి బాధ్యతలు చేపట్టాక ఎవరెవరికి నోటీసులు జారీచేయనున్నారు?బాధితులైన భక్తుల నుండి వెలువడే వాదనలు, విచారణకు హాజరైన పోలీసు,టిటిడి అధికారులు నుండి రాబట్టే సమాధానాలు ఏముంటాయో?,ఆ తరువాత చర్యలు ఇంకెందరిపై ఉంటాయనేది టిటిడి, పోలీసు,రెవెన్యూవర్గాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

## విజయసాయి వ్యవహారం

# వైఎస్సార్సీ అంతర్గతం

### - సిఎం చంద్రబాబు

**విజయవాడ.జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** విజయసాయి రెడ్డి రాజకీయాలను వదిలిపెట్టడం వైకాంగ్రెస్ పార్టీ అంతర్గత పరిణామాల్లో భాగమని,ఈ విషయంపై తమకు ఆసక్తి లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసాయి విజయసాయి రాజకీయ సన్యాసంపై చంద్రబాబు శనివారం మీడియాతో మాట్లాడుతూ.. విజయసాయి రాజీనామా అనేది వాళ్ల పార్టీ అంతర్గత సమస్య అని అన్నారు. ఆ పార్టీ పరిస్థితి ఎలా ఉందో మనం అర్థం చేసుకోవచ్చని తెలిపారు. నేను అంతకుమించి ఆ విషయంపై కామెంట్ చేయను అని స్పష్టం చేశారు. వైకాంగ్రెస్ పార్టీ కీలక నేత విజయసాయి రెడ్డి రాజకీయాలకు గుడ్‌బై చెప్పేయడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. శనివారం ఉదయం రాజ్యసభ సభ్యత్వానికి కూడా విజయసాయి రాజీనామా చేశారు. ఢిల్లీలో ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌ను కలిసి రాజీనామ పత్రాన్ని కూడా అందజేశారు.

**తెలుగుజాతి కోసం హైదారాబాద్‌ను అభివృద్ధి చేసా**

హైదరాబాద్ ఒక్క తెలంగాణది మాత్రమే కాదని, తెలుగు ప్రజలందరిదని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. దాని అభివృద్ధిని చూసి తాను గర్వపడతానన్నారు. ఎపికి హైదరాబాద్ లేదు అని రేవంత్ రెడ్డి అన్న వ్యాఖ్యలపై స్పందించిన సిఎం చంద్రబాబు ఈ కామెంట్ చేసారు.నేను హైదరాబాద్‌ను తెలుగు జాతి (కమ్యూనిటి) కోసం అభివృద్ధి చేశాను.. దానిని ఎవరూ ఎలా చెప్పుకున్నా పర్వాలేదు అని తెలిపారు. సృష్టించిన సంపదను ఎవరూ ధ్వంసం చేయాలని అనుకోరని, కొందరు వికృతంగా ఆలోచించి అలాంటి పనులు చేస్తారని మండిపడ్డారు. తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందితే అది దేశాభివృద్ధికే చెందుతుందని వెల్లడించారు. షిప్ బిల్డింగ్ కోసం ఎపిలో చాలా అవకాశాలు ఉన్నాయని, కొన్ని ప్రోత్సాహకాలు ఇస్తే చాలా పరిశ్రమలు ఎపికి వస్తాయని స్పష్టం చేశారు. కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం జిందాల్‌తో చర్చించానన్నారు. ఇతరరాష్ట్రాలు,దేశాలతో మన స్నేహసంబంధాలు, మన నెట్వర్క్ తప్పనిసరిగా పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ఉపయోగపడతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. సింగపూర్ వాళ్లకు కూడా జగన్ ప్రభుత్వం విధ్వంసం చూపించిందని.. అందువలనే వాళ్ల రావడానికి విముఖత చూపించారని తెలిపారు. ఎపి అంటే గ్లోబల్‌గా అసహ్యం వేసే పరిస్థితికి తీసుకువచ్చారని మండిపడ్డారు. రాజకీయాల్లో అర్హత లేని వ్యక్తులు వస్తే ఇటువంటి పరిస్థితి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు చేశారు.

26-01Pg3exHMNWJQEA ff.qxdo-p:26-01Pg3exHMNWJQEA ff.qxd 1/1/02 8:16 AM Page 1



# తిరుమల సమాచారం

## వేణుగోపాలస్వామి ఆలయానికి భారీగా ఆదాయం



**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై దేవాదాయశాఖ పరిధిలో ఉన్న హాథీరాంజీమఠం నిర్వహణలోని వేణుగోపాలస్వామి ఆలయం, జాపాలీ ఆంజనేయస్వామి ఆలయాలకు భక్తుల తాకిడి రోజురోజుకూ పెరుగుతోంది. ఇందుకు అనుగుణంగా ఆర్టీసి అధికారులు కూడా ప్యాకేజీ ఛార్జీలతో బస్సులను నడుపుతున్నారు. దీంతో ఆయా ఆలయాలకు భక్తులు పోటెత్తుతున్నారు. కాగా తిరుమలలోని ఈ రెండు ఆలయాల హుండీలను లెక్కించగా 18లక్షలు రూపాయలు వేణుగోపాలస్వామి హుండీ రాబడి , జాపాలి ఆంజనేయస్వామి ఆలయంకు 30.81లక్షలు రూపాయలు ఆదాయం లభించినట్లు ఎఇఒ శ్రీనివాసులురెడ్డి, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఫణిరాజు, సూపరింటెండెంట్ కేశవులు తెలిపారు.

## తొక్కిసలాట ఘటనలో సేలం బాధితుల కుటుంబానికి పరిహారం అందజేత



**తిరుమల,జనవరి 25ప్రభాత వార్తప్రతినిధి:** దేవుని దర్శనానికి వచ్చి తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన తమిళనాడు సేలంకు చెందిన మృతురాలు మల్లిక కుటుంబానికి టిటిడి ఆర్థికసాయం అందజేసింది. ముందుగా ప్రకటించిన మేరకు 25లక్షలు రూపాయలు ఆర్థిక పరిహారం చెక్కురూపంలో మృతురాలు కుమారుడు రమేష్‌కు టిటిడి బోర్డు సభ్యులు నరేష్‌కుమార్, రామ్మూర్తి, శాంతారాం,కృష్ణమూర్తి అందజేశారు. వారి కుటుంబసభ్యుల వివరాలను ఈ బృందం తీసుకుంది. ఇప్పటికే పలువురు మృతుల కుటుంబాలకు పరిహారం అందించిన విషయం తెలిసిందే.

## కేరళ పాలక్కాడ్ భక్తురాలికి పరిహారం చెల్లింపు



**తిరుమల,జనవరి 25ప్రభాత వార్తప్ర తి నిధి:** తిరుపతిలో జరిగిన తొక్కిస లాట ఘటనలో ప్రాణాలు కోల్పో యిన కేరళ పాలక్కాడ్‌కు చెందిన వి.నిర్మల కుటుంబానికి టిటిడి 27లక్షల రూపాయలు చెక్కు పరిహారం అందించింది. శనివారం టిటిడి బోర్డు సభ్యులు నరేష్ కుమార్, రామ్మూర్తి, శాంతారాం ఈ విరాళం ఆమె కుటుంబానికి అందజేశారు. మరో 2లక్షల రూపాయలు బోర్డుసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అందజేశారు.

## బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి విరాళం



**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న పలు పథకాలకు దాతలు విరాళాలందిస్తున్నారు. శనివారం టిడిపి రాష్ట్రప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ తన పుట్టిన రోజు సందర్భంగా 10లక్షల రూపాయల చెక్కును టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజే శారు. డాక్టర్ కోడెల శివప్రసాద్‌రావు ఛారిట బుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు వైద్యసేవల ద్వారా ప్రాణాలు కాపాడుతున్న బాలాజీ ఆరోగ్యవర ప్రసాదినికి అందజేయడం ఆనందమన్నారు.

## ఆర్‌ఓఆర్ అప్పీళ్ల విచారణ బాధ్యతలు ఆర్డీఓకు!

**విజయవాడ జనవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రికార్డ్సు ఆఫ్ రైట్స్ అప్పీళ్లను విచారించే అధికారాన్ని జిల్లా రెవెన్యూ అధికారుల నుంచి తిరిగి రెవెన్యూ డివిజన్ అధికారులకు అప్పగించాలని ఏపీ రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఆర్‌ఓఆర్‌పై రైతులు నుంచి వచ్చిన దరఖాస్తులపై తహసీల్దారు నిర్ణయాలు తీసుకోవాలి. హక్కుల నమోదులో తహసీల్దారు ద్వారా న్యాయం జరగలేదని భావిస్తే రెవెన్యూ డివిజన్ అధికారి వద్ద రివిజన్ పిటిషన్ వేసుకోవచ్చు. ఆ తరువాత హైకోర్టును ఆశ్రయించేలా నిబంధనలు ఉన్నాయి. ఆర్డీఓ కార్యాలయాల పరిధిలో కేసుల విచారణ సాగుతున్నందున నివాస ప్రాంతాల నుంచి రైతులు రాకపోకలు సాగించేందుకు సులువుగా ఉండేది. ప్రతి జిల్లాలో రెండు నుంచి మూడు రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు ఉండటంతో సమస్యలూ త్వరగా పరిష్కారమయ్యే వీలుండేది. నిబంధనల మార్పునకు రెవెన్యూ శాఖ తయారు చేసిన ప్రతిపాదనలపై త్వరలో జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి, ఆమోదముద్ర వేయనుంది. తహసీల్దారు ఇచ్చిన ఆదేశాలపై నెల రోజుల్లోగా రైతులు ఆర్డీఓకు అప్పీల్ చేయాలి. అప్పీల్ తేదీ అనుసరించి 3 నెలల్లోగా ఆర్డీఓ పరిష్కరించాలని ప్రతిపాదనల్లో పేర్కొంది. వైకాపా ప్రభుత్వం అప్పీళ్ల విచారణ బాధ్యతలు ఆర్డీఓ నుంచి డీఆర్వోకు ఇవ్వడం వల్ల రైతుల అవస్థలు పడుతున్నారు. డీఆర్వో కార్యాలయాల్లో ఇబ్బడిముబ్బడిగా కేసులు పెరిగిపోతున్నాయి.

# బంగారుతాపడం ఇంకా ఎప్పటికి?



### - ఆలయంలో ద్వారపాలకుల తలుపులకు బంగారు మలాం జాప్యమే?
### - ఊసేలేని మహాద్వారం బంగారువాకిలి స్వర్ణమయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన బంగారువాకిలిలో ద్వారపాలకులుగా ఉన్న జయవిజయుల తలుపులు బంగారుతాపడం చేయాల్సిన పనులకు "బ్రేక్"పడిందా?అనే అనుమానాలు టిటిడి వర్గాల్లో వ్యక్తమవ ుతున్నాయి. ఎప్పుడో గత ఏడాది పూర్తికావాల్సిన ఈ పనులు ఇంకా కాగితాలకే పరిమితమై పోయాయి. ఇప్పటికే తిరుమలేశుని ఆలయం లోపల మహద్వారం వాకిలి, గోపురం, ఆనంద నిలయం బంగారుమయం వంటి బంగారు తాపడం పనులు చేపట్టాలని గతంలో అనేక పాలకమండళ్ళు నిర్ణయించినా ఆ దిశగా ఇప్పటివరకు పనులు మొదలుకాలేదు.అదే సమయంలో గత మార్చినెలలో అప్పటి ధర్మకర్తలమండలి సమావేశంలోనూ 1.69కోట్ల రూపాయలు అంచనాతో బంగారువాకిలిలో ఉన్న జయవిజయుల తలుపులు బంగారుతాపడం చేయాలని నిర్ణయించింది. అయితే ఈ పనులు ఎప్పుడో పూర్తికావలసి ఉన్నా గత ప్రభుత్వం మారడం, ధర్మకర్తలమండలి వైతొలగడంతో ఆ పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి.ఈ పనులు పూర్తయితే ఆలయంలోపల బంగారువాకిలి తరహాలో జయవిజయులు కొలువైన తలుపులు కూడా మరింత తళతళ మెరిసిపోతాయి. ఆలయ పవిత్రత పెంపొందించడంలో భాగంగా బంగారుమలాం పనులు చేయాలని నిర్ణయించినా ఇంతవరకు ఆ దిశగా కార్యాచరణ ముందుకు సాగలేదు. ప్రస్తుతం రోజువారీగా 80వేలమంది భక్తులు అన్ని రకాల దర్శనాలలో (ఉదయం వేళ సుప్రభాతసేవ,విఐపి బ్రేక్ తప్ప)మహాలఘు విధానం జయవిజయుల వరకే అనుమతిస్తున్నారు. భక్తులు తదేకంగా గోవిందా... గోవింద నామాలతో కులశేఖరపడికి సమీపంలో కొలువైన దివ్యమంగళరూపాన్ని వీక్షించి తమ జీవితం ధన్యంచేసుకుంటున్నారు. ఇక్కడ తలుపులు కూడా కొంత బంగారుపూత తగ్గిందనేది భక్తుల సమాచారం. బంగారు స్వామిగా కీర్తింపబడుతున్న తిరుమల శ్రీవేంక టేశ్వరస్వామి ఆలయంలో ద్వారాలు బంగారు తాపడం మయం చేయాల్సిన పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయనేది భక్తుల్లో వినిపిస్తున్న ప్రశ్నలు. రెండున్నరేళ్ళ క్రిందట అప్పటి పాలకమండలి తీర్మానం చేసినా ఈ పనులు నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. వెంకన్న ఆలయంలో మహద్వారం నుంచి బంగారువాకిలి, గోపురం బంగారుతాపడం చేయాలని ,ఈ పనులు వైఖానస ఆగమోక్తంగానే చేపట్టేందుకు కూడా పాలకమండలి నిర్ణయించింది. ప్రధాన మైన మహద్వారం ప్రవేశం నుంచి వెండివాకిలి, బంగారువాకిలి, ఆలయ గోపురాలు ముఖ్య మైనవి, ఇందులో మహద్వారం గడపలకు, తలుపులు ఎప్పుడో కొన్ని దశాబ్దాల క్రిందట బంగారుతాపడం చేశారు.

దీంతో ఇప్పుడు ఇవి చూడటానికి కొంత పేలవంగా కనిపిస్తున్నాయి. అలాగే మూలవిరాట్టు శ్రీవారు కొలువైఉన్న బంగారువాకిలిని కూడా స్వర్ణమయం చేయాలని టిటిడి నిర్ణయం తీసుకున్నా ఆచరణకు నోచు కోలేదు. మరీ ప్రస్తుత ధర్మకర్తలమండలి ఈ విషయంగా మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటారా?అనేది కూడా టిటిడి వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# నిరాడంబర నాయకులు ఇద్దరే లాల్‌బహదూర్ శాస్త్రి, కర్పూరీ ఠాగూర్

### శాసనమండలి సభ్యుడు దువ్వూరి రామారావు




భారతరత్న కర్పూరీ ఠాగూర్ పుస్తకావిష్కరణ దృశ్యం

**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ రాజకీయ చరిత్రలో నిజాయితీకి నిరాడంబరతో జీవించిన నాయకులు ఇద్దరే ఉన్నారని అందులో ఒకరు లాల్ బహుదూర్ శాస్త్రి ,మరొకరు కర్పూరీ ఠాగూర్ అని శాసనమండలి సభ్యులు దువ్వూరి రామారావు వ్యాఖ్యానించారు. భారతరత్న కర్పూరి ఠాకూర్ శతజయంతి ముగింపు సందర్భంగా శనివారం విజయవాడ బుక్ ఎగ్జిబిషన్ గ్రంథాలయ మందిరంలో శనివారం ఉదయం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా వెనుకబడిన తరగతుల ప్రజలు అందరూ ఐక్యతగా ఉంటే సాధించడం సాధ్యమైనని అన్నారు. సభలో ముందుగా కర్పూరి ఠాకూర్ కు భారతరత్న ప్రకటించిన సందర్భంగా వివిధ పత్రికల్లో వచ్చిన వ్యాసాలతో కూడిన గ్రంథాన్ని ఆయన ఆవిష్కరించారు. ప్రముఖ సాహితీవేత్త విమర్శకులు గుంటూరు లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ కర్పూరి ఠాగూర్ అగ్రవర్ణాలతోనే కాకుండా బీసీలలో అగ్రవర్ణం భావజాలం కలిగిన వారితో కూడా పోరాటం చేయాల్సి వచ్చిందని అన్నారు. బీసీల్లో అత్యంత వేలుకుబడిన కులాలు వారు కూడా అధికారంలో పాలుపంచుకున్నప్పుడే నిజమైన సాధికారిక అవుతుందని అన్నారు.

ముఖ్య అతిథి సీనియర్ ఐఏఎస్ అధికారి బి. రామారావు మాట్లాడుతూనేటి తరం బీసీ నాయకులు యువకులు కర్పూరి ఠాగూర్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసిన శంకర్రావు మాట్లాడుతూ భవిష్యత్తు అంతా బీసీల దేనిని వ్యాఖ్యానించారు. గ్రంథ సంపాదకులు డాక్టర్ ఎం ప్రభాకర్, అన్నవరపు బ్రహ్మయ్య, సిహెచ్ వివి సత్యనారాయణలు మాట్లాడుతూ కర్పూరి ఠాగూర్ జీవితాన్ని పాఠ్య పుస్తకాలలో పాఠ్యాంశంగా ఉంచాలని కోరారు.

బీసీ నాయకులు కొలనుకొండు శివాజీ, నమ్మి అప్పారావు లు మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలకు అద్యుడిగా నిలిచే భారతరత్న కర్పూరం ఠాగూర్ వర్ధంతి, జయంతి వంటి కార్యక్రమాల సందర్భంగా ఆయనను గుర్తు చేస్తూ కేంద్ర ప్రభుత్వం లోని సమాచార శాఖ కనీసం ప్రకటనలు కూడా విడుదల చేయకపోవడం విచారకరమన్నారు.

ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాకేష్ విద్యాసంస్థల అధినేత ఎన్వి రావు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్

ఈ మీరా ప్రసాద్ ,సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్కాపురం కనకారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మువరపు భాను ప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నేడు మద్యం దుకాణాలు బంద్

**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** భారతగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కుని ఏపీలో మద్యం షాపులు బంద్ కాను న్నాయి. మద్యం షాపులతో పాటు మటన్, చికెన్ షాపులు కూడా మూసివేయాలని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఇప్పటికే ఆదేశాలు కూడా జారీ చేసింది. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఏపీలోని అన్ని ప్రాంతాల్లో ఈ ఆదేశాలు వర్తిస్తాయని మున్సి పల్ అధికారులు స్పష్టం చేశారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా ఎక్కడా కూడా వైన్ షాపు ఉండవు. ఈరోజు రాత్రి నుంచే మద్యం దుకాణాలు క్లోస్ అవుతాయి. అలాగే బార్లు, పబ్స్ కూడా మూసివేస్తారు. దీంతో అలర్ట్ అయిన మద్యం ప్రియులు ముందుగానే వైన్ షాపుల వద్దకు వాలిపోయి తమకు కావాల్సినంత మద్యాన్ని కొనుగోలు చేసి స్టోర్ చేసుకుంటున్నారు. రాష్ట్రంలో చికెన్,మటన్, మత్స్య ఉత్పత్తుల అమ్మకాలను ప్రభుత్వం ఆదేశించింది.




## డిఎస్పీల ప్రమోషన్లపై రీ రివ్యూ చేయాలి
# హైకోర్టు కీలక ఆదేశాలు..

**విజయవాడ జనవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డీఎస్పీల ప్రమోషన్ల విషయంలో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాల జారీ చేసింది. ప్రమోషన్లపై ఇచ్చిన ఆదేశాలు రీ రివ్యూ చేయాలని హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. 1995 బ్యాచ్ సీఐలకు ప్రమోషన్ ఇవ్వకుండా 1996 బ్యాచ్‌కి ప్రమోషన్లు ఇచ్చింది గత ప్రభుత్వం అయితే, గత ప్రభుత్వ ఆదేశాలపై హైకోర్టును ఆశ్రయించారు 1995 బ్యాచ్ అధికారులు. నిబంధనలు, సర్వీస్ రూల్స్‌కి విరుద్ధంగా ప్రమోషన్‌లు ఇచ్చారంటూ హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారు కొందరు 1995 బ్యాచ్‌కు చెందిన అధికారులు దీనిపై విచారణ జరిపిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు. ప్రమోషన్లను రీ రివ్యూ చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

## కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ పురస్కారం



**విజయవాడ,జనవరి25.ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు2024 లభించింది. శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన, అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు నిర్వహించే వినూత్న కార్యక్రమాలు, ఓటర్లను జాగృతం చేయడం తదితర అంశాల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు కలెక్టర్ లక్ష్మీశ ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకున్న లక్ష్మీశను సీఎస్ విజయానంద్‌తో పాటు మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డా. నిమ్మగడ్డ రమేష్ కుమార్, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ. వెంకటేశ్వరరావు,అధికారులు అభినందించారు.

## ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించేందుకు 10 రోజులపాటు పర్యటించనున్న శ్రీలంక ప్రతినిధి బృందం

**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎంతో విస్తృతంగా అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాన్ని పరిశీలిం చేందుకు శ్రీలంక ప్రతినిధి బృందం 10 రోజులపాటు పర్యటించనుంది. శ్రీలంకలోని సర్వోదయ శ్రమదాన శ్రమదాన ఉద్యమం నుంచి 11 మంది సభ్యులతో కూడిన ప్రతినిధి బృందం రైతు సాధికార సంస్థ అమలు చేస్తోన్న ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ మెడల్పై అవగాహన కోసం జనవరి 27 నుండి ఫిబ్రవరి 7, 2025 వరకు రాష్ట్రంలోని 4 జిల్లాలలో పర్యటించనుంది. ప్రపంచ స్థాయిలో సుస్థిర వ్యవసాయ అభ్యాసాలను ప్రోత్స హించడానికి కట్టుబడిన నౌ పార్టనర్స్ సంస్థ శ్రీలంకలోని రెండు గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ మోడల్ను అమలు చేయడానికి పైలట్ ప్రాజెక్ట్ను ప్రతిపాదించింది. ఈ పర్యటన ద్వారాప్రతినిధి బృందం ఎపిసిఎన్ఎఫ్ మెడల్ను సందర్శించి శ్రీలంకలో సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులను అమలు చేయడానికి ప్రయత్నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పర్యావరణ సమతౌల్యాన్ని పునరుద్ధరించడం, రైతుల సాధికారతను పెంపొందించడం, మరియు ఆహార భద్రతను మెరుగుపరచడంలో గ్లోబల్ గుర్తింపు పొందడాన్ని ఈ పర్యటన చాటి చెబుతోంది. 10 రోజుల కార్యక్రమంలో ముఖ్యం గా అనంతపురం, కాకినాడ, అల్లూరి సీతా రామరాజు, విశాఖపట్నం నాలుగు జిల్లాలలో అనేక ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను బృంద సభ్యులు సందర్శిస్తారు. ప్రకృతి వ్యవసాయ రైతులతో ముచ్చటించారన్నారు.

## తిరుమలలో చిరువ్యాపారిపై వైఎస్సార్సీ నేతల హత్యాయత్నం

**తిరుపతి,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో చిరువ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్న బోయన బాబుపై కొందరు ప్రత్యర్థులు కాపుకాచి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ప్రత్యర్థులు ఇనుపరాడ్‌తో చేసిన దాడిలో బాబు తలపై బలంగా గాయాలవగా చేయి అడ్డుపెట్టడంతో చేతివేళ్ళు విరిగిపోయాయని పోలీసులు తెలిపారు. దీనికి ఆర్థికలావాదేవీలే కారణమని బాధితుడి బంధువులు తెలిపారు. తిరుపతి సత్యనారాయణపురం అన్నమయ్యనగర్‌లో నివాసముంటున్న బాబు శుక్రవారం రాత్రి తంబువానిగుంటలోని స్నేహితులతో మాట్లాడి ఇంటికి వెళుతుండగా రాత్రి 9.50-10గంటల ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు బాబును అడ్డగించి రాడ్‌తో దాడిచేశారు. ఈదాడిలో తీవ్రంగా రక్తగాయాలవడంతో స్థానికులు రుయాకు తరలించారు. కాగా తిరుమలలో హోటల్ వ్యాపారం చేసుకుంటున్న వైసిపి యువనాయకుడు ప్రవీణ్ హోటల్ అవసరాలకు 30లక్షల రూపాయలు బాబు మధ్యవర్తిగా తీసిచ్చాడని అది అడిగిన దానికి కులం అతను , అతని కుటుంబం, కొంతమంది స్నేహితులు కలసి ఈ దాడికి పాల్పడ్డారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తీసుకున్న డబ్బులు అడిగినందుకు బాబు తలకు బలమైన గాయమడంతో కంటిచూపు తగ్గిందన్నారు.

26-1P g7exHMNWJQE-FF.qxd:26-1P g7exHMNWJQE-FF.qxd 1/1/02 8:24 AM Page 1



# గణతంత్ర రాజ్యంగా భారత్ వర్ధిల్లాలి: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి25:** ప్రజాస్వామిక, సార్వభౌమ గణతంత్ర రాజ్యంగా భారతదేశం వర్ధిల్లాలని అందుకు మూలాధారమైన రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలం దరికీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వతంత్ర సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ సంవిధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వం ఏర్పడినఏడాది కాలంలోనే అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ముఖ్యంగా మహిళల సాధి కారత కోసం వారికి ఉచిత బస్సు సౌకర్యం,రూ.500లకే సిలిండర్, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ సహాయాన్ని రూ.10లక్షలకు పెంపు వంటి సంక్షేమ పథకాలతో పాటు ఉద్యోగాల భర్తీవంటి కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని సిఎం గుర్తుచేశారు.

## పోలీసులు ఎదుట లొంగిపోయిన మహిళామావోయిస్టు

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాతవార్త:** ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఐపిఎస్ పర్య వేక్షణలో ప్రభుత్వనిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన భద్రాద్రి కొత్త గూడెం మణుగూరు ఏరియాకమిటీకి చెందిన పార్టీ సభ్యురాలు శనివారం పోలీ సుల ఎదుట లొంగిపోయారని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం, ఉసూర్ పిఎస్‌పరిధిలోని మల్లంపేట గ్రామానికి చెందిన పార్టీ సభ్యు రాలు మడవి మంగ్లీ నవ్య(26),మహేష్ బాబాసాహెబ్, ఓఎస్డి ములుగు ఎదుట లొంగిపోవడం జరిగింది.లొంగిపోయిన మడవి.మంగ్లీ తన చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయింది. కౌరుగుట్ట గ్రామానికి చెందిన బోటి అనే మిలిషియా కమాండర్ ప్రోత్సాహంతో ఈమే మిలీషియా సభ్యురాలిగా పార్టీలో చేరారు.

## బాండ్ల మీద అప్పు రూ.3.49 లక్షల కోట్లు

### ఈ అప్పులు 2060 నాటికి చెల్లించాల్సిందే

### రాష్ట్ర సర్కార్‌కు స్పష్టం చేసిన రిజర్వ్ బ్యాంక్

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణ సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా సేకరించిన అప్పులను 2060 నాటికి పూర్తిగా చెల్లించాల్సి ఉంటుందని రాష్ట్ర సర్కార్‌కు రిజర్వ్ బ్యాంక్ స్పష్టం చేసింది. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వాలు బాండ్ల ద్వారా బహిరంగ మార్కెట్‌లో చేసిన అప్పులను తిరిగి చెల్లింపులు చేసే విషమై రిజర్వ్ బ్యాంక్ స్పష్టత నిచ్చింది. జనవరి 2015 నుండి ఈ నెల 15వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వాలు సెక్యూరిటీ బాండ్ల ద్వారా చేసిన మొత్తం అప్పు 3,49,137 కోట్ల రూపాయలుగా ఉన్నట్లు తెలిపింది. ఈ అప్పులన్నీ గరిష్టంగా 45ఏళ్ల కాల పరిమితితో సమీకరించారని,ఈ లెక్కన 2060నాటికి వీటన్నింటినీ తీర్చాల్సి ఉంటుందని తాజాగా విడుదల చేసిన ఔట్ స్టాండింగ్‌స్టేట్ గవర్నమెంట్స్ సెక్యూరిటీస్ నివేదికలో తెలిపింది. వచ్చే నాలు గేళ్లలో తెలంగాణ రూ.60,947.18కోట్లు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది.

## రాజ్యాంగ నిర్మాతల ఆశయాలు నెరవేర్చేందుకు పాలకులు మరింత కృషి చేయాలి

**రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి25:** రిపబ్లిక్ డే, జనవరి 26, సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శుభాకాంక్షలు తెలిపారు.స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామిక స్వయంపాలనను అమలులోకి తెచ్చి, భారతదేశాన్ని సార్వభౌమాధికార, సర్వస త్తాక, గణతంత్ర దేశంగా నిలుపుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 ఏండ్లయిందని కేసీఆర్ అన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాతలకు ఈ సందర్భంగా కేసీఆర్ మరోసారి ధన్యవాదాలు తెలిపారు.



అంత్యక్రియల్లో పాల్గొని సోదరి సకలమ్మకు నివాళులర్పిస్తున్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్

## కెసిఆర్ సోదరి సకలమ్మ అంత్యక్రియలు

### హాజరైన మాజీ సీఎం కేసీఆర్

**మేడ్చల్, జనవరి 25, ప్రభాతవార్త:** మాజీ సీఎం కేసీఆర్ సోదరి చీటి సకలమ్మ అంత్యక్రియలకు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుతో పాటు ప్రముఖ నేతలు పాల్గొని నివాళులర్పించారు. మేడ్చల్ మండలంలోని పూడూర్ మునీరాబాద్ గ్రామాల మధ్యలో గల సుభిక్ష విల్లాలో నివాసముంటున్న సకలమ్మ శుక్రవారం మృతి చెందగా శనివారం ఉదయం స్థానిక స్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగాయి. అంత్యక్రియలకు శనివారం ఉదయమే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కుటుంబ కుటుంబ సభ్యులతో వచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ తన సోదరి ఇంటికి వచ్చి ముందుగా నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఆయన స్మశానవాటిక వద్దకు అంత్యక్రియలు పూర్తి అయ్యేవరకు అక్కడే ఉన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ కవిత, శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, నాయకులు వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, నంది కంటి శ్రీధర్, ఎర్రోళ్ల శ్రీనివాస్, స్థానిక నేతలు సుదర్శన్‌రెడ్డి, భాస్కర్ యాదవ్, రాజమల్లారెడ్డి, బాబుయాదవ్, గణేష్, భాగ్యరెడ్డి, జగన్‌రెడ్డి, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రిటికల్ మినరల్స్ మైనింగ్‌లో సహకారం

### సింగరేణి, ఐఐటీ మధ్య సమావేశం

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** సింగరేణికి మేథో విజ్ఞానాన్ని, సాంకేతికతను అందించేందుకు ఐఐటీ ముందుకొచ్చింది. బొగ్గు మైనింగ్ రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి కాలరీస్ లిథియం లాంటి క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశించాలన్న ఉద్దేశ్యంతో జాతీయ రెండు సంస్థల మధ్య ఒప్పందం జరిగిన నేపధ్యంలో హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో శనివారం సంబంధిత అధికారులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో క్రిటికల్ మిన రల్స్ మైనింగ్ రంగంలో సంయుక్త పరిశోధన, అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చ జరిగింది.క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశించేందుకు సింగరేణి చేస్తున్న ప్రయత్నాలకు హైదరాబాద్ ఐఐటీపూర్తి సహకారం అందిస్తుందని ఆ సంస్థ డైరెక్టర్ బి.ఎస్.మూర్తి ఈ సందర్భంగా సింగరేణి సిఎండి ఎన్ బలరామ్‌కు హామీ ఇచ్చారు.

## ఇద్దరికి కీర్తిచక్ర, 14మందికి శౌర్యచక్ర అవార్డులు

**న్యూఢిల్లీ, జనవరి25:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్రం కీర్తిచక్ర, శౌర్య చక్ర అవార్డులను ప్రకటించింది.వీటితోపాటే 93 గ్యాలంట్రీ అవార్డులను కూడా రాష్ట్రపతిద్రౌపది ముర్ము ఆమోదించారు. త్రివిధదళాలకుచెందినవారిని గ్యాలంట్రీ అవార్డులకు ఎంపికచేస్తున్నందని తెలిపింది. కీర్తిచక్ర అవార్డుకు ఒకరు, ముగ్గురికిశౌర్యచక్ర అవార్డులకు మరణానంతరం ఎంపికచేసారు. పంజాబ్ రెజిమెంట్‌కు చెందిన 22 రాష్ట్రీ రైఫిల్స్‌లోపనిచేస్తున్న మేజర్‌మంజిత్‌కు కీర్తిచక్ర అవార్డు లభించింది. ఆర్మీలోని రెజిమెంట్‌కుచెందిన నాయక్ దిల్వార్ ఖాన్‌కు మరణానంతరం కీర్తిచక్ర అవార్డునిచ్చారు. ఇక శౌర్యచక్ర అవార్డుల్లో రాష్ట్రీ రైఫిల్స్‌నుంచి మేజర్ ఆశిష్ దహియాతోపాటు మేజర్‌కునాల్, మేజర్‌సతేందర్‌ధంకర్, కెప్టెన్ దీపక్‌సింగ్, అసిస్టెంట్ కమాండెంట్ విక్రాంత్‌కుమార్, సుబేదార్ వికాస్ తోమర్, సుబేదార్ మోహన్‌రామ్, హవల్దార్‌రోహిత్‌కుమార్,హవిల్దార్‌ప్రకాశ్ తమంగ్‌లకు శౌర్యచక్ర అవార్డులు లభించాయి. వీరుకాకుండా 93 మందికి ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ, నావికాదళాలకు అత్యున్నతపురస్కారాలను ప్రకటించింది.

# అలరించిన 'భారత్‌మాత హారతి'ర్యాలీ

### నేటి నుంచి వచ్చే రిపబ్లిక్‌డే దాకా యాత్రకొనసాగింపు: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్ (బేగంపేట), జనవరి 25,ప్రభాతవార్త:** నెక్లెస్ రోడ్డులో ఆదివారం జరగనున్న భారత మాత హారతి కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం ప్రసాద్ ఐ మ్యాక్స్ నుంచి నెక్లెస్ రోడ్డు వరకు జరిగే విగ్రహ ఊరేగింపు కార్యక్రమంలో కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి పాల్గొన్నారు. భారతమాత విగ్రహం ఊరేగింపు ర్యాలీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ట్రాక్టర్ ను డ్రైవ్ చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు హాజరయ్యారు.భారత మాత హారతి కార్యక్రమం లో భాగంగా ర్యాలీ అనంతరం నెక్లెస్‌రోడ్డులోని కార్యక్రమ ప్రాంగణంలో భరతమాత విగ్రహాన్ని ఏర్పాటు చేసారు.అనంతరం కేంద్ర మంత్రి కిష న్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేసారు.ప్రతి



భారత మాత హారతి ర్యాలీలో ట్రాక్టర్ నడుపుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ఏటా గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించే భారత మాత మహా హారతిని ఈ సారి కూడా అంతే వైభవంగా నిర్వహి స్తామని నిర్వహకులు తెలియజేసారు. ఆదివారం నుంచి ఈ యాత్రను ప్రారంభించి వచ్చే ఏడాది 2026 జనవరి 26వరకు నిర్వహిస్తామని తెలంగాణా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు,కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ హాజరు అవుతారని అన్నారు. గతంలో కూడా అనేక మంది ప్రముఖులు హాజ రయ్యారని అన్నారు. ఈ సారి కూడా వారం దరూ హాజరవుతారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేసారు.దేశ ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని కిషన్ రెడ్డి స్పష్టం చేసారు.

# యువత ఓటుహక్కు వినియోగించుకోవాలి

### తెలంగాణ రాష్ట్ర గవర్నరు జిష్ణుదేవ్ వర్మ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 25 ప్రభాతవార్త:** 18 ఏళ్లు నిండిన ప్రతీఒక్క యువత ఓటరుగా తమ పేరును నమోదు చేసుకొని ఎన్నికల్లో తమవంతు బాధ్యతగా ఓటుహక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్యానికి ప్రగతి బాటలు వేయాలని తెలంగాణ రాష్ట్ర గవర్నరు జిష్ణుదేవ్ వర్మ సూచించారు. శనివారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగిన 15వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ తెలం గాణ ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుము దిని, రాష్ట్ర చీఫ్ ఎన్నికల అధికారి సి.సుద ర్శన్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా అదనపు ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, జిహెచ్ఎంసి కమిషనర్ ఇలాంబర్తి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా స్టేట్ ఐకాన్ లఘుచిత్రాన్ని తిలకించారు.

అనంతరం గవర్నరు మాట్లాడుతూ 15వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉం దన్నారు. సభకుముందు భారత చీఫ్ ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ వీడియో సందేశాన్ని అందించారు.కొత్తగా ఓటరుగా నమోదు చేసుకొన్న పలువురికి ఎన్నికల గుర్తింపు కార్డులను అందజేశారు. అవార్డులు అందుకున్న అధికారు లలో రాజర్షి షా, ఆశీష్ సంగవాన్, వెంకటేష్, పి.ప్రవీణ్య, అనుదీప్ దురిశెట్టి, బి.రాహుల్, అగర్వాల్, రమణకుమార్, జితేందర్‌రెడ్డి, జగదీ శ్వర్‌రెడ్డి, బి.తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి, విజయ కుమార్ తదితరులున్నారు.





గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ నుండి అవార్డు అందుకుంటున్న పోలీస్ ఉన్నతాధికారి తదితర అతిథులు

# తిలక్ వర్మ జోష్‌తో రెండో మ్యాచ్ భారత్ కైవశం

### 2-0తో ఇంగ్లండ్‌పై భారత్ ఆధిక్యం

**చెన్నై, జనవరి 25:** చెన్నైవేదికగా ఇంగ్లండ్‌తో ఉత్కంఠభరితంగాసాగిన రెండో టి20 మ్యాచ్‌లో కూడా భారత్ విజయం సాధించింది. చివరి ఓవర్ వరకూ విజయం దోబూచులాటగా సాగిన ఈమ్యాచ్‌లో చివరకు భారత్ గెలిచింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లనష్టానికి 165 పరుగులు చేసింది. అనంతరం ఒక మోస్తరు లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా మరో 4 బంతులు మిగిలి ఉం డగానే విజయం సాధించింది. తిలక్‌వర్మ అర్ధ సెంచరీతో అజేయంగా నిలిచి జట్టును ఒంటిచేత్తో గెలిపించాడు. భారత్‌కు అద్భుత విజయం ఇచ్చి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. టాస్‌ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌కు అర్షదీప్‌సింగ్ ఆదిలోనే షాక్ ఇచ్చాడు. తొలి ఓవర్‌లోనే ఫిలిప్



సాల్ట్‌ను ఔట్ చేసాడు. మరో ఓపెనర్ బెన్‌డకెటన్ కూడా ఎక్కువసేపు క్రీజులో ఉండలేకపోయాడు. ఈ దశలో కెప్టెన్ జోస్‌బట్లర్(45) నిలబడి రాణిం చాడు. ఇతర బ్యాటర్లసాయంతో స్కోరుబోర్డును 150 పరుగుల మార్కు దాటించాడు. తుది జట్టులో చోటు సంపాదించిన బ్రైడెన్‌కేర్‌సన 31, జెమీ స్మిత్ 22లు రాణించడంతో ఇంగ్లండ్ 20 ఓవర్లలో 9వికెట్లనష్టానికి 165 పరుగులుచేసింది. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి రెండు, అక్షర్ పటేల్ రెండు వికెట్లుతీస్తే అర్షదీప్‌సింగ్, హార్ధిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, అభిషేక్‌శర్మలు ఒక్కో వికెట్ చొప్పున తీసారు. 166 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. గత మ్యాచ్ హీరో అభిషేక్‌శర్మ 12తో పాటు సంజూశాంసన్ ఐదు, సూర్యకుమార్ యాదవ్12, ధ్రువ్‌జురేల్ నాలుగు, హార్ధిక్ పాండ్యా ఏడు పరుగులతో పూర్తిగా విఫలం అయి 78 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయింది. ఈ దశలో టెయిలెండర్లతో కలిసి తెలుగు క్రికెటర్ తిలక్ వర్మ జట్టును గెలిపించాడు. 55 బంతుల్లో 72పరుగులతో నాటౌట్‌గా నిలిచి భారత్‌కు విజ యం తెచ్చాడు. మూడో టి20 మ్యాచ్ ఈనెల 28న రాజ్‌కోట్ వేదికగా జరగనున్నది.



జస్టిస్ జగదీష్ సింగ్ ఖేహార్ (పద్మవిభూషణ్)



వాసుదేవన్ నాయర్ (పద్మవిభూషణ్)



నల్లి కుప్పుస్వామి శెట్టి (పద్మ భూషణ్)



ఒసాము సుజికీ (పద్మ భూషణ్)



ఎ.సూర్యప్రకాష్ (పద్మ భూషణ్)



పంకజ్ ఉదాస్ (పద్మ భూషణ్)

# బాలకృష్ణకు పద్మభూషణ్, నాగఫణిశర్మకు పద్మశ్రీ

### డి.నాగేశ్వర్ రెడ్డి సహా 7 గురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ, రెండు తెలుగు రాష్ట్రాలకు ఏడు ' పద్మ'పురస్కారాలు

**న్యూఢిల్లీ, జనవరి 25:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికిగాను పద్మ పురస్కారాలనుప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ ప్రతిష్టాత్మక అవార్డులకు ఎంపి కచేసింది.రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటుచేసే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వీరందరికీ స్వయంగా ఈపురస్కారాలను అందచేస్తారు. మొత్తం 139 మందిని పద్మ అవార్డులకు ఎంపికచేస్తే వారిలో ఏడుగు రికిపద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్ పురస్కారాలు లభించాయి. వీరుకాకుండా 113 మందికి పద్మశ్రీ అవార్డులు లభించాయి. వీరిలో 23 మంది మహిళలున్నారు. పది మంది విదేశీ ప్రముఖులు కాగా 13 మందికి మరణానంతరం పురస్కారాలు ప్రకటించారు.

**పద్మవిభూషణులు వీరే:** తెలంగాణలోని ఏసియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎ ంటరాలజీ అధినేత డాక్టర్ దువ్వూరి నాగేశ్వరరెడ్డికి పద్మవిభూషణ్‌పుర స్కారం వరించింది. చండీఘర్‌కు చెందిన రిటైర్డ్ జస్టిస్‌జగదీష్‌సింగ్ ఖేహార్‌కు ప్రజావ్యవహారాలు విభాగంలో లభిస్తే గుజరాత్‌కు చెందిన కుముదిని రజినికాంత్ లఖియాకు కళలవిభాగంలో లభించింది. ఇదేవిభాగంలో కర్ణా టకకు చెందిన లక్ష్మీనారాయణ సుబ్రహ్మణియన్‌కు కూడా లభించింది. ఇక సాహిత్యం, విద్యకు సంబంధించి కేరళకు చెందిన ఎంటి వాసుదేవన్ నాయర్‌కు మరణానంతరం పురస్కారం లభించింది. అలాగే వాణిజ్యం పరిశ్రమకు సంబంధించి జపాన్‌కు చెందిన ఒసాము సుజుకికి మరణానంతర పురస్కారం అందించారు.అలాగే బీహార్‌కు చెందిన శారదా సిన్హాకు కూడా కళల విభాగంలోమరణానంతర పురస్కారం లభించింది.

**19 మందికి పద్మభూషణ్:**ఇకపద్మభూషణ్‌పురస్కారాలకు సంబంధించి నలుగురికి మరణానంతరం పద్మభూషణ్ పురస్కారాలు ప్రకటించారు. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌నుంచి చలనచిత్రరంగంలో విశేష సేవలందిం చినందుకుగాను ప్రముఖనటుడు దివంగత ముఖ్యమంత్రి తనయుడు ప్రస్తుత ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ పురస్కారం ప్రకటించారు. ఆయనతోపాటు మాదిగహక్కులపరిరక్షణకు నిరంతర పోరాటంచేసిన మాది గరిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణమాదిగకు పద్మశ్రీ పురస్కారం వరించింది. ఇక పద్మభూషణ్‌పరంగాచూస్తే సాహిత్యం విద్య, జర్నలిజంలో కర్ణాటకకు చెందిన ఎ సూర్యప్రకాష్, కర్ణాటకనుంచి నటుడు అనంత్‌నాగ్, దేశరాజధానిఢిల్లీనుంచి సాహిత్యం విద్యవిభాగంలో బిబేక్ దేబ్రాయ్‌కు మరణానంతరం లభించింది. అస్సాంలో జతిన్‌గోస్వామి, కేరళ వైద్యుడు జోస్ చాకో పెరియప్పురం, ఎన్సీటీ ఢిల్లీకి చెందిన కైలాష్ నాథ్ దీక్షిత్, మహారాష్ట్రకు చెందిన మనోహర్ జోషిలకు వరించింది. జోషికి మరణానంతరం అవార్డునుప్రకటించారు. వర్తకం పారిశ్రామిక రంగంలో తమిళనాడునుంచి నల్లికుప్పుస్వామిచెట్టికేరళనుంచి క్రీడావిభాగంలో పిఆర్‌శ్రీజేష్, గుజరాత్‌కు చెందిన పంకజ్‌పటేల్‌మహారాష్ట్రకు చెందిన దివం గత కళాకారుడు పంకజ్ ఉధాస్‌కు ఉత్తరప్రదేశ్‌కు చెందిన రామ్ బహదూర్‌రాయ్‌కు సాహిత్యం, విద్య,జ ర్నలిజంలలో పద్మభూషణ్ పురస్కారాలు వరించాయి. సంఘసేవలో సాధ్విరితంబర, తమిళనాడుకు చెందిన ఎస్ అజిత్‌కుమార్, మహారాష్ట్రనుంచి శేఖర్‌కపూర్, తమిలనాడునుంచిశోభన చంద్రకుమార్, బీహార్‌నుంచి ప్రజావ్యవహారాల్లో దివంగతనేత సుశీల్‌కుమార్‌మోడీ, అమెరికాకు చెందిన వినోద్‌ధామ్‌కు సైన్స్ ఇంజనీరింగ్‌లలో పద్మభూషణ్ పురస్కారాలను కేంద్రంప్రకటించింది.

**113 మందికి పద్మశ్రీ పురస్కారాలు:** ఇక పద్మశ్రీ పురస్కారాలపరంగా మొత్తం 113 మందిని ఎంపికచేసారు. ఒడిశాకు చెందిన అద్వైత చరణ్ గడనాయక్, మహారాష్ట్రకు చెందిన అచ్యుత్ రామచంద్రపాలవ్‌లకు కళల్లో లభించింది. ఇక అమెరికాకు చెందిన అజయ్‌విభట్‌కు సైన్స్ ఇంజనీరింగ్‌లోను, అస్సాంకు చెందిన అనిల్‌కుమార్ బోరోకు సాహిత్యం విద్య,కళల్లో పశ్చిమబెంగాల్‌కు చెందిన అరిజిత్‌సింగ్‌మహారాష్ట్రనుంచి వాణిజ్యంపరిశ్రమల్లో అరుంధతీ భట్టాచార్య, త్రిపురనుంచి సాహిత్యంలో అరుణోదయ్‌సాహా, కెనడాకు చెందిన అరవింద్‌శర్మలకు సాహిత్యంలో పద్మశ్రీ వరించింది. ఒడిశా వైదు యడు అశోక్‌కుమార్ మహాపాత్రకువైద్యంలోను, యుపినుంచి అశుతో ష్‌శర్మకు సైన్స్ ఇంజనీరింగ్‌లోనూ కళల్లో మహారాష్ట్రకు సంబందించి అశ్వినిబిడే దేశ్‌పాండే, రాజస్థాన్‌నుంచి బైజ్‌నాథ్‌మహారాజ్‌కు ఆధ్యాత్మిక రంగంనుంచి పద్మశ్రీ లభించింది. ఇక ఢిల్లీనుంచి బ్యారీ గాడ్‌ఫ్రేజాన్, రాజస్థాన్‌నుంచి బేగం బాతూల్, ఢిల్లీనుంచి భరత్‌గుప్త్, మధ్యప్రదేశ్‌నుంచి బేరుసింగ్ చౌహాన్‌లకు పద్మశ్రీ లభించగా బీహార్‌నుంచి భీమ్‌సింగ్ భవేష్, కర్ణాటకనుంచి భిమవ్వదొడ్డబాలప్ప శిల్లేఖ్యతరాకు కళల్లోను అవార్డు వరించింది. ఎంపినుంచి భుదేంద్రకుమార్‌జైన్, ఢిల్లీనుంచి సిఎస్ వైద్యనాథన్, మహారాష్ట్రనుంచి చైత్రం దేవ్‌చంద్‌పవార్‌లకు లభిస్తే దివంగతనేత చంద్రకాంత్‌సేథ్,గుజరాత్‌కు చెందిన పురావస్తువిభాగంలో చంద్రకాంత్ సోంపురలను పద్మశ్రీ పురస్కారం లభించింది. ఫ్రాన్స్‌నుంచి సైన్స్ ఇంజనీరింగ్‌లో చేతన్ ఇ చిట్నిస్, మేఘాలయకు చెందిన డేవివ్ ఆర్ స్యీమిలేహ్, ఒడిశా కళాకారుడు దుర్గాచరణ్ రణ్‌బీర్, జమ్ముకాశ్మీర్‌నుంచి ఫరూక్ అహ్మద్‌మీర్,యూపినుంచి గణేశ్వర్‌శాస్త్రి ద్రవిడ్, అసానసంనుంచి గీతా ఉపాధ్యాయ్‌లకు కళలు, సాహిత్యం, విద్యలో పద్మశ్రీ లభించింది. బెంగాల్‌నుంచి గోకుల్ చంద్రదాస్, తమిళనాడునుంచి గురువాయూర్ దొరై, మధ్యప్రదేశ్‌నుంచి హరిచందన్‌సింగ్ భాట్టి హిమాచల్‌ప్రదేశ్‌నుంచి హరిమాన్‌శర్మ, పంజాబ్‌నుంచి హార్జీందర్‌సింగ్ శ్రీనగర్ వాలే, క్రీడల్లో హర్యానానుంచి హర్వీందర్‌సింగ్‌కు రాగా కర్ణాటక కళాకారుడు హసన్‌రఘుకు పద్మశ్రీ వచ్చింది. బీహార్‌వైద్యుడు హేమంత్‌కుమార్, యూపికి చెందిన హ్రుదయనారాయణ్ దీక్షిత్,ఉత్తరాఖండ్‌కు చెందిన దివంగత ప్రతినిధి హగ్ కొల్లిన్ గాంట్జర్‌కు జర్నలిజంలోను అవార్డులు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాహితీవేత్త కెఎల్‌కృష్ణ, కేరళకు చెందిన కె ఓంమనకుట్టి అమ్మ, దివంగత సివిల్‌సర్వీస్ ప్రతినిధి బీహార్‌కు చెందిన కిశోర్‌కునాల్, నాగా లాండ్‌నుంచి వ్యవసాయంలో హాంథింగ్,తమిళనాడునుంచి లక్ష్మీపతి రామ సుబ్బయ్యర్ పద్మశ్రీలులభించాయి. గోవాకు చెందిన లిబియా లోబో సర్దేశాయి, తమిళనాడు ఎండి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మాడుగుల నాగపణిశర్మ, జార్ఖండ్‌నుంచి మహాబిర్ నాయక్, బెంగాల్‌నుంచి మమతా శంకర్,తెలంగాణనుంచి ప్రజావ్యవహారాల్లో మందా కృష్ణమాదిగ, మహారాష్ట్రలో సాహితీవేత్త మారుతిభుజంగరావు చితం పల్లి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కళాకారుడు దివంగత మిరియాల అప్పారావు, బెంగాల్‌నుంచి నాగేంద్రనాథ్‌రాయ్,యూపినుంచి నారాయణ్ భూలయ్‌భాయ్‌కు మరణా నంతరం అవార్డు లభించింది.

## నేడు మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు బంద్

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లను మూసివేస్తూ పోలీసు శాఖ ఆదేశాలు జారీ చేసింది. మిలటరీ క్యాన్‌టీలు, కల్లు దుకాణాలు కూడా ఆదివారం మూసి వుంచుతారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసిలకు టిక్కెట్లు ఇవ్వాలి

**బిసి మేధావులు ఉద్యోగ,ఉపాధ్యాయ కులసంఘాల సమావేశం డిమాండ్**

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 25 ప్రభాతవార్త :**తెలంగాణ రాష్ట్రంలో మార్చి నెలలో జరగబోయే శాసనమండలి పట్టభద్రులు, ఉపాధ్యాయుల కోటాకింద జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తోపాటు ఇతర రాజకీయ పార్టీలు కూడా బిసిలకు జనాభా ప్రాతిపదిక టికెట్లు కేటాయించాలని, లేనిపక్షంలో ఆయా పార్టీలకు రాజకీయ పతనం, సమాధి తప్పదని వందలాదిమంది ప్రముఖులతో పెద్దయెత్తున సాగిన సమావేశం పలు సంయుక్తంగా హెచ్చరించాయి. రాష్ట్రం లో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి అభ్యర్థులు పూల రవీందర్, ప్రసన్న, హరికృష్ణలను బరిలో దింపుతున్నట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రకటించారు. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం లకిడీ కాపూల్‌లో జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో శాసనమండలి ఎన్నికలు బిసిల పాత్రపై పలువురు పాల్గొని ప్రసంగించారు.



రాష్ట్ర మహాసభ సమావేశంలో మాట్లాడుతున్న బృందా కరత్

## ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

### సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కరత్

**సంగారెడ్డి బ్యూరో జనవరి 25 ప్రభాతవార్త :** రైతులు, కార్మికులు పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కొరకు నిరంతరం పోరాటం చేసేది సిపిఎం పార్టీని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు బృంద కరత్ అన్నారు. సిపిఎం నాల్గవ రాష్ట్ర మహాసభలు శనివారం సంగారెడ్డి లో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బృందాకారత్ మాట్లాడుతూ ఎంతోమంది పోరాటయోధుల త్యాగ ఫలితమే, సిపిఎం ముందుకు నడిపిస్తున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు రాయితల కొరకు బడ్జెట్లో 3 లక్షల కోట్లు కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, గత 8 సంవత్సరాల కాలంలో 12 లక్షల రూపాయల రాయితీలను పెట్టుబడిదారులకు ఇచ్చిందని అన్నారు. కానీ అంగన్వాడి వర్కర్లకు మధ్యాహ్న భోజన కార్మికులకు ఆశా వర్కర్లకు ఇతర వర్గాల ప్రజలకు మేలు చేసే ఆలోచన చేయలేదని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో సిపిఎం చేపడుతున్న ప్రజా సమస్య లపై పోరాటం అభినందనీయమని అన్నారు. 12,500 ఎకరాల గురించి పోరా టం చేయడం అద్భుతం అని అన్నారు. సమావేశంలో సిపిఎం నాయకులు బీవీ రాఘవులు తమ్మినేని వీరభద్రం. రాములు వీరయ్య. నాగయ్య పాల్గొన్నారు.





## స్వచ్ఛంద సంస్థకు స్కూలు బస్సు అందించిన ఎల్ఐసీ

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** మేడ్చల్‌లోని స్ఫూర్తి ఫౌండేషన్‌కు ఎల్ఐసీ స్కూల్ బస్సు అందించింది. శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ తేజస్వినికి ఎల్ఐసీ జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ స్కూల్ బస్సును అందజేశారు. ఈ సందర్భంగా పునీత్ కుమార్ మాట్లాడుతూ ఎల్ ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ 2006 సంవత్సరంలో స్థాపించబడి విద్య మరి యు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. ఆసుపత్రులు, పాఠశాల భవనాలు, లైబ్రరీ, కంప్యూటర్ సెంటర్, వృద్ధాశ్రమాలు, హాస్టల్ భవనాలు మొదలైన వాటి నిర్మాణాలకు సహకారాన్ని అందించినట్లు చెప్పారు. ఎల్ఐసీ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి ఫౌండేషన్‌తో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీవ్యాల్ మాట్లాడుత, ఈ పాఠశా లలో 180 మంది విద్యార్థులు ఉన్నారని, వారిలో 60 మంది అనాథలు క్యాంపస్‌లోనే ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామయ్య, మధు సుధన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

### స్విస్ కంపెనీలను కోరిన మంత్రి శ్రీధర్‌బాబు





**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి25:** భారత్‌లో పరిశ్రమలను స్థాపించేందుకు అన్ని రకాలుగా తెలంగాణ అనుకూల రాష్ట్రమని, ఇక్కడ పెట్టు బడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. శనివారం జూరిచ్ ఇన్నోవేషన్ పార్క్ వద్ద 40కి పైగా స్విస్ కంపెనీల ప్రతినిధులతో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూల పరిస్థి తులు, ప్రభుత్వం తరఫున అందించే ప్రోత్సాహకాలను ఆయన పారిశ్రామిక వేత్తలకు వివరించారు. కార్యక్రమంలో స్విస్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు నికో లస్ గుగ్గర్, భారత్‌లో స్విట్జర్లాండ్ రాయబారి హెచ్ఈ మాయా టిస్సాఫీ తదితరులు పాల్గొన్నారు.

## సినిమాటోగ్రఫీ చట్టం ప్రకారం నడుచుకోవాల్సిందే

### బెనిఫిట్ షోల అనుమతిపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్త సినిమాల విడుదల సందర్భంగా ప్రదర్శించే బెనిఫిట్ షోలపై హైకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. బెనిఫిట్ షోల అనుమతి విషయంలో ప్రభుత్వం సినిమాటోగ్రఫీ చట్టం ప్రకారం నడుచుకోవాలని స్పష్టం చేస్తూ విచారణను వాయిదా వేసింది. ప్రభుత్వం తరుపు న్యాయవాది వాదనలు విన్న హైకోర్టు సినిమాటోగ్రఫీ చట్టం ప్రకారం అర్ధరాత్రి 1.30గంటల నుంచి ఉదయం 8.40 గంటల మధ్య ఎలాం టిషోలకు అనుమతివద్దని, అలాగేఈకేసులో తదుపరి విచారణ ఫిబ్రవరి 21వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది.

## ముగిసిన ఎస్సీ వర్గీకరణ అధ్యయన పర్యటన

### ఫిబ్రవరి మొదట్లో ఏక సభ్య కమిషన్ నివేదిక

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ, వారి స్థితి గతుల అధ్య యనం కోసం ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలోని ఏక సభ్య కమిషన్ తన విచారణను ముగించింది. రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి తమ బహిరంగ విచారణను పూర్తి చేసింది. కమిషన్ బహిరంగ విచారణలో 9వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఇందులో సాంఘిక సంక్షేమ శాఖకు 2 వేలు, కమిషన్ ఏర్పాటైన తర్వాత మరో 2 వేలు, జిల్లాల్లో 5 వేలకుపైగా దరఖాస్తులు అందాయి. వీటిలో ఎక్కువ భాగం తాము ఉన్నత విద్యకు దూరం అవుతున్న అంశం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో ఎస్సీ కులాల వర్గీకరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి నివేదికను ఫిబ్రవరి మొదటి వారంలో అందజేసేందుకు కమిషన్ కసరత్తు ప్రారంభించింది. ఉద్యోగ నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్ల జారీ చేసేందుకు ఈ నివేదిక కీలకం కావడంతో తమకు ఇచ్చిన గడువు లోపే నివేదికను అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని అధికారులు వెల్లడించారు.

26-1Pg5exHMNWJQE FF.qxd:26-1Pg5exHMNWJQE FF.qxd 1/1/02 8:22 AM Page 1





# ప్రపంచానికి దిక్సూచిగా భారత్ ఎన్నికల వ్యవస్థ

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**న్యూఢిల్లీ జనవరి 25:** భారత ప్రజాస్వామ్య వ్యవస్థప్రపంచంలోనే అత్యంత ప్రాచీనమైన వ్యవస్థ అని అన్నిదేశాలు ఇపుడు మనదేశాన్నే అనుసరిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆమె ఎన్నికల ప్రక్రియను సజావుగా సాఫీగా నిర్వహించిన అధికారులకు అవార్డులు, ప్రశంసా పత్రాలను బహూకరించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ మన ఎన్నికల వ్యవస్థను ఇపుడు ప్రపంచంలోని అనేక దేశాలు అనుసరి స్తున్నాయని ఆమె గుర్తుచేసారు. ఆధునిక ప్రపంచంలో భారతప్రజాస్వామ్య వ్యవస్థ విశిష్ట గుర్తింపు కలిగిన వ్యవస్థ అని అన్నారు. మన ప్రజాస్వామ్యవ్యవస్థ పారదర్శకమని ఎన్నికల్లోనే రుజువయిందన్నారు. ఈసారి ఎన్నికల్లో మహి ళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారని ఇదే మన సమాజానికి దేశాభివృద్ధికి నిదర్శనమన్నారు. 85 ఏళ్లు దాటిన వారికి కూడా ఈసారి ఎన్నికల యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లుచేయడం, దివ్యాంగ ఓటర్లు, మారుమూల గ్రామాల్లోని గిరిజనులుసైతం ఓటుహక్కు వేసుకునే విధంగా ఏర్పాట్లుచేయడం మన ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు నిదర్శనమని ముర్ము పేర్కొన్నారు. ఎన్నికలసంఘం స్థాపించిన రోజును ప్రతి ఏటా కూడా 2011నుంచి జాతీయ ఓటర్ల దినోత్స వంగా పరిగణిస్తున్నారు. ఓటర్లను చైతన్య పరచడం, యువ ఓటర్లకకు ఓటుహక్కు ప్రాధా న్యతవివరించడం వంటివి ఎన్నికల సంఘం కొనసాగిస్తోంది.

ఈ ఎన్నికల ప్రక్రియకు అను నసంధానం అయిన బాధ్యతలు, ఆలోచనలు అన్నీ కూడా మనప్రజాస్వామ్య వ్యవస్థ వివిధ కోణాలకు నిదర్శనమని అన్నారు. ఎన్నికల సంఘం విడుదలచేసిన ప్రతిజ్ఞ ఈసందర్భంగా పౌరులకు మార్గనిర్దేశనంచేస్తుందన్నారు. ఓటర్లు కూడా చైతన్యవంతులయి తమకు నచ్చినవారిని ఎన్నుకోవాలనుకోవడం కంటే సమాజాభివృద్ధికి కృషిచేస్తారన్న నమ్మకం ఉన్నవారిని ఎన్నుకు నేందుకు ప్రాధాన్యత నివ్వాలనిసూచించారు. ఎలాంటిప్రలోభాలకు లొంగకూడదని ఆమె హితబోధ చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్, ఇతర కమిషనర్లు, జిల్లాలు, రాష్ట్రాల ముఖ్య కార్యనిర్వహణాధికారులు పాల్గొన్నారు.



# యమునా నది మూడేళ్లలో ప్రక్షాళన

## ఢిల్లీ కోసం బిజెపి మూడో మేనిఫెస్టో

**న్యూఢిల్లీ, జనవరి 26:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఎవరికి వారు హామీల వర్షం కురిపిస్తున్నారు. బిజెపి అయితే ఎట్టి పరిస్థి తులోనూ ఈ సారి పాలన పగ్గాలుచేపట్టేందుకు అన్ని శక్తియుక్తులు ఉపయోగిస్తోంది. సీనియర్ బిజెపినాయకుడు కేంద్ర హోం మంత్రి బిజెపి చివరి హామీ పత్రాన్నిశనివారం విడుదలచేసారు. యమునా నదిని మూడేళ్లలోనే ప్రక్షాళనచేయడం 1700 అనధికార కాలనీలకు యాజమాన్య హక్కులు కల్పించడం, గిగ్‌వర్కర్లు, కార్మికులకు సంక్షేమ పథకాలు అమలుచేస్తామని ప్రకటిం చారు. ఈసందర్భంగా అమిత్‌షా ఆప్ సుప్రీమో అరవింద్ కేజ్రీవాల్‌పై విమర్శలు చేసారు. ఆయనొక అబద్ధాల పుట్ట అని ఎన్నికల హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదని, ప్రజలకు ద్రోహంచేస్తున్నారని ఇలాంటి అబద్ధాల కోరులు, విద్రోహకారులను ఎన్నికల్లో తొలగించాలని కోరారు. బిజెపి తనమేనిఫెస్టోలో ఏడాదికి నాలుగువేలరూపాయల వరకూ ఉచిత రవాణాకు హామీ ఇచ్చింది. ఢిల్లీ మెట్రోలో ఈసౌకర్యం కల్పిస్తోంది. నేషనల్ కామన్ మొబిలిటీ కార్డు వ్యవస్థనుప్రవేశపెడుతోంది. కేంద్రమంత్రి తన హామీల్లో కాలనీలను రెగ్యులరైజ్ చేయడం తోపాటు అవసరమైన లబ్దిదారులకు ఇళ్ల నిర్మా ణానికి ఆర్థికసాయం అందిస్తామని ప్రకటించారు. అలాగే మరికొన్ని కొత్త పథకాలను కూడా గిగ్ వర్కర్లు, కార్మికులకోసం ప్రకటించారు. గిగ్ వర్కర్స్ సంక్షేమబోర్డు ఏర్పాటుచేసి పదిలక్షల బీమాతోపాటు ఐదులక్షల ప్రమాద బీమా కూడా కల్పిస్తామని ప్రకటించారు. 50వేల ఉద్యోగాల ఖాళీలను పారదర్శక విధానంలో భర్తీచేస్తామని, 20 లక్షలకుపైగా స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అంతేకాకుండా ఢిల్లీలో గ్రాండ్ మహాభారత్ కారిడార్‌ను ఏర్పాటుచేస్తామని తెలిపారు. కేంద్రం ఇప్పటివరకూ ఢిల్లీలోని రోడ్లు భవనాలపై రూ.15వేలకోట్లు ఖర్చుచేసిందని, ఎయిర్‌పోర్టులను ఆధునీకరణకే రూ.21వేల కోట్లు వ్యయంచేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం భారీ మొత్తం ఖర్చుచేయకపోతే ఢిల్లీలో నివసించే మౌలికవసరులే ఉండేవికాదని అమిత్‌షా చెప్పారు. కేజ్రీవాల్ హయాంలో మున్నెన్నడూ లేని విధంగా అవినీతి పెరిగి పోయిందన్నారు. కుంభకోణాలమయం అయిందన్నారు.

# మమతాకు మహామండలేశ్వర్ హోదా ఎలా ఇస్తారు?

## ట్రాన్స్‌జెండర్ సన్యాసిని హేమాంగి సఖి ప్రశ్నలు

**మహాకుంభ్‌నగర్(యుపి), జనవరి 25:** ఒకప్పటి బాలివుడ్ అందాల తార మమతా కులకర్ణి సన్యా సం తీసుకున్న సంగతి తెలిసిందే. ప్రయాగ రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాలో ఆమె సన్యాస దీక్షను స్వీకరించారు. కాషాయ వస్త్రాలు నుదుటిపై తిలకం, కాంతిమాల ధరించి మమతా కులకర్ణి కొత్తలుక్‌లో దర్శనమించారు. మహామం డలేశ్వర్‌గా పట్టాభిషేక సమయంలో మమతా కులకర్ణి చాలాఎమోషనల్‌గా కనిపించారు. ఆమె మహాదేవుడు, వమాకాళి ఆజ్ఞమేరకు సన్యాసం స్వీకరించినట్లు తెలిపారు. ఇకపై ఆమెను శ్రీమాయి మమతానంద్‌గిరిగా కూడా పేరును ప్రకటించారు. కిన్నార్ అఖారాలో ఆచార్య మహా మండలేశ్వర్ లక్ష్మీనారాయణ త్రిపాఠి సమక్షంలో మమతా కులకర్ణి సన్యాసినిగా దీక్ష తీసుకు న్నారు. అయితే ఆమెను మహామండలేశ్వర్‌గా నియమించడంపై విమర్శలు వచ్చాయి. కిన్నార్ అఖారాలోమమతను చేర్చుకోవడంపై ట్రాన్స్ జెండర్ జగద్గురు కిన్నార్ మహామండలేశ్వర్ హేమాంగి సఖి ప్రశ్నలు లేవనెత్తారు. మమతా కులకర్ణి గత వివాదాలతోపాటు మహామం డలేశ్వర్‌గా నియమించడంపై ఆమె పట్టుబట్టారు. మమతా పబ్లిసిటీకోసమే ఇదంతాచేస్తున్నా రన్నారు. ఆమె గతమంతా అందరికీ తెలుసు నని, డ్రగ్స్ కేసులో జైలుకు వెళ్లివచ్చారని గుర్తు చేసారు. చాలాకాలం తర్వాత ఆమె భారత్‌కు రావడం మహాకుంభమేళాలో పాల్గొ నడం సన్యాసిగా ఎందుకు మారిందో తెలి యాలని సమగ్ర దర్యాప్తుచేయాలని హిమాంగి డిమాండ్ చేసారు. ఆమెకు మహామండలేశ్వర్ హోదా ఎలా ఇచ్చారని సనాతన ధర్మానికి ఏంచెప్పాలనుకుం టున్నారని హేమాంగి సఖి ప్రశ్నించారు. మమతా కులకర్ణిఇకి ఆ అర్హత లేదని ఆమెకు ఆ హోదా ఎందుకు వచ్చారని అనైతికచర్య అని ఆగ్రహం వ్యక్తంచేసారు. మమతా కులకర్ణి 90వ దశకంలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది.



1991లో నాన్బరల్ తమిళసినిమాతో రంగప్ర వేశంచేసింది. తర్వాత హిందీ, కన్నడ, తెలుగు, బెంగాలీ, మలయాళ సినిమాల్లోను నటించింది. 2016లో రూ.2వేల కోట్లడ్రగ్స్ కేసులో ఇరుక్కుంది. చాలాసంవత్స రాలపాటు గడిచిన కేసులో మమతా కులకర్ణికి గత ఏడాది ఆగస్టులో బాంబే హైకోర్టు ఊరట కల్పించింది. 2016లో కెన్యాలోని అంతర్జాతీయ డ్రగ్ రింగ్‌లో జరిగిన సమావేశానికి కులకర్ణి తన భాగస్వామి విక్కీగో స్వామి ఇతర సహనిందితులతో కలిసి హాజర య్యారన్న ఆరోపణలున్నాయి. ఈకేసులో బాంబే హైకోర్టును ఆశ్రయించగా సుదీర్ఘ విచారణ తర్వాత కోర్టు క్లీన్‌చిట్ ఇచ్చింది.

# హమాస్ చెర నుంచి మరో నలుగురు బందీలు విడుదల

**జెరూసలేం, జనవరి 25:** గాజా కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం నలుగురు మహిళా బందీ లను శనివారం హమాస్ విడుదల చేసింది. ఆ నలుగురి పేర్లు కరీనా అరీవ్, డానియెల్ గిల్ బోవా, నామా లెవి, లిరిఅల్బాజ్. ఇందుకు ప్రతి గా 100కుపైగా పాలస్తీనియన్లను ఇజ్రాయెల్ విడిచిపెట్టనుంది. ప్రస్తుతం విడుదలైన వారు మ హిళా సైనికులు. గాజా సరిహద్దుకు సమీపం లోని నహల్ ఓజ్ మిలిటరీ బేస్‌నుంచి వారిని 2023,అక్టోబరు7న హమాస్ బంధించి తీసు



కెళ్లింది. తాజాగా ఆ నలుగురుని మిలిటరీ యూనిఫామ్‌లో తీసుకొచ్చి, రెడ్‌క్రాస్‌కు అప్పగించగా వారిని ఇజ్రాయెల్‌కు తీసుకెళ్తున్న వాహనం గాజాను వీడిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

# అమెరికా రక్షణశాఖ మంత్రిగా పీట్ హెగ్సెత్

## ధ్రువీకరించిన సెనెట్

**వాషింగ్టన్, జనవరి 25:** ఫాక్స్ న్యూస్ అధినే తల్లో ఒకరైన పీట్ హెగ్సెత్‌ను అమెరికా రక్షణ శాఖ మంత్రిగా యుఎస్ సెనెట్ ధ్రువీకరించింది. ఎంపిక కోసం జరిగిన ఓటింగ్‌లో అనుకూలంగా 50ఓట్లు రాగా, వ్యతిరేకంగా 50 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ హెగ్సెత్‌కు టై బ్రేకింగ్ ఓటు వేయడంతో నాటకీయ పరి ణామాల మధ్య ఆయన రక్షణశాఖ మంత్రిగా ఎంపికయ్యారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆయన అధికారం చేపట్టకముందే నవంబర్‌లోనే పీట్ హెగ్సెత్‌ను రక్షణ మంత్రిగా ఎన్నుకున్నారు. ఈ క్రమంలోనే హెగ్సెత్‌పై ఆయన తల్లి గతంలో చేసిన విమర్శలు ఇప్పుడు తెరపైకి వచ్చాయి. మహిళలతో తన కుమారుడి ప్రవర్తనపై ఆమె సంచలన ఆరోపణలు చేశారు. స్వలాభం కోసం స్త్రీలను చులకన భావంతో చూస్తూ వారిపై అవాస్తవాలు మాట్లాడే వ్యక్తి అని దుయ్యబట్టారు. పీట్ హెగ్సెత్ రెండో భార్య సమంతను చాలా హించేవాడని,అతడి ప్రవర్తతో తామంతా ఎంతో విసిగిపోయామని పేర్కొ న్నారు. హెగ్సెత్ తనను లైంగికంగా వేధించాడని ఓ మహిళ ఆరోపణలు చేయడంతో ఆయన ఎన్నిక వివాదాస్పదమయింది. 2017 అక్టోబర్



లో పీట్ హెగ్సెత్ తనను లైంగికంగా వేధిం చారని ఓ మహిళ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. కాలిఫోర్నియాలోని ఓ హోటల్‌లో తన ఫోన్‌ను హెగ్సెత్ లాక్కున్నారని, తలుపులు మూసివేశారని, బయటకు వెళ్లనీయలేదని వివరించారు. తనపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలను ఆయన ఖండించారు. ఇద్దరి మధ్య అంగీకారంతోనే కలిశామని, అక్కడ తప్పేమీ జరగలేదని వివరణ ఇచ్చారు. మరోవైపు ఆయన ఆర్థిక దుర్వినియోగం, మద్యపానంచేసి ఉద్యో గానికి రావడం వంటి ఆరోపణలు వచ్చాయి. ఆయన మాజీ కోడలు సైతం హెగ్సెత్‌పై పలు ఆరోపణలు చేశారు. తనను, తన అత్తగారిని ఆయన తరచూ అసభ్య పదజాలంతో దూషించే వారని రక్షణమంత్రి బాధ్యతలు చేపట్టే అర్హత హెగ్సెత్‌కు లేదని దుయ్యబట్టారు.

# రాణాతోపాటే మరికొందరు నిందితులపై భారత్ నజర్!



**న్యూఢిల్లీ, జనవరి 25:** ముంబయి ఉగ్రదాడుల సూత్రధారి తహావ్వుర్ హుస్సేన్‌రాణాను భారత్‌కు రప్పించేందుకు మార్గం సులువయింది. ఇదే క్రమంలో మరికొందరు ఉద్దేశ్యపూర్వక ఎగ వేతదారులు, ఆర్థిక నిందితులను కూడా భారత్ కు రప్పించాల్సిన అవసరం ఎంతో ఉంది. అమె రికా సుప్రీంకోర్టు రాణా అప్పగింతను ఆమో దించిన క్రమంలో ఇటు బ్రిటన్, కెనడా, ఇతర దేశాల్లో తలదాచుకుంటున్న ఉద్దేశ్యపూర్వక నిం దితులను భారత్‌కు రప్పించాల్సిన అవసరం కూడా ఎంతో ఉంది. అమెరికాతోపాటుమరికొన్ని దేశాలు ఆర్థికనేరగాళ్లకు స్వర్గధామాలుగా నిలిచాయి. రాణాతోపాటే భారత్‌కు ఇప్పటికీ అనేకమంది విదేశాల్లో తలదాచుకుంటున్న నేరగాళ్లను రప్పించేందుకు అన్ని రకాల మార్గాలను అనుసరిస్తోంది. భారత్‌చట్టాల్లోని లొసుగుల ఆధారంగా వారు పరారయి ఇతర దేశాల్లో తలదాచుకుంటున్నారు. మొత్తం నిందితుల్లో మూడోవంతు అమెరికాలోనే తలదాచుకుం టు న్నారు. వీరిలో ఆరుగురు కీలక నిందితులు న్నారు. పాకిస్తానీ కెనడా వ్యాపారి రాణా ముంబయి దాడులకు కీలక సూత్రధారి. నాటిదాడుల్లో 160 మందికిపైగా చనిపోయారు. 2008 దాడులపట్ల ఆయనకు పూర్తి సమాచారం ఉంది. 2009లో ఆయన్ను డెన్మార్క్‌లోని ఆయన ప్లాట్‌లోనే అరెస్టు చేసారు. లష్కరేతాయి బాకు మద్దతుగా ఉంటున్నారన్న ఆరోపణలపై శిక్ష కూడా పడింది. ఇక తాజాగా అమెరికా కోర్టు భారత్‌కు అప్పగించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఖలిస్తానీ ఉగ్రవాది అర్షదీప్‌సింగ్ గిల్ అలియాస్ అర్ష్‌దల్లా పైనా భారత్ నజర్ ఉంది. కెనడాలో ఆశ్రయం పొందుతున్నాడు. 50 హత్యకేసుల్లో నిందితుడు. హత్య, సొమ్ములకోసం దాడ 'దౌర్జన్యం వంటి కేసులున్నాయి. 2004లోనే ఆతడిని ఉగ్రవాదిగా ప్రకటించారు. ఐఎస్ఐ పాకిస్థానీ నిఘా సంస్థకు అత్యంత సన్నిహితంగా ఉంటూ వస్తున్నాడు.

గత అక్టోబరులో దల్లాను అరెస్టు చేసారు. అప్పటినుంచి భారత్ ఆతడిని తమ అధీనంలోకి తీసుకురావాలన్న పట్టుదలతో ఉంది. అన్మోల్ బిష్ణోయ్ ఈపేరు భారత్‌లోనే కాదు విదేశాల్లోకూడా మారుమోగుతోంది. లారెన్స్ బిష్ణోయ్ తమ్ముడు అయిన అన్మోల 'బిష్ణోయ్ మాఫియా గ్యాంగ్‌నే నడుపుతున్నాడు. జైలునుంచే కార్యకలాపాలు సాగిస్తున్నాడు. పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా, రాజకీయ నేత బాబా సిద్ధికీ కేసుల్లో నిందితుడు. అమెరికాలో ఎలాంటి డాక్యుమెంట్లులేకుండా ఉన్నాడన్న అభియోగాలపై అరెస్టుచేసారు. ఇపుడు ఆకేసు ఆధారంగానే భారత్‌కు రప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అదేవిధంగా మద్యం వ్యాపారి కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ అధినేతగా నడిచిన విజయ్‌మాల్యా 9వేల కోట్ల రుణ ఎగవేత కేసు ఎదుర్కొంటున్నాడు. 2016లోనే భారత్ వదిలి లండన్‌కు పరారయ్యారు. 2019లో ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారుగా కేంద్రం ప్రకటించింది. సుదీర్ఘ న్యాయపోరాటం జరు గుతోంది. సిబిఐ కోర్టు మరో 180 కోట్ల రుణ బకాయిల ఎగవేతకేసులో మళ్లీకేసు నమోదు చేసింది. ఇక వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీ గురించి ప్రత్యేకించి చెప్పనవసరంలేదు.



# హర్యానాలో బిఎస్పీ నేత హత్య

## కారులో వెళ్తుండగా దారుణం

**చండీగఢ్, జనవరి 25:** కారులో వెళుతున్న బిఎస్పీ నేతపై కొందరు సాయుధులు కాల్పులు జరిపారు. తీవ్రంగా గాయపడిన ఆయనను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారు. దీంతో బిఎస్పీ నేత హత్యపై ఆ పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. హర్యా నాలోని నరైన్‌గఢ్‌లో ఈ సంఘటన జరిగింది. హర్యానాలోని అంబాలాకు చెందిన బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి హర్బిలాస్‌సింగ్ రజ్జుమజ్రా శుక్ర వారం రాత్రి తన స్నేహితులైన పునీత్, గుగల్‌తో కలిసి కారులో ప్రయాణించారు. కాగా, నరైన్‌గఢ్ ప్రాంతంలో సాయుధ వ్యక్తులు ఆ కారుపై కాల్పులు జరిపారు. ఈ సంఘటనలో హర్బిలాస్‌సంగ్ రజ్జుమజ్రా, ఆయన స్నేహి తుడు పునీత్‌కు బుల్లెట్ గాయాలయ్యాయి. చండీగఢ్‌లోని పిజిఐఎంఇఆర్‌కు వారిని తరలిం చారు. చికిత్స పొందుతూ హర్బిలాస్‌సింగ్ అర్థరాత్రి వేళ మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. పునీత్‌కు ప్రాణాపాయం లేదని చెప్పారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో నరైన్‌గఢ్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన రజ్జుమాజ్రా హత్యపై బిఎస్పీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. హం తకులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవా లని హర్యానా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కాగా, హర్బిలాస్‌సింగ్‌పై కాల్పులకు సంబం ధించిన విడియోక్లిప్‌ను కాంగ్రెస్‌నేత రణ దీప్ సింగ్‌సుర్జేవాలా ఎక్స్‌లో పోస్టు చేశారు. హర్యా నా సిఎం నయాబ్‌సింగ్‌సైనీని ఆయన విమ ర్శించారు. బిజెపి ఎక్కడ అధికారంలో ఉంటే అక్కడ నేరాలు ప్రబలుతాయని ఆరోపించారు.

# మహాయుతి ఎన్నికలు చట్టబద్ధం కానేకాదు: కాంగ్రెస్ నేతల ధ్వజం

**ముంబయి, జనవరి 25:** బిజెపి ఆధ్వర్యంలోని మహాయుతి ప్రభుత్వం మహారాష్ట్రలో సహేతు కంగా ఎన్నికయిన ప్రభుత్వం కాదని అనేకమంది ఓటర్లను తప్పించారని, ఓటర్ల జాబితాల్లో అనేక అవకతవకలకు పాల్పడి ఇతర పార్టీల ఓటరు పేర్లను తొలగించి గద్దెనెక్కారని కాంగ్రెస్ నాయ కులు ఆరోపించారు. గత ఏడాది నవంబరులో జరిగిన ఎన్నికలు ఎంతమాత్రం చట్టబద్ధంగా జరిగిన ఎన్నికలు కాదన్నారు. కాంగ్రెస్ డేటా అనలిటిక్స్ విభాగం ఛైర్‌పర్సన్ ప్రవీణ్ చక్రవర్తి మహారాష్ట్ర మాజీ సీఎం పృథ్వీరాజ్ చవాన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ప్రజా స్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం కానేకాద న్నారు. సహేతుకమైన ఎన్నికల ప్రక్రియ అను నసరించలేదని అన్నారు. శతాధికవర్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ మాత్రమే భారతకు స్వాతంత్ర్యసముపార్జనకోసం పోరాటం చేసిందని అంతేకాకుండా భారత్‌కు రాజ్యాంగబద్ధమైన గణతంత్ర దేశంగా తీర్చిదిద్దింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. 48 లక్షల కొత్త ఓటర్లు జాబితాలోకి వచ్చారని, అదే 2019 ఎన్నికల్లో అయితే కేవలం 32 లక్షలమంది మాత్రమే చేరారని గుర్తుచేసారు. ఈ కొత్త ఓటర్లందరూ కేవలం ఒకే ఒక్క పార్టీకోసం చేరినవారని వారంతా కూడా మహాయుతి తరపున ఓటుహక్కు నమోదుచేసుకున్న వారన్నారు. ఇదొక మిష్టరీ అని ఎంతమాత్రం సరైన పద్ధతి కాదని చక్రవర్తి ఆరోపించారు.



# భారతీయులను కాపాడిన పాక్ అధికారికి పౌర పురస్కారం

**ఇస్లామాబాద్, జనవరి 25:** గత సంవత్సరం జరిగిన హజ్‌యాత్రలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా తీవ్ర ఇక్కట్లు కలగడంతో దాదాపు 1,300 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ప్రాణాలకు తెగించి ఎందరో యాత్రికులను కాపాడిన పాకిస్థాన్‌కు చెందిన అధికారి ఆసిఫ్ బషీర్‌కు ఆ దేశం మూడో అత్యున్నత పౌర పురస్కారం 'సితారే-ఇంతియాజ్' ప్రదానం చేసింది. పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ ఈ అవార్డును ఆయనకు బహూకరించారు. గతేడాది నిర్వహించిన హజ్ యాత్రకు ప్రపంచ దేశాల నుంచి ఎందరో యాత్రికులు హాజర య్యారు. తీవ్రమైన ఎండలు, ఉక్కపోత, వడ గాలుల వల్ల వారిలో చాలామంది అనారోగ్యానికి గురయ్యారు. 1,300 మందికిపైగా మృతి చెందినట్లు సౌదీ అధికారిక వర్గాలు ప్రకటించాయి. ఆ సమయంలో ఆసిఫ్ బషీర్.. మీనాలో హజ్ అసిస్టెంట్‌గా విధుల్లో ఉన్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా అపస్మారక స్థితిలోకి వెళ్లిన పలువురు యాత్రికులకు ఆయన తన బృందంతో కలిసి ప్రథమ చికిత్స అందించారు. 17 మంది భారతీయులు సహా 26 మందిని ఆయనతోపాటు బృంద సభ్యులు భుజాలపై ఎత్తుకుని ఆస్పత్రికి తరలించి వారి ప్రాణాలను నిలిపారు. ఇందుకుగానూ పాకిస్థాన్ మూడో అత్యున్నత పౌర పురస్కారం అందు కున్నారు.


29వ వర్ధంతి
26 జనవరి 2025



డాక్టర్ బి.వి. రావు
~ 1935 - 1996 ~

"ప్రతిఫలాపేక్ష లేకుండా తన కర్తవ్యాన్ని నిర్వర్తించిన వాడు జననమరణచక్రం నుండి విముక్తుడై, అనుబంధనాలలో అతీతమైన ఉత్తమ స్థితిని పొందగలడు..."
భగవద్గీత. 2వ అధ్యాయము, 51వ శ్లోకము

లక్షలాది కోళ్ళ పెంపకందారుల కుటుంబాలలో ఆనందం నింపిన కర్మయోగికి ఆయన 29వ వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము మరియు ఆయన ఆశయాలకు పునరంకితమవుతున్నాము.

V H GROUP
వేంకటేశ్వర హేచరీస్ గ్రూప్
NECC
NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
(Non-Govt. Public Charitable Trust)

## తలసీమియా బాధితుల సహాయార్థం.. ఎన్టీఆర్ ట్రస్ట్ సంగీత విభావరి

**విజయవాడ జనవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** తలసీమియా బాధితులను ఆదుకునేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15న విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ప్రముఖ సంగీత దర్శకుడు తమన్‌తో సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ కుటుంబంతో వచ్చి తిలకించాలని , టికెట్ అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బులతో తలసీమియా బాధితులకు రక్త మార్పిడితోపాటు మందుల కిట్లు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ప్రముఖులు, సాధారణ ప్రేక్షకుల గ్యాలరీలు, ప్రజల రాకపోకలు సాగించే మార్గాలపై సీపీ రాజశేఖరబాబు ఆమెకు వివరించారు. అనంతరం విలేకరులతో భువనేశ్వరి మాట్లాడారు. తలసీమియాతో చాలామంది చిన్నారుల బ్లడ్ బ్యాంకుకు వస్తున్నారు. వారికి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా వైద్యసేవలు అందిస్తున్నాం. మేం ఐదు కేంద్రాలు ఏర్పాటు చేస్తుండగా, ఒక్కో కేంద్రానికి సుమారు రూ.60 లక్షల వరకు ఖర్చవుతోంది. రక్తం, మందుల కిట్లకు చాలా సొమ్ము అవసరం, అందుకే సంగీత విభావరి ద్వారా సమకూరుస్తాం. ప్రభుత్వ తోడ్పాటు లేకపోయినా ఎన్టీఆర్ ట్రస్ట్ సభ్యుల సహకారంతో సేవలు కొనసాగిస్తామని ఆమె వివరించారు.

## విజయవాడలో 28న ఒబిసి సమావేశం



కులసంఘాల సమావేశం పోస్టర్ ప్రదర్శిస్తున్న దృశ్యం

**విజయవాడ, జనవరి 25, ప్రభాతవార్త :** ఒబిసి డిమాండ్ల సాధనకోసం ఈనెల 28న నిర్వహించే అన్ని కులాల సంఘాల నిర్వహిస్తున్న సమావేశం జయప్రదం చేయాలని బిసి సంఘం రాష్ట్ర అద్యక్షుడు డా ఎన్ మారేష్ పిలుప ునిచ్చారు. శనివారం ఆయన రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత ను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒబిసిల డిమాండ్లన్ని న్యాయమైనవి ఖచ్చితంగా బిసి డిమాండ్ల సాదనకు తన వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. బిసిలను ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తశుద్దితో పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మారేష్ మాట్లాడుతూ ఓబిసి డిమాండ్లపై విజయవాడలో జరిగే సమావేశంలో చర్చించి ఏకవాక్య తీర్మానంగా ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. కేంద్రంలో కీలకంగా వున్న కూటమి ప్రభుత్వం ఓబిసి డిమాండ్లపై కేంద్రంతో మాట్లాడి పార్లమెంటులో బిల్లుకు సహకరించాలన్నారు. 80పైగా బిసి కుల సంఘాలతో జరిగే ఈ సమావేశానికిబిజెపి ఎంపి ఆర్ కృష్ణయ , పలువురు బిసి మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో కేంద్రప్రభుత్వం ద్వారా ఓబిసిలకు జాతీయస్థాయి న్యాయం సాధించుకుందామని, చట్టసభల్లో బిసిలకు 50శాతం సీట్లు, ఉద్యోగాల్లో ప్రమోషన్లు కలి ్పంచాలని, 56శాతంకు బిసిల రిజర్వేషన్లు పెంచాలని, ఈ మేరకు రాజ్యాంగ సవరణ చేయాలన్నారు బిసిలకు అట్రాసిటి యాక్ట్ పెట్టాలని, ప్రవైటు రంగంలో ఉద్యోగాలకు, హైకోర్టు జడ్జిల నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్లుండాలన్నారు. బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, తదితర డిమాండ్ల సాధనకు జరిగే ఈ సమావేశంలో ప్రతి బిసి కుల సంఘం నుండి ప్రతినిథులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## రైల్వే జోన్‌కు రూ.14,991కోట్ల ఆదాయం

**- అభివృద్ధి పథంలో రైల్వే జోన్ - జిఎం జైన్ గణతంత్ర దినోత్సవ సందేశం**



దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్

**గుంతకల్లు రైల్వే, జనవరి 25,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు ప్రస్తుత 2024-25ఆర్థిక సంవత్సరంలో రూ.14,991కోట్ల స్థుల ఆదాయాన్ని అర్జించిందని జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ వెల్ల డించారు. భారత 76వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా ఆయన రైల్వే సిబ్బందికి పంపిన సందేశంలో తమ జోన్ అధికార యంత్రాంగం, కార్మికుల సమన్వయం,సమిష్టి కృషి ఫలితంగా అద్వితీయమైన పనితీరును కనబరిచి అభివృద్ధి పథంలో పురోగమిస్తోందన్నారు. ప్రస్తుత ఆర్ధ్ధిక సంవత్సరంలో డిసెంబర్ ఆఖరు వరకు 197మిలియన్ల ప్రయాణికులను వారి వారి గమ్య స్థానాలకు చేరవేయడం ద్వారా రూ.4,268 కోట్లు,102.8మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడం ద్వారా రూ.10,011కోట్లతో పాటు ఇతర ఎర్నింగ్స్‌లతో కలిపి మొత్తం రూ.14,991 కోట్ల స్థుల ఆదాయానిఇ్న దక్షిణ మధ్య రైల్వే అర్జించిందని తెలిపారు. అలాగే 16కి.మీ నూతన రైలు మార్గాలతో పాటు,31కి.మీల డబ్లింగ్, 107కి.మీ ట్రిప్లింగ్,తాజాగా అక్కన్న పేట-మెదక్‌ల మద్య మరో 17కి.మీ విద్యుత్ రైలు మార్గాలను రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానం చేసామన్నారు. డీజిల్ ఇంజన్‌లతో తిరిగే 91రైళ్లకు విద్యుత్ రైలింజన్లతో నడుపుతున్నామన్నారు. 16రైళ్లకు లోకో హెడ్ ఆన్ జనరేషన్ సాంకేతికతను తీసుకోరావడం ద్వారా రూ.250 కోట్లను ఆదా చేసామన్నారు. రాయలసీమలోని గుత్తి-ధర్మవరం సెక్షన్‌లో 92కి.మీల రైలు మార్గంలో గంటకు 130కి.మీల వేగంతో రైలు సర్వీసులను నడిపేందుకు అనుమతించామన్నారు. పండుగల సమయంలో వివిధ రైలు సర్వీసులకు 8వేల అదనపు బోగీలను ఏర్పాటు చేశామని,655 ప్రత్యేక రైలు సర్వీసులను నడిపామన్నారు. అమృత భారత స్టేషన్ పథకంలో 119రైల్వే స్టేషన్లలో పునరాభివృద్ధి పనులు చేపట్టామన్నారు. జోన్ పరిధిలోని వివిధ రైల్వే స్టేషన్‌లలో ఇప్పటివరకు 187లిఫ్టులతో పాటు 85 ఎస్కలేటర్‌లను ఏర్పాటు చేయగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 26లిఫ్టులు,11ఎస్కలేటర్‌లను అందుబాటులో తెచ్చామన్నారు.

## పట్టణ ప్రణాళికాసంఘ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ



పట్టణ ప్రణాళికా సంఘ డైరీ,క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 25,ప్రభాతవార్త** పట్టణ ప్రణాళికా సంఘ డైరీ,క్యాలెండర్‌ను రాష్ట్ర పట్టణ,గ్రామీణ,ప్రణాళికా శాఖ డైరెక్టర్ ఆర్‌జె విద్యుల్లత ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రణాళికా విభాగం పని తీరులో కొత్తగా వస్తున్న మార్పులక నుగు ణంగా ప్రణాళికా సిబ్బంది మార్పును స్వీకరించి,ప్రణాళికా విభాగం గౌరవాన్ని మరింత పెంచేలా కృషి చేయాలని పేర్కొన్నారు. గత 35 సంవత్సరాలుగా కొత్త విషయాలను అందించేలా ప్రచురితమవుతున్న క్యాలెండర్,డైరీ పట్ల ఆమె ప్రశంసలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు డైరెక్టర్ బి.శ్రీనివాసులు, జోనల్ అధ్యక్షులు వసీం బేగ్,డిప్యూటీ డైరెక్టర్‌లు కెవి రంగరాజు,ె క.హరిదాసు, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రణాళికా ఉద్యోగస్థుల సంఘాధ్యక్షులు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు, జనరల్ సెక్రటరీ పి.మోహన్‌బాబు, ఇతర సభ్యు లు, డిటీసిపీ కార్యాలయ సిబ్బంది,వివిధ పుర పాలక సంఘాల టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన పి.వెంకటప్పయ్య పేర పుస్తకావిష్కరణ

**శ్రీకాళహస్తి,జనవరి 25 ప్రభాతవార్త** నాడు స్వాతంత్రోద్యమంలో పారాడారు. ఎన్నో సార్లు జైలుకు వెళ్ళారు. కార్మికుల తరఫున పోరాటాలు చేసారు. పెట్టుబడి దారులతో కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటం సాగించారు.కౌన్సిలం1925గా తన వార్డు ప్రజల కష్టాలను అధికారుల దృష్టికి తెచ్చారు. ఆయన జీవితం గురించి వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో చరిత్రశాఖలో అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ దీన్‌దయాళ్ ఓ ప్రత్యేక పుస్తకాన్ని రచించారు. ఆవిష్కరించనున్నారు.అయితే దేశం కోసం పోరాటాలు సాగించిన సామాజిక కార్యకర్త కుటుంబం నేడు కనీసం నిలువ నీడ లేక తల్లడిల్లుతున్నారు. శ్రీకాళహస్తిలో ముందు తరానికి చెందిన నాయకుడు పసుసులేటి వెంకటప్పయ్య.శ్రీకాళహస్తికి చెందిన పి.రాధాకృష్ణ,కమలమ్మ దంపతులకు 1925 జనవరిలో పసుపులేటి వెంకటప్పయ్య జన్మించారు.ఎస్‌ఎస్‌ఎల్‌సి వరకు శ్రీకాళహస్తిలో చదివిన ఆయన చిన్నతనంలోనే కమ్యూనిస్టు భావాలను జీర్ణించుకొని జాతీయోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు.

## లోకోపైలట్ అప్రమత్తతతో వందే భారత్‌కు తప్పిన ప్రమాదం

**గుంతకల్లు రైల్వే,జనవరి 25,ప్రభాతవార్త** రైల్వే లోకో పైలట్ సమయస్ఫూర్తి, అప్రమత్తతతో వ్యవహారించడంతో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు ఓ భారీ లోడ్‌తో వెళ్తున్న లారీ,ఆర్‌టిసి బస్సులకు రైల్వే లెవెల్ క్రాసింగ్ ఘోర ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే..పట్టణ శివారులోని హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద గల ఇంజనీరింగ్ విభాగానికి చెందిన(బళ్లారి) మానవ సహిత లెవెల్ గేట్ నెంబర్ 156వద్ద బెంగళూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంపై యాంత్రిక లోపంతో ఓ భారీ లారీ,అనంతపురం జిల్లా ఉరవకొండ డిపోకు చెందిన ఉరవకొండ నుంచి గుంతకల్లు వస్తున్న పల్లెవెలుగు బస్సు నిలిచిపోయాయి. ఇదే సమయంలో బెంగళూరు నుంచి కాలబురగీ వెళ్తున్న నెంబర్ 22232వందే భారత్ ఎక్స్‌ప్రెస్ గుంతకల్లు వైపు వస్తుంది. రైలు వస్తున్న విషయం తెలుసుకున్న బస్సులో ఉన్న ప్రయాణికులు భయాందోళనలతో బస్సు దిగి పరుగులు తీశారు. లెవెల్ క్రాసింగ్ వద్ద లారీ,బస్సులను గమనించిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ లోకో పైలట్‌లు సమయస్ఫూర్తితో చాకచక్యంగా వ్యవహారించి వెంటనే రైలును ఆపివేయడంతో లెవెల్ క్రాసింగ్ గేటు ఘోర ప్రమాదం తప్పింది.

## వైఎస్సార్సీ నేత విజయసాయిరెడ్డి రాజీనామా చేయడం చిన్న విషయం కాదు

**- పిసిసి అధ్యక్షురాలు షర్మిల**




**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ నేత విజయసాయిరెడ్డి రాజీనామాపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. విజయసాయిరెడ్డి పార్టీని వీడటం చిన్న విషయం కాదన్నారు. విజయసాయి రెడ్డి జగన్‌కు అత్యంత సన్నిహితుడన్నారు. జగన్ ఏ పని ఆదేశిస్తే.. ఆ పని చేయడం.. ఎవరిని తిట్టమంటే వాళ్ళను తిట్టడం సాయి రెడ్డి పని అన్నారు.రాజకీయంగా కాదు.. వ్యక్తిగతంగా కూడా నా బిడ్డల విషయంలో అబద్ధాలు చెప్పిన వ్యక్తి విజయసాయి రెడ్డి అని అన్నారు. విజయసాయి వంటి నాయకులే జగన్‌ను వదిలేస్తున్నారంటే.. పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని చెప్పారు. నాయకుడిగా జగన్ ఓడిపోయారని అన్నారు. విశ్వసనీయతను కోల్పోయిన నాయకుడు జగన్ అని అన్నారు. విజయసాయిరెడ్డి గతంలో ఎన్నో అబద్ధాలు చెప్పారు. ఇప్పటికైనా అసలు నిజాలేంటో ఆయన బయటపెట్టాలని డిమాండ్ చేశారు. జగన్ వ్యవహారసరళి,అతని దుర్మార్గాలను ప్రజలు గమనించాలన్నారు.

## నేడు 76వ గణతంత్ర దినోత్సవాలు




**తొట్టంబేడు, జనవరి 25 ప్రభాతవార్త** భారతదేశంలో గణతంత్ర్య దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 26న భారత గణతంత్ర్య దినోత్సవంగా జరుపుతారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి బందులు భారత రాజ్యాంగం దేశపరిపాలనను మార్చడాన్ని గణతంత్ర్య దినోత్సవం అంటారు. రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర్య గణతంత్ర్యంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో ప్రజాతంత్ర్య పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు. జనవరి 26నే ఇందుకు ఎందుకు ఎంచుకోవడానికి చారిత్రకమైన కారణం ఉంది. 1930లో భారత జాతీయ కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్‌ని ఆరోజే ప్రకటించుకుంది. అందుకు సంపూర్ణ స్వరాజ్యమైన రాజ్యాంగం అమలు ఈ రోజున చేయాలని నిర్ణయించారు. దేశానికి సంబందించిన జాతీయ సెలవు దినాల్లో ఈరోజు కూడా ఒకటి. 1950 జవవరి 26న భారతదేశానికి రాసుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చింది. దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి గెలుపొందిను రాజనీతివేత్తలు, రాజకీయనేతలు, వివిధ రంగాల నుంచి నామినేట్ చేసిన నిపుణులు కలసి భారత రాజ్యాంగాన్ని చర్చలు, నిర్ణయాల ద్వారా రాశారు. 1946 నుంచి 1949 వరకు ఈ బృందం భారత పార్లమెంటు హాలులో సమావేశమై చర్చలు చేపట్టారు. జనవరి 26ను గణతంత్ర్య దినోత్సవంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఆరోజును స్వాతంత్ర్య దినోత్సవంగా వ్యవహరించారు. అయితే దేశ స్వాతంత్ర్య దినోత్సవరోజున బ్రిటీషర్లు స్వయంగా నిర్ణయించడంతో నెహ్రు తదితర జాతీయోద్యమనేతలు జనవరి 26న దేశ గణతంత్ర్య దినోత్సవంగా చేశారు.

సంపూర్ణ స్వరాజ్యంః- భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది. దేశానికి రాజ్యాంగం తయారుచేయడానికి రాజ్యాంగ పరిషత్ ఏర్పడింది.

## తెలుగు ప్రజలు సంస్కృతి, సంప్రదాయాలు మరవద్దు

**- సిఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి**



**కుప్పం, జనవరి 25 ప్రభాతవార్త** తెలుగు ప్రజలు ఎక్కడున్నా మన సంస్కృతి, సంప్రదాయాలను మరువరాదని సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. శనివారం కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో బెంగళూరు టిడిపి ఫోరం అధ్వర ్యంలో సంక్రాంతి సంబరాలను ఘన ంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారా భువనేశ్వరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పెద్దలనుంచి వారసత్వంగా వచ్చిన సంప్రదాయాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. పండగలు అంటే పేదలు, మధ్య తరగతి అనే తేడాలు ఉండవని కుటుంబసభ్యులు, స్నేహితులు కలసి ఆనందంగా జరుపుకునేవన్నారు. పండగలసమయంలో కుటుంబాలతో గడపాలని సూచించారు. తాము కూడా తమ కుటుంబీ కులతో సంక్రాంతి పండగను నారావారిపల్లిలో జరుపుకుంటామని గుర్తు చేశారు. తెలుగుజాతి అంటే పౌరుష ం, ఆత్మగౌరవం ఎక్కువ ఉన్నవారని పేర్కొన్నారు. సిఎం చంద్రబాబునాయుడు ప్రజల కోసం పనిచేసే వ్యక్తి అన్నారు. చంద్రబాబుతోనే ఐటి పరిశ్రమ వేళ్లూనుకుందన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని మరలా అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. తాను 2023లో నిజ ం గెలవాలి యాత్ర చేపట్టినపుడు తనకు ధైర్యంగా ముందుండి నడిపించింది తెలుగుదేశం కార్యకర్తలేనన్నారు. కార్యకర్తలకు తాము రుణపడి ఉంటామని కార్యకర్తలను తమ కుటుంబం మరువవదని పేర్కొన్నారు. కార్యకర్తలు పార్టీ కోసం ప్రాణాలు, జీవితాలు పణంగా పెట్టి పనిచేశారన్నారు. ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ బెంగళూరు టిడిపి ఫోరంచే పదేళ్లుగా సంక్రాంతి సంబరాలు జరపడం ఆనందంగా ఉందన్నారు. టిడిపి ఫోరంకు తాను, ఎమ్మెల్సీ రా ంగోపాల్‌రెడ్డిలు రుణపడి ఉన్నామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తమకు ఎంతో సహకరించారన్నారు. సిఎం చంద్రబాబు నాయు డుకు అందరూ అండగా నిలవాలని కోరారు. వైఎస్సార్సీ పాలనలో యువనేత, మంత్రి నారా లోకేష్ పద్మవ్యూహాన్ని తన పాదయాత్ర ద్వారా ఛేదించిన నవయుగ అభిమన్యుడు అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్న నారా భువనమ్మ తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకునేందుకు ఫిబ్రవరి నెలలో నిర్వహిస్తున్న ఫండ్ రైజింగ్ కార్యక్రమానికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు, టిడిపి నేత సురేష్‌బాబు, టిడిపి ఫోరం నేతలు రావి మోహన్ చౌదరి, మహిళా నేతలు పాల్గొన్నారు.

## అనంతపురంలో జరిగే గణతంత్ర వేడుకలు రాష్ట్రంలోనే ప్రత్యేకం!

**- వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుట్టిన కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**- అధికారులకు ప్రత్యేక వస్త్రధారణ**
**- పురుష అధికారులకు తెల్లంగి, నలుపు ప్యాంటు**
**- మహిళాధికారులకు వంగపూత రంగుచీర**
**- జిల్లాలో ప్రత్యేక అవార్డులకు శ్రీకారం**

**అనంతపురం, జనవరి 25, (ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదివారం జరిగే గణతంత్ర వేడుకల్లో రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టు బోతున్నారు.. రాష్ట్రంలో 26 జిల్లాల్లో ఎక్కడ లేని విధంగా అనంతపురం జిల్లాలో గణతంత్ర వేడుకల్లో పాల్గొని జిల్లా అధికారులు ప్రత్యేక వస్త్రధారణతో వేడుకలకు హాజరుకావాలని ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. ఇందులో భాగంగా వివిధ శాఖలకు చెందిన పురుష జిల్లా అధికారులు తెల్ల అంగీ, అంగీ పై కోటు, నల్ల ప్యాంటు , వివిధ శాఖ చెందిన మహిళా జిల్లా అధికారులు ఒకే కలర్ చీరను కట్టుకొని వేడుకలకు హాజరుకావాలని జిల్లా అధికారులు ఆదేశాలు ఇచ్చినట్లు తెలియ వచ్చింది. మహిళా అధికారులు వంగ పూత కలర్ చీరను ధరించినట్లు తెలిసింది. గణతంత్ర వేడుకల్లో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు ప్రత్యేక డ్రెస్ కోడ్ లో హాజరుకావాలని జిల్లా అధికారుల ఆదేశించడం చర్చి అంశంగా మారింది.. రాష్ట్రంలో గణతంత్ర వేడుకలను ఇక్కడ చక్కగా నిర్వహించి ప్రత్యేకత చాటాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ భావిస్తున్నారు. గణతంత్ర వేడుకలను ఒక పండగ లా జరుపుకునేందుకు జిల్లా అధికారి యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది.. స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో గణతంత్ర వేడుకలను పగడ్బందీగా నిర్వహించేందుకు గత వారం రోజుల నుంచి ప్రత్యేక కసరత్తు జరుగుతుంది.

సాధారణంగా గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై వివిధ ప్రభుత్వ శాఖల్లో మంచి పనితీరు సాధించిన సిబ్బందికి, అధికారులకు ప్రశంసా పత్రాలు ఇచ్చి గౌరవించడం అనవాయితీ. అందులో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు పై శకటాలు కూడా ప్రదర్శిస్తారు. విద్యార్థులచే సంస్క ృతి కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. ఇది ఎప్పుడూ మామూలుగా జరిగేదే. ఇక్కడ ప్రత్యేకంగా ఏమంటే వివిధ రంగాల్లో ప్రావీణ్యత సాధించిన వారికి కూడా ఒక్కొక్క రంగంలో ఇద్దరు చొప్పున అవార్డుల ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ నిర్ణయం తీసుకోవడం విశేషం. అందులో భాగంగా దరఖాస్తు చేసుకోవాలని పత్రికాముఖంగా కోరారు. కళ (సంగీతం, పెయింటింగ్, శిల్పం, ఫోటోగ్రఫీ, సినిమా, థియేటర్ మొదలైనవి).. సామాజిక పని (సామాజిక సేవ, ధార్మిక సేవ, కమ్యూనిటీ ప్రాజెక్టులలో సహకారం మొ,ప్రజా వ్యవహారాలు (చట్టం, ప్రజా జీవితం, రాజకీయాలు మొదలైనవి),. సైన్స్ ఇంజనీరింగ్ (స్పేస్ ఇంజనీరింగ్, న్యూక్లియర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సైన్స్ దాని అనుబంధ సబ్జెక్టులలో పరిశోధన అభివృద్ధి మొదలైనవి), వాణిజ్యం పరిశ్రమ (బ్యాంకింగ్, ఆర్థిక కార్యకలాపాలు నిర్వహణ, పర్యాటకం, వ్యాపారం మొదలైన వాటితో సహా)., మెడిసిన్ (వైద్య పరిశోధన, ఆయుర్వేదం, హోమియోపతి, సిద్ధ, అల్లోపతి, నేచురోపతి మొదలైన వాటిలో ప్రత్యేకత/ప్రత్యేకతను కలిగిన వారు).,. సాహిత్యం విద్య (జర్నలిజం, టీచింగ్, బుక్ కంపోజింగ్, సాహిత్యం, కవితలు, విద్యను ప్రోత్సహించడం, అక్షరాస్యతను ప్రోత్స హించడం, విద్యా సంస్కరణలు మొదలైనవి). ,, సివిల్ సర్వీస్ (ప్రభుత్వ సేవకులచే పరిపాలనలో ప్రత్యేకత/శ్రేష్ఠత మొదలైనవి)., క్రీడలు (జనాదరణ పొందిన క్రీడలు, అథ్లెటిక్స్, సాహసం, పర్వతారోహణ, క్రీడల ప్రచారం, యోగా మొదలైనవి).,. ఇతర (పైన కవర్ చేయని ఫీల్డ్‌లు మరియు భారతీయ సంస్క ృతి ప్రచారం, మానవ హక్కుల పరిరక్షణ, వన్యప్రాణుల రక్షణ/పరిరక్షణ మొదలైనవి.

## అర్హుల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలి



**రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సమీక్ష**

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులైన వారందరికీ అందించాలని నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ పథకాలను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ శాంతి కుమారి సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సి.ఎం కార్యాలయ కార్యదర్శులు శేషా ద్రి, చంద్రశేఖర్ రెడ్డి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్య దర్శి నవీన్‌మిట్టల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘు నందన్ రావు, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్, పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలో ఈ నాలుగు పథకాలను అర్హులైన లబ్దిదారులందరికీ అందించాలని స్పష్టం చేశారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ పథకాల పండుగను ప్రారంభించాలని తెలిపారు. నాలుగు పథకాలకు గాను రేషన్ కార్డులకు సంబంధించి తహాసీల్దార్ నేతృత్వంలో ప్రత్యేక టీమ్, ఇందిరమ్మ ఇండ్లకు గాని ఎండిఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి, డిప్యూటీ తహాశీల్దార్ లేదా రెవెన్యూ ఇన్స్పెక్టర్ టీమ్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ పథకం ఏపిఓ టీమ్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని సి.ఎస్ సూచించారు. పథకాల ప్రారంభోత్సవ ఏర్పాట్లు శనివారం సాయంత్రం నుండే మొదలు పెట్టుకోవాలని సూచించారు. ఈ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహించాలని, ఈ సభకు లబ్దిదారులందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి పథకానికి సంబంధించి లబ్ధిదారుల జాబితాను ఈ గ్రామసభలో ప్రముఖంగా ప్రదర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభించే ప్రతి గ్రామానికి మండల స్పెషల్ అధికారి ఇంఛార్జిగా నియమించాలన్నారు. జిల్లా కలెక్టర్లు అర్హుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు.

## పెళ్లి చేసుకోవాలన్నందుకే శివనీల హత్య

**షాద్‌నగర్ ఏసిపి రంగస్వామి**

**మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు**

**కన్హా శాంతివనంలో వార్డెన్‌గా పనిచేస్తున్నాడు**

**రెండు హత్యలు, హత్యాయత్నం కేసుల్లో దేవదాసు నిందితుడు**



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 25:** సంగమేశ్వర లాడ్జిలో మహిళను దారుణంగా హత్య చేసిన నిందితుడిని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. మహిళ హత్య కేసు మిస్టరీని ఛేదించారు. షాద్‌నగర్ డివిజన్ ఏసిపి రంగస్వామి శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పట్టణ సీఐ విజయ్‌కుమార్, ఎస్‌ఐలు సుశీల, బలరాం తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. నందిగామ మండలం పిట్టలగూడకు చెందిన మహిళా కూలీ శివనీల (35) చేగూరులోని కన్హా శాంతివనంలో స్వీపర్‌గా పనిచేస్తున్నది. అదే ఆశ్రమంలో ప్రైవేటు వార్డెన్‌గా ఇంటర్ కాలేజీలో పని చేస్తున్న కర్నూలు జిల్లా, గోనెగొండ్ల మండలం బండమీది అగ్రహారం గ్రామానికి చెందిన దేవదాసు మృతురాలిలో సహజీవనం చేస్తున్నాడు. నింది తుడు బీఏ డిగ్రీ, డిప్లొమా ఈసీఈ చదివి 2012లో ఇంద్రసుహాసినిని వివాహం చేసుకు న్నాడు. అతనికి ఇద్దరు కూతుళ్లు. అయితే మనస్పర్థలతో భర్త వదిలేసి పుట్టింటికి వెళ్లింది. భార్య వెళ్లిపోయాక కాంట్రాక్టు బేసిక్‌పై జూనియర్ లైన్‌మెన్‌గా ఆంధ్రప్రదేశ్‌లో ఎ ని చేశాడు. నిందితుడి నేర చరితను పరిశీలిస్తే.. బైలుప్పలకు చెందిన మ హిళ లక్ష్మిని పరిచయం చేసుకొని సహజీవనం చేశాడు. ఆ తర్వాత ఆమెపై అనుమా నంతో మోటర్‌సైకిల్‌పై తీసుకెళ్లి గొంతు నులిమి హత్య చేశాడు. శవాన్ని పెట్రోల్ పోసి తగలబెట్టాడని ఏసీపీ రంగస్వామి వివరిం చారు. అలాగే మరో కేసులో కర్నూలు జిల్లా కేంద్రంలో 2023 డిసెంబర్‌లో సిల్వర్ జూబ్లీ కాలేజీ వద్ద టిఫిన్ సెంటర్‌లో ఉండే మరో మహిళ లక్ష్మితో వివాహేతర బంధం పెట్టుకున్నాడు. ఆమె భర్త రమేశ్ వారిని కలవనీయకపోవడంతో 2024లో నిందితుడు వాళ్ల ఇంటికి వెళ్లి రమేష్‌పై హత్య ప్రయత్నం చేశాడు. ఈ కేసుల్లో త్రీటౌన్ కర్నూల్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులు రౌడీ షీటర్ ఓపెన్ చేశారని ఏసీపీ తెలిపారు. ఆ తర్వాత అక్కడి నుంచి తన మకాం మార్చి రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని నందిగామకు వచ్చాడు. కన్హా శాంతివనంలోని కేసీసీ కాలేజీలో వార్డెన్‌గా పనిచేస్తూ హౌస్‌కీపింగ్ చేస్తున్న మృతురాలు పిట్టల శివనీలతో పరిచయం పెంచుకోగా ఆమె నిందితుడి మాటలు నమ్మి మోస పోయింది. పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించి మోసం చేశాడు. ఈ నెల 20న ఉదయం షాద్ నగర్‌కు పిలిచి స్థానిక సంగమేశ్వర లాడ్జిలో 202 రూమ్ బుక్ చేసుకొని ఆమెను చీర కొంగుతో ముడివేసి ఊపిరి ఆడకుండా చేసి చంపేశాడని ఏసీపీ తెలిపారు.

ఆమె శరీరంపై గల బంగారం, వెండి వస్తువులను దొంగిలించి బైక్‌పై పారిపోయా డు. వీటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసు దర్యాప్తును కమిషనర్ ఆఫ్ పోలీస్ అవినాష్ మహంతి ఆదేశాలతో శంషాబాద్ డీసీపీ రాజేష్, అడిషనల్ డీసీపీ రామ్‌కుమార్, స్థానిక ఏసీపీ రంగస్వామి పర్యవేక్షణలో పట్టణ సీఐ విజయ్‌కుమార్, ఎస్‌ఐలు బల రాం, సిబ్బంది జాకీర్, కరుణాకర్, నరేందర్, రాజేష్, సాయిచంద్ర, రఫీ, రాఘవేందర్ సహకారంతో నిందితుడిని పట్టుకున్నట్లు తెలిపారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

వార్త

ఆదివారం 26 జనవరి 2025



# విజయ సాయిరెడ్డి రాజీనామా డ్రామా జగన్ కోసమే...

అనకాపల్లి, జనవరి 25, ప్రభాత వార్త



: విజయ సాయిరెడ్డి జగన్‌తో కలిసి రాజీనామా డ్రామాలు ఆడుతున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ వ్యాఖ్యానించారు. విజయ్ సాయి రెడ్డి రాజీనామా పై శనివారం నర్సీపట్నం తన నివాసంలో చింతకాయల విజయ్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పార్టీ భూస్థాపితం అవుతుందనే సంకేతం విజయ్ సాయి రెడ్డి రాజీనామేయేనని, భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజలు వైసీపీని వదిలిపెట్టే పరిస్థితి వస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రామతీర్థం ఘటన నుంచి అనేక అన్యాయాలు జరిగాయని ఆరోపించారు. చంద్రబాబును రామతీర్థానికి వెళ్లకుండా అడ్డుకున్నప్పటి సంఘటనను ప్రస్తావిస్తూ, అప్పటి దారుణాలకు బాధ్యులు తప్పించుకోలేరని స్పష్టం చేశారు. ఆశోక్ గజపతిరాజు ఆస్తులను కాజేయడం కోసం సింహాచలం దేవస్థానం చైర్మన్‌గా వేరే వ్యక్తిని నియమించారని ఆరోపించారు. శనివారాలు వస్తే ఏ ఇల్లు పగలగొడతారో, ఏ కంపెనీ నుంచి డబ్బులు డిమాండ్ చేస్తారో అనే భయాందోళనలు ప్రజల్లో పెరిగాయని అన్నారు. వైసీపీ హయాంలో దసపల్లా ఆస్తుల కబ్జా, వాల్తేర్ క్లబ్ సంఘటనలు విశాఖ ప్రజలు మరిచిపోలేరని, కోవిడ్ సమయంలో నలంద కిషోర్‌ను ఇబ్బంది పెట్టిన విషయం కేవలం ఉదాహరణ మాత్రమేనని అన్నారు. టీడీపీ నాయకులు కళా వెంకటరావు, ఆచ్చెన్నాయుడులను అన్యాయంగా అరెస్టు చేయించారని, పార్టీ నాయకులను టార్గెట్ చేశారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో టీడీపీ నాయకులపై అనేక కేసులు పెట్టించారని, కానీ తమ పార్టీ నాయకులు ధైర్యంగా ప్రతిఘటించారని చెప్పారు. వైసీపీ నాయకులు చేసిన ప్రతి అక్రమంపై విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## దేవన్ రెడ్డిని సన్మానించిన బొడ్డ గోవింద



వివరాలు 8లో..

# జగన్ వద్దన్నా.. రాజీనామా చేశా!

- నిజాయితీగా బతకాలనుకుంటున్నాను
- అబద్దాలు చెప్పలేకే రాజకీయాల నుంచి తప్పుకుంటున్నాను
- కాకినాడ పోర్టు కేసుతో నాకు సంబంధం లేదు
- రాజీనామా అనంతరం విజయసాయిరెడ్డి కామెంట్స్



విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త

ప్రస్తుత పరిస్థితుల్లో వైసీపీకి న్యాయం చేయలేక తన సీటు కూటమికి పోతుందని తెలిసినా రాజీనామా చేస్తున్నానని విజయసాయిరెడ్డి ప్రకటించారు. రాజ్యసభ చైర్మన్ కు రాజీనామా పత్రం ఇచ్చిన తర్వాత మీడియాతో మాట్లాడారు. రాజీనామాలకు వైసీపీకి న్యాయం చేయలేకపోతున్నందుకే రాజీనామా చేశానన్నారు. జగన్ కు చెప్పే రాజీనామా చేస్తున్నానని ఆయన వద్దన్నారని.. పార్టీ అండగా ఉంటుందని చెప్పారన్నారు. కానీ తాను మాత్రం రాజీనామా నిర్ణయం మారదని చెప్పానన్నారు. తాను నీతి, నిజాయితీగా బతకాలనుకుంటున్నానని, చెడ్డపేరు తెచ్చుకోవడం ఇష్టం విజయసాయిరెడ్డి చెప్పుకొచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో అబద్దాలు చెప్పకపోతే రాజకీయాలు చేయడం కష్టమని, అబద్దాలు చెప్పలేక రాజకీయాల నుంచి వైదొలుగుతున్నానన్నారు. బెంగళూరు, విజయవాడ, విశాఖల్లో ఒక్కో ఇల్లు ఉంది కానీ.. ఇంకేమీ లేదన్నారు. తన కుమార్తె, అల్లుడికి వేల కోట్లు ఉన్నాయని వారి ఆస్తులు తనకు ఆపాదిస్తే ఏమీ చేయలేనని చెప్పుకొచ్చారు. చంద్రబాబును రాజకీయంగా వ్యతిరేకించాను తప్ప.. వ్యక్తిగతంగా వైరం పెట్టుకోలేదని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. చెన్నైలో ఉన్నప్పటి నుంచి పవన్ కల్యాణ్ తో పరిచయం ఉందన్నారు. కేసుల మాఫీ కోసం రాజీనామా చేశానని అంటున్నానని.. ఎన్ని ఇబ్బందులు పెట్టినా జగన్ కేసుల్లో అప్రూవల్ గా మారలేదన్నారు. కూటమి ప్రభుత్వం చాలా కేసులు పెట్టిందని.. అయినా ధైర్యంగా ఎదుర్కొంటానన్నారు. పోర్టు కేసుతో తనకు సంబంధం లేదని సాయిరెడ్డి చెప్పుకొచ్చారు. వైసీపీలో తన ప్రాధాన్యాన్ని ఎవరూ తగ్గించలేరన్నారు. జగన్ కేసులో అప్రూవర్ గా మారాలని తనపై

తరువాయి 8లో..



## మావయ్యా బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు రావడం ఆనందదాయకం

తరువాయి 8లో..



## జాతీయ రహదారిపై నిఘా ఉంటుంది : డి.ఎస్.పి శ్రీనివాస్.. సర్కిల్ పరిశీలన.. సంతృప్తి..!

- వార్త 8లో..



## బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందుకున్న కలెక్టర్

- వార్త 8లో..

## బాలకృష్ణకి శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ అయ్యన్న

విశాఖపట్నం, జనవరి 25, ప్రభాత వార్త :



హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ హీరో నందమూరి బాలకృష్ణ కి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ భూషణ్ పురస్కారానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బాలకృష్ణ సినీ రంగంలో చేసిన అద్భుతమైన కృషి మాత్రమే కాకుండా, ప్రజాసేవలో చూపిన నిబద్ధత, సంక్షేమ కార్యక్రమాల పట్ల కనబరిచిన చొరవ ఈ అత్యున్నత

తరువాయి 8లో..



## జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు..

- వార్త 8లో..

## ఒలింపియాడ్‌లో సత్తా చాటిన విశ్వ విద్యాసంస్థల విద్యార్థులు

విశాఖపట్నం, జనవరి 25, ప్రభాత వార్త :



ప్రతిష్టాత్మకమైన జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఒలింపియాడ్ లో విశాఖలోని శ్రీ విశ్వ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని శ్రీ విశ్వ విద్యాసంస్థల యాజమాన్యం తెలిపారు. ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన నేషనల్ సైన్స్ ఒలింపియాడ్, ఇంటర్నేషనల్

తరువాయి 8లో..

## ఫుడ్ కోర్టులో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ

ఫుడ్ కోర్టు షాప్ ల నిర్వాహకులతో సమస్యలపై చర్చ
దందాలు, వసూళ్లు కు ఎవరైనా పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలని పలికిన ఎమ్మెల్యే



- వార్త 8లో..

## ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

### జాతీయ ఓటర్ల దినోత్సవం అవగాహన భారీ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి,జనవరి 25, ప్రభాత వార్త




జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించు కొని శనివారం అనకాపల్లి పట్టణం ఎన్టీఆర్ స్టేడియం నుండి గుండాల కూడలి వరకు తప్పిట గుళ్ళు, గిరిజన నృత్యం దింసా, కోలాటం తో సాగిన భారీ ర్యాలీ ని జిల్లా కలెక్టర్



విజయ క్రిష్ణన్ జెండా ఊపి ప్రారంభించారు. వీరితో పాటు జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, డి.ఆర్.ఓ. ఎట్క .సూర్యనారాయణ రావు, అనకాపల్లి ఆర్.డి.ఓ. షేక్ ఆయిషా, అనకాపల్లి తహసిల్దార్ బి విజయ కుమార్, యువ ఓటర్లు,

- మిగిలింది 8లో..



# నాట్య మయూరం

## అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న హోంమంత్రి అనిత కుమార్తె వంగలపూడి రేష్మిత

విశాఖపట్నం, జనవరి 25, ప్రభాత వార్త :

అద్భుతమైన నృత్య ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకుంది హోంమంత్రి వంగలపూడి అనిత కుమార్తె వంగలపూడి రేష్మితశ్రీ. కళాభారతి ఆడిటోరియంలో కూచిపూడి డాన్స్ & మ్యూజిక్ అకాడమీ 43వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హోంమంత్రి అనిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అద్భుతమైన

- మిగతా 8 లో..





## అభయ ఆంజనేయ స్వామి ఉత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన విజయ్

- వార్త 8లో..

# దేవన్ రెడ్డిని సన్మానించిన బొడ్డ గోవింద

**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాత వార్త :**
గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి ని 87 వ వార్డు అధ్యక్షులు బొడ్డ గోవింద్ ఘనంగా సన్మానించారు. వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్తగా నియమితులైయిన శుభసందర్భంగా దేవన్ రెడ్డిని కలసి బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గంలో దేవన్ రాకతో మళ్ళీ పూర్వ వైభవం వస్తుందని సంపూర్ణంగా తాను విశ్వసిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డ సన్యాసిరావు, ఎల్ఐసీ నాయుడు, చిత్రాడ రాజు, పిడిగురాళ్ళ రెడ్డి ,దుగ్గపు నరసింహమూర్తి, గెద్దాడ నాగరాజు, హరీష్ వర్మ, పిన్నింటి సంతోష్, ,ఆడారి శ్రీను, బొడ్డ వెంకటసూరి, మళ్ల సతీష్ , అప్పిని సన్యాసిరావు, పోలాకి శ్రీను ,రవి, బడగల వెంకటరావు శ్రావణ్, వాసు, వెంకట్రావు, వెంకి, ధనుంజయ, రాము, రాజు, కిరణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామి
# ఉత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన విజయ్

**నర్సీపట్నం, జనవరి 25, ప్రభాత వార్త :**
శ్రీ అభయాంజనేయ స్వామి వారి 26వ వార్షికోత్సవ తీర్థమహోత్సవాల పోస్టర్ ను టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆవిష్కరించారు. శివపురంలో ఈనెల 4 మంగళవారం నాడు జరుగనున్నట్లు ఆలయ కమిటీ ప్రకటించారు. ఈ సందర్భంగా తీర్థమహోత్సవాల కరపత్రాలు, పోస్టర్ లను శనివారం చింతకాయల విజయ్ ఆవిష్కరించారు. మంగళవారం ఉదయం 6 గంటల నుండి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకములు జరుగుతాయని, ఉదయం 10 గంటల నుండి కాలేపు వీరభద్రుడు ద్వారా హనుమాన్ చాలీసా వ్యాఖ్యానం నిర్వహించబడుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, వారి సతీమణి పద్మావతి హాజరవున్నట్లు తెలిపారు . అలాగే విజయ్ సతీమణి డాక్టర్ సువర్ణ, 25వ వార్డు కౌన్సిలర్ రాజేష్ సతీమణి దివ్య, 24వ వార్డు కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధుబాబు, పైల గోవిందు, 24వ వార్డు, 27వ వార్డు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొంటారు. సాయంత్రం 6 గంటల నుండి చిడతల భజనలు, చెట్టు భజనలు, కోలాటాలు నిర్వహించబడతాయని, రాత్రి 7 గంటల నుండి గాజువాక డైనమిక్ సూర్య వారి డాన్స్ బేబీ డాన్స్ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. విజయనగరం వారిచే కాంతార-2 వేషధారణ ప్రదర్శన నిర్వహించబడుతుందని తెలిపారు.

# బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందుకున్న కలెక్టర్

**పాడేరు,జనవరి25, ప్రభాతవార్త:**
జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ కు 2024 సంవత్సరానికి బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ చేతుల మీదుగా తీసుకున్నారు. శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలలో ఈ అవార్డును కలెక్టర్ తీసుకున్నారు. గత ఏడాది ఓటర్ల జాబితా తయారీలో, సమ్మరీ రివిజన్ లో విశేస కృషి చేసి ఓటర్ల జాబితా తయారీకి పలు సూచనలు, నూతన ఓటర్లను చేర్పించడం, అనర్హులను తొలగించడం, ఓటరు జాబితాలో అభ్యంతరాలను పరిష్కరించడం తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని ఆ అవార్డుకు కలెక్టర్ ఎంపికైన విషయం విదితమే. కలెక్టర్ తో పాటు జిల్లాలో మరో నలుగురు అధికారులు, సిబ్బంది కూడా బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డును విజయవాడలో తీసుకున్నారు. అందులో గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ఉప కలెక్టర్ వి.ఎస్. లోకేశ్వర్ రావు, ఎఇఆర్ఓ గా విధులు నిర్వర్తించిన రంపచోడవరం తహసిల్దార్ పి. రామకృష్ణ, పాడేరు పిఎస్ నంబర్ 153 బిఎల్ఓ వి. సౌందర్య, అరకు పిఎస్ నంబర్ 294 బిఎల్ఓ కె. సుదర్ రావు లు కూడా ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా అవార్డులు స్వీకరించారు.

## జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు..

**ఎలమంచిలి జనవరి 25 ప్రభాతవార్త:**
అచ్యుతాపురం మండలం వెదురువాడ గ్రామంలో మరిడిమాంబ అమ్మవారి మహోత్సవ సందర్భంగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే సుందర్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ యువకులు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, క్రీడల వల్ల వ్యాయామంతో పాటు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు క్రీడాకారులతో పాటు ఎమ్మెల్యే సుందర విజయకుమార్ క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు

# జాతీయ రహదారిపై నిఘా ఉంటుంది :
## డి.ఎస్.పి శ్రీనివాస్.. సర్కిల్ పరిశీలన.. సంతృప్తి..!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**
జాతీయ రహదారిపై నిరంతరం ప్రత్యేకంగా నిఘా ఉంటుందని నర్సీపట్నం డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. శనివారం సాయంత్రం నక్కపల్లి సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కార్యాలయంలో జరుగుతున్న స్టేషన్ మరమ్మతు పనులను పరిశీలించారు. సర్కిల్ కార్యాలయం ప్రజలకు మోడల్ స్టేషన్గ గా కనిపించేటట్లు తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం పలు నేరాలకు అనంతరం పలు నేరాలకు సంబంధించిన కేసులను పరిశీలించారు. ఈ మేరకు సీఐ కె. కుమారస్వామిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించిన మేరకు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తప్పించుకోవడానికి వీలు లేకుండా ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రధానంగా జాతీయ రహదారిపై నిత్యము వాహనాలను తనిఖీ చేస్తామని ఏ ఒక్కరు తప్పించుకోడానికి వీలు లేకుండా ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మంచి వాతావరణం నెలకొల్పే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆ వాతావరణాన్ని పాడు చేయాలని ఏ ఒక్కరు ప్రయత్నం చేసిన క్షమించేది లేదని హెచ్చరించారు. వాహనదారులు వేగవంతమైన ప్రయాణాన్ని మానుకోవాలని కోరారు. ఎస్సై సన్నీ బాబు ఉన్నారు.

# నాట్య మయూరం

**అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న హోంమంత్రి అనిత కుమార్తె వంగలపూడి రేష్మిత**



అభినయనంతో వేదికపై నృత్య ప్రదర్శన చేస్తున్న కుమార్తెను అనితి మురిసిపోయారు. ఆడిటోరియమంతా చప్పట్లతో హోరెత్తింది. కూచిపూడి డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ, విష్ణు కుమార్ రాజు, విఎంఆర్‌డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, స్థానిక నేతలు పాల్గొని నృత్య ప్రదర్శనలిచ్చిన వారిని అభినందించారు.

# ఫుడ్ కోర్టులో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ

**ఫుడ్ కోర్టు షాప్ ల నిర్వాహకులతో సమస్యలపై చర్చ**

**అద్దెలు వసూలుకు పాల్పడిన, ఒకరికే అధిక షాపులు కలిగి వున్న కఠిన చర్యలు**

**దందాలు, వసూళ్లు కు ఎవరైనా పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలని పలికిన ఎమ్మెల్యే**

**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాత వార్త :**
దక్షిణ నియోజవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఫుడ్ కోర్టు లో ఆకస్మిక పర్యటన చేపట్టారు. ఫుడ్ కోర్టు లో వున్న నిర్వాహకులతో స్వయంగా వెళ్లి వారి సమస్యలు పై ఆరా తీశారు. ఫుడ్ కోర్టు లో ఎవరైనా అద్దెలు వసూలుకు పాల్పడిన, ఒకరికే అధిక షాపులు కలిగి వున్న కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నాణ్యత , నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి అని అన్నారు. దందాలు, వసూళ్లు కు ఎవరైనా పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కష్టపడి బ్రతికే చిరు వ్యాపారులు పట్ల దురుసుగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని మరొక్కసారి హెచ్చరించారు. ఎమ్మెల్యే పేరు చెప్పి ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని , తాను ఎల్లపుడు పేదల పక్షపాతిని అని గుర్తుచేశారు. ఏమైనా ఇబ్బందులు వుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం స్థానిక నిర్వాహకులు, కూటమి శ్రేణులతో ఆహార పదార్థాలు రుచి చూశారు.

## ఇసుకులపాలెం గ్రామంలో ఘనంగా భారత రాజ్యాంగ సంవిధాన్.

**పద్మనాభం, జనవరి ,25, ప్రభాతవార్త:**



మండలంలో ఇసుకలపాలెం గ్రామంలో బి.జె.పి.యువమోర్చ అధ్యక్షుడు హంస మహేష ఆధ్వర్యంలో శనివారం గ్రామస్థులు భారత రాజ్యాంగ సంవిధాన్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ కరపత్రంకు, భారతమాత, అంబేద్కర్ చిత్రపటాలను ఏర్పాటు చేసి పూజించారు. అనంతరం భారత రాజ్యాంగం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్.బంగారునాయుడు, మహిళలు పాల్గొన్నారు

## ఓటు హక్కు
# వజ్రాయుధం లాంటిది

(మొదటి పేజీ నుంచి
పెద్ద ఎత్తున సంయుక్త పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఎస్ ఆర్.శంకరణ్ సమావేశ మందిరం లో ముఖ్య అతిథి డి.ఎస్.ఎన్.ఎల్. యూనివర్సిటీ ఉప కులపతి సూర్య ప్రకాష్ రావు, జాయింట్ కలెక్టర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి "జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశం లో జిల్లా అధికారులు, యువ ఓటర్లు సీనియర్ సిటిజన్లు, పి డబ్ల్యూ డి ఓటర్లు, విద్యార్థులు, సిబ్బందితో డి ఆర్ ఓ వై. సత్యనారాయణ రావు ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఓటు హక్కు కు ఉన్న విలువ ను ఓటర్లు తెలుసుకొని వారి అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు ప్రాధాన్యత గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన అవసరం ఉందని, ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఓటుహక్కుపై అవగాహన కల్పించాలని, ఓటు హక్కు ద్వారా సమర్థ వంతమైన పాలనను ఏర్పాటు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఓటరు నమోదు కార్యక్రమం ప్రతి సంవత్సరం జనవరి 1, ఏప్రిల్, 1, జూలై, 1, అక్టోబరు 1న జరుగుతుందని చెప్పారు. ఓటరు నమోదు కార్యక్రమం బి.ఎల్.ఓ.ల ద్వారా కానీ సంబంధిత తహశీల్దారు కార్యాలయం లో గానీ, స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు ద్వారా గానీ, డైరెక్ట్ గా వెబ్ సైట్ లో గానీ ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా గానీ, కలెక్టరేట్ లో ఉన్న 1950 కాల్ సెంటర్ ద్వారా గానీ ఫారం-6ఎ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి మాట్లాడుతూ గతంలో మండల స్థాయి అధికారులు ఓటు హక్కులు నమోదు చేసే వారని, ప్రస్తుతం టెక్నాలజీ పెరిగి సెల్ ఫోన్లో, ఆన్లైన్లో, మండల తాసిల్దార్ కార్యాలయాల్లో ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని తెలిపారు. నిజమైన ఓటు వేసి, మంచి నాయకులను ఎన్నుకోవాలని ఆమె తెలిపారు. ముఖ్య అతిథి డి.ఎస్.ఎన్.ఎల్.యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్యులు సూర్య ప్రకాష్ రావు మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియ జేసేందుకు పౌరుల బాధ్యతలను గుర్తు చేసి వారిలో స్ఫూర్తిని నింపేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామనీ అన్నారు. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ కళాశాలల్లో, పాఠశాలల్లో నిర్వహించి న వ్యాసరచన, వక్తృత్వ, రంగవల్లుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు జ్ఞాపికలు, ప్రశంస పత్రాలు కలెక్టర్ అందజేశారు. అనంతరం పి.డబ్ల్యూ.డి, ఓటర్లును, సీనియర్ సిటిజన్ ఓటర్లను, కలెక్టర్ సన్మానించారు. యువ ఓటర్లకు ఎపిక్ కార్డులను అందజేశారు. సెల్ఫీ పాయింట్ వద్ద జాయింట్ కలెక్టర్ ఆర్డీవో తో కలిసి ఫోటో దిగారు.

## ఒలింపియాడ్‌లో సత్తా చాటిన
# విశ్వ విద్యాసంస్థల విద్యార్థులు

(మొదటి పేజీ నుంచి
"మ్యాథ్స్ ఒలింపియాడ్ లో శ్రీ విశ్వకు చెందిన విద్యార్థులు సెకండ్ లెవెల్ కు ఎంపిక అయ్యారని వెల్లడించారు. ఐఎంఓ సెకండ్ లెవెల్ కు 3వ తరగతి నుంచి బి. సహస్రసిరి 4వ తరగతి నుంచి బి .కార్తికేయ, రియాన్ శాహూ 5వ తరగతి నుంచి శ్యావాస్యా, కె. రేణుక, వి. కుశాల్ సుహాస్ 6వ తరగతి నుంచి ఏ. నిహాల్, 7వ తరగతి నుంచి కె .తనూజసాయి 8వ తరగతి నుంచి వీ. జశ్విక ఎంపిక అయ్యారని తెలిపారు. అదేవిధంగా ఎన్ఎస్ వో లో 3వ తరగతి నుంచి బి. సహస్రసిరి 5వ తరగతి నుంచి వి. కుషాల్ సుహాస్ 6వ తరగతి నుంచి ఏ. నిహాల్ 7వ తరగతి నుంచి పి .అనిష్ 8వ తరగతి నుంచి కే. తన్మయిశ్రీ ఎంపికయ్యారని శ్రీ విశ్వ విద్యాసంస్థల యాజమాన్యం వివరించారు.

# జగన్ వద్దన్నా.. రాజీనామా చేశా!

(మొదటి పేజీ నుంచి
ఒత్తిడి వచ్చిందని విజయసాయిరెడ్డి వెల్లడించారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తనపై కేసు నమోదు చేశారని చెప్పారు. లుకౌట్ నోటీసులు కూడా జారీ చేశారని వివరించారు. తన రాజీనామాతో కూటమికే లాభమని ఆయన చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కాకినాడ పోర్టు అంశంలో తనపై కేసు నమోదు చేశారని చెప్పారు. తనపై లుకౌట్ నోటీసులు జారీ చేశారని తెలిపారు. కేవీ రావుతో తనకు సంబంధాలు లేవని సాయి రెడ్డి స్పష్టం చేశారు. విక్రాంత్ రెడ్డిని కేవీ రావు వద్దకు తాను పంపించలేదని అన్నారు. సీఐడీ తనను విచారణకు పిలవలేదని తెలిపారు. రాజకీయాల నుంచి తప్పుకుంటే తాను బలహీనుడిగా మారుతానని... అలాంటప్పుడు రాజీనామా చేస్తే తనను కేసుల నుంచి ఎందుకు తప్పిస్తారని ప్రశ్నించారు. న్యూస్ ఛానల్ పెట్టే అంశంపై పునరాలోచన చేస్తానని చెప్పారు. బెంగళూరు, విజయవాడలో ఒక్కొక్క ఇల్లు, వైజాగ్ లో ఒక అపార్ట్ మెంట్... ఇవే తన ఆస్తులని తెలిపారు. బీజేపీ ఎంపీ పదవి గురించి కానీ, గవర్నర్ పదవి గురించి కానీ తనకు ఎవరి నుంచి ఎలాంటి హామీలు లేవని చెప్పారు. కాగా జగన్ మోహన్ రెడ్డి అత్యంత ప్రజాధరణ కలిగిన నాయకుడని, తనలాంటి లాంటి వాళ్ళు 1000 మంది పార్టీ మారిన..ఆయనకి ప్రజాదరణ తగదని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తూ రాజీనామా పత్రాన్ని రాజ్యసభ చైర్మన్ కు అందజేయగా దానిని ఆమోదించారు. విజయసాయి రాజీనామాతో రాజ్యసభలో ఒక స్థానం ఖాళీ అయినట్టు రాజ్యసభ బులెటిన్ విడుదల చేసింది. విజయసాయిరెడ్డి రాజీనామా వ్యవహారం ఇలా ఉండగా, వైఎస్ వివేకా ఘటనపై కూడా ఆయన స్పందిస్తూ మరికొన్ని సంచలన ప్రకటనలు చేశారు. వివేకానందరెడ్డి చనిపోయినట్టు తెలిసి షాక్అయ్యానని, వెంటనే అవినాష్‌రెడ్డికి ఫోన్ చేసి వివరాలు అడగగా, అవినాష్ మరో వ్యక్తికి ఫోన్ ఇచ్చారని, ఆ వ్యక్తి గుండెపోటుతో వివేకా చనిపోయినట్టు తనకు చెప్పారని సాయి రెడ్డి వెల్లడించారు. ఫోన్‌లో వచ్చిన సమాచారమే మీడియాకు చెప్పానని ఆయన స్పష్టం చేశారు.

## మావయ్యా బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు రావడం
# ఆనందదాయకం


**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాత వార్త :**
మామయ్య, నందమూరి బాలకృష్ణకి పద్మభూషణ్ అవార్డు లభించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఎంపీ భరత్ అన్నారు. స్వర్ణోత్సవాన్ని ఇటీవల జరుపుకున్న బాలకృష్ణ, తెలుగు సినిమా ఎదుగుదలకు ఎంతో అంకితభావంతో సేవ చేశారు. విభిన్న పాత్రలతో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న ఆయన, ఎన్నో సంవత్సరాలుగా సమాజ సేవలో ఎనలేని కృషి చేస్తున్నారు.. రాబోయే రోజుల్లో ఆయన మరిన్ని శిఖరాలను అధిరోహించి, ఇంకా ఎన్నో గౌరవాలు అందుకోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను...

# బాలకృష్ణకి శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ అయ్యన

సత్కారం ఒక గొప్ప గుర్తింపుగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలుగు సినీ రంగంలో బాలకృష్ణ కృషి అపారమైనదని, ఆయన నటనకు ఉన్న విశిష్టత తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తుందని అయ్యన్నపాత్రుడు అభిప్రాయపడ్డారు. ఆయనకు ఈ గౌరవం దక్కడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణం మాత్రమే కాకుండా, భారతీయ కళా ప్రపంచంలో తెలుగు ప్రజల ప్రతిభకు మళ్ళీ మరొకసారి గౌరవనీయమైన గుర్తింపుగా నిలుస్తుందన్నారు.ఈ పురస్కారం బాలకృష్ణ భవిష్యత్తుకు మరింత ప్రేరణ కలిగిస్తుందని, ఆయన మరిన్ని గొప్ప విజయాలు సాధించి, ప్రజల మనసులో చిరస్థాయిగా నిలవాలని స్పీకర్ ఆకాంక్షించారు. అలాగే, బాలకృష్ణ ప్రజాసేవలో కొనసాగిస్తూ, తెలుగు సినీ రంగానికి మరిన్ని సేవలందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కల్లు గీత కులాల వారికి లాటరీ ద్వారా మద్యం దుకాణాల ఎంపిక
## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి, జనవరి 24, ప్రభాత వార్త**



జిల్లాలో కల్లు గీత కులాల వారికి లాటరీ ప్రక్రియ ద్వార 15 మద్యం దుకాణాలు ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరింటిడెంట్ వి. సుదీర్, జిల్లా కల్లు గీత ఉప కులాల నాయకులైన శెట్టి బలిజ కులానికి చెందిన పిల్లి రాంబాబు, పాలిక వెంకన్న. యాత కులానికి చెందిన గుత్తుర్తి పాండురంగ, దుంగ అప్పలరాజు సమక్షంలో లాటరి ప్రక్రియ ద్వారా ఆయా యాత ఉప కులాలకు ఆయా మద్యం దుకాణలను లాటరి ప్రక్రియ ద్వార ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా తొలుత జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ లాటరీ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024-2026 సంవత్సరం కు సంబంధించి మద్యం షాపులకు గీత కులాల ఎంపికకు లాటరీ ద్వారా పారదర్శక కేటాయింపు ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. అనకాపల్లి జిల్లాకు సంబంధించి శెట్టిబలిజ, యాత, గౌడ్ మరియు గౌడ అనే 04 కల్లు గీత ఉప కులాలను గుర్తించి శెట్టిబలిజ వారికీ -9, యాత వారికీ-4, గౌడ వారికీ-1, గౌడ్ వారికీ -1, జిల్లాలో మొత్తంగా 15 మద్యం దుకాణాలు ఎంపిక చేయడం జరిగిందన్నారు లాటరీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే జిల్లా ప్రోబిహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి గజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, దుకాణాలకు ( ఆన్లైన్/ ఆఫ్లైన్ /హైబ్రిడ్ మోడ్) ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తుల నమోదు మరియు సమర్పణ ఉంటుందని అన్నారు. ఫిబ్రవరి 6వ తేదీన దరఖాస్తుల పరిశీలన లాటరీ కి సంబంధించిన సన్నాహాలు జరుగుతాయన్నారు. ఫిబ్రవరి 7వ తేదీన జిల్లా కలెక్టర్ సమక్షంలో లాటరీ ప్రక్రియ ద్వారా షాపుల కేటాయింపు జరుగుతుందని ఎంపికైన దరఖాస్తుదారులకు సమాచారం అందజేయడం జరుగుతుందన్నారు. మండలాల వారీగా కేటాయించిన మద్యం దుకాణాలు వివరాలు తెలిపారు. శెట్టిబలిజ కులాల వారికి -అనకాపల్లి రూరల్, నక్కపల్లి, నాతవరం, చీడికాడ, వి మాడుగుల, మునగపాక , కశింకోట, రాంబిల్లి, బుచ్చయ్యపేట, యాత కులాల వారికి -రోలుగుంట, పాయకరావుపేట, దేవరాపల్లి, రావికమతం, గౌడ కులాల వారికి మాకవరపాలెం, యలమంచిలి

## ప్రభుత్వ సిబ్బంది, సి ఓ లు , ఆర్పీలతో ఎమ్మెల్యే వంశీకృష్ణ భేటీ



**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాత వార్త :**
దక్షిణ నియోజకవర్గ పరిధిలో గల ప్రభుత్వ సిబ్బంది, సి ఓ లు , ఆర్పీలతో జరిగిన ముఖ్య సమావేశంలో పాల్గొన్న దక్షిణ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జి శ్రీ సీతం రాజు సుధాకర్ గారు, బిజెపి ఇన్చార్జి శంకర్రావు గారు, జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి గారు, కార్పొరేటర్లు, కూటమి నియోజకవర్గ వార్డ్ అధ్యక్షులుఈరోజు దక్షిణ నియోజకవర్గ పరిధిలో గల ప్రభుత్వ సిబ్బంది, సి ఓ లు , ఆర్పీలతో జరిగిన ముఖ్య సమావేశంలో దక్షిణ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. సంక్షేమ కార్యక్రమాల పట్ల అవగాహనను కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అర్హులైన లబ్ధిదారులకు చేరువయ్యే విధంగా చూడాలని తెలిపారు . ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరియు ప్రభుత్వ పథకాలు అమలు లో స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాలు నిర్వహణ పట్ల , అధికారులకు ప్రజాప్రతినిధులకు వారధిగా ఉండాలని , రాజకీయాలు దూరంగా వుండాలని అన్నారు. అర్హులను గుర్తించి, పథకాలు ప్రజలకు చేరువయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత సిబ్బందికి ఉందని తెలిపారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు గారు, ఏపీ డి పద్మావతి గారు , ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ శ్రీమతి వసంతలక్ష్మి జీకే గారు కార్పొరేటర్లు నారాయణరావు గారు, సాదిక్ గారు ,కందుల నాగరాజు గారు , శ్రీమతి అప్పల రత్నం గారు ,నరసింహ చారి గారు, స్టేట్ డైరెక్టర్ రూప, వివిధ వార్డుల అధ్యక్షులు, కూటమి నేతలు పాల్గొన్నారు....

# బాలికల సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం

**బాలికలను రక్షించే బాధ్యత మాపై ఉంది - ఎవరో గుర్తు చేయాల్సిన అవసరం లేదు**

**విశాఖ జువైనల్ ను సందర్శించిన హోంమంత్రి అనిత**

**ఆరిలోవ , జనవరి 25, ప్రభాతవార్త**



బాలికల సంరక్షణే ప్రభుత్వ ధ్యేయమని, బాలికలను రక్షించే బాధ్యత మాపై ఉందని, ఎవరో మాకు గుర్తు చేయవలసిన అవసరం లేదని రాష్ట్ర హోంశాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం విశాఖ చినగదిలి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న జువైనల్ హోం ను మంత్రి సందర్శించి బాలికలతో మాట్లాడి హోమ్ పనితీరు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ మూడు రోజులు క్రితం ఈ జువైనల్ హోమ్ లో ఐదుగురు బాలికలు వారి వారి ఇళ్లలకు పంపాలని నిరసనలు వ్యక్తం చేశారన్నారు. అయితే ఈ విషయం తెలిసినప్పటికీ తాను విజయవాడలో ఉన్నానని వెంటనే జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ తో మాట్లాడి సమస్య పరిష్కారానికి ప్రయత్నించవలసిందిగా సూచించానని తెలిపారు. ఈ అంశంపై చైల్డ్ వెల్ఫేర్ కమిటీ పరిధిలో ఉండటం వలన తక్షణమే అమలు జరపడానికి వీలు పడలేదని తెలిపారు. అయితే చైల్డ్ వెల్ఫేర్ కమిటీ నిర్ణయం మేరకు నలుగురిని వారి స్వస్థలానికి పంపామని మరో బాలిక విషయం కోర్టు పరిధిలో ఉండడం వలన వెంటనే పంపించలేకపోతున్నాము అన్నారు. తల్లిదండ్రులకు , ప్రేమకు, దూరమైన బాలికలపై అదేవిధంగా సొసైటీలో చిన్న తనం లోనే లైంగిక దాడికి లోనై ప్రభుత్వ పర్యవేక్షణలో ఉన్న బాలికల పై రాజకీయం చేయడం అనేది వైసీపీ నేతలకు మంచి పద్ధతి కాదని తెలిపారు. ప్రభుత్వం పరంగా మేము తీసుకోవలసిన అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, త్వరలో హైకోర్టు నుండి కూడా జడ్జి వచ్చి సందర్శించనున్నారని తెలిపారు. జువైనల్ హోమ్ లో ఉన్న బాలికలను రక్షించే బాధ్యత ప్రభుత్వానిదని, ఎవరో గుర్తు చేయాల్సిన అవసరం లేదని మా బాధ్యత మాకు తెలుసు అని తెలిపారు. చిన్నారులపై రాజకీయాలు వద్దు వీలైతే సాయం చేయండి.. సపోర్ట్ గా నిలబడండి అని తెలిపారు.

## ఎగుమతులు దిగుమతులు కేంద్రం లో శిక్షణ

**ఆనందపురం జనవరి 25, ప్రభాతవార్త**



మండలంలోని గంభీరం లో ఉన్న సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు, దిగుమతుల కేంద్రంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. మైక్రోబయాలజీ, కెమికల్ టెస్టింగ్, జీవోఐ నోటిఫికేషన్, ఇంపోర్టింగ్ కంట్రీస్ వంటి అంశాలపై ఈ నెల 21 నుంచి శనివారం వరకూ విశాఖపట్నం, కాకినాడ, భీమవరం ప్రాంతాలకు చెందిన సముద్ర ఉత్పత్తుల సాంకేతిక నిపుణులకు శిక్షణను అందించారు. విజయవంతంగా పూర్తయిన తరువాత శిక్షణలో పాల్గొన్న వారికి డిప్యూటీ డైరెక్టర్ ఇంచార్జ్ జయపాలన్.జి, అసిస్టెంట్ డైరెక్టర్ ఇన్ ఛార్జ్, సుధాంసు శేఖర్ దాస్, ఇతర అధికారులు శిక్షణ ధ్రువ పత్రాలను అందజేశారు.

## పరిశ్రమలకు ఉత్తమ భద్రత ప్రమాణాల చర్యలతోనే రక్షణ

**గాజువాక,జనవరి 25,ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విశాఖపట్నం ఫ్యాక్టరీల శాఖ, విశాఖపట్నం కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ యూనిట్ సంయుక్తంగా తమ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ భవనం లో శనివారం ఇండస్ట్రీ బెస్ట్ సేఫ్టీ ప్రాక్టీసెస్‌పై సభ సమావేశం విజయవంతంగా నిర్వహించారు. ఫ్యాక్టరీస్ జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ రెడ్డి, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ వి సురేష్ ల అధ్యక్షతన, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ హోస్ట్ చేసిన ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రముఖులు, భద్రతా నిపుణులు పాల్గొని ఫ్యాక్టరిస్‌లో భద్రతా చర్యలను ప్రోత్సహించే విషయాలపై చర్చించారు. ఉత్తమ భద్రతా పద్ధతుల ఫ్యాక్టరీల శాఖ భాగస్వామ్యం, పరిశ్రమ అధికారులు వినూత్న భద్రతా కార్యక్రమాలు, విజయవంతమైన కేస్ స్టడీస్ అందించారు.అభివృద్ధి చెందుతున్న భద్రతా సవాళ్లపై చర్చ,సమకాలీన భద్రతా సవాళ్లపై ఫలవంతమైన చర్చజరిగింది. రెగ్యులేటరీ అప్‌డేట్‌లు మార్గదర్శకాలు,ఫ్యాక్టరీల శాఖ అధికారులు తాజా నియంత్రణ అప్‌డేట్‌లు భద్రతా మార్గదర్శకాలపై వివరణలు అందించి సందేహాలను నివృత్తి చేసారు.కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ యజమాన్యం ఈ కార్యక్రమానికి కావలసిన సౌరకార్యాలని సమకూర్చి, ఫ్యాక్టరీల శాఖకు తమ పూర్తి సహాయాన్నిఅందించింది.కర్మాగారాల శాఖ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ భాగస్వామ్య పరిశ్రమలన్నింటికీ చురుకైన ప్రమేయం మద్దతు తెలిపినందుకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లాలోని ఎం ఎ హె చ్ -ఎ కేటగిరీ పరిశ్రమల ప్రతినిధులతో పాటు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రతినిధులు వైస్ ప్రెసిడెంట్, యూనిట్ హెడ్,ఎం జ్ఞానసుందరం, ఎవీపీ %-% కార్పొరేట్ (ఇ హెచ్ ఎస్ ) ఎం శ్రీనివాస రాజు, హెడ్ - ఇ హెచ్ ఎస్, డి నాగరాజు, హెడ్ (హెచ్ ఆర్) ఆర్ శ్రీనివాసరావు తధితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతా నియమాలపై ప్రతి విద్యార్థీ
# అవగాహన పెంచుకోవాలి

**మాధవధార:జనవరి 25 ప్రభాత వార్త :**



విద్యార్థి దశ నుంచే రహదారి భద్రత నియమాలపై ప్రతి విద్యార్థి అవగహన పెంచుకోవడం ద్వారా ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించ వచ్చునని సీనియర్ బుచ్చి రాజు అన్నారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగముగా విశాఖలో గల ఆదిత్య బిజీనెస్ స్కూల్ లో విద్యార్థులకు,యాజమాన్య సిబ్బందికి రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమము నిర్వహించారు.రహదారి ప్రమాదానికి గురైన బాధితుడికి ప్రథమ చికిత్స చేసి తక్షణ సహాయాన్ని అందించే విధానాన్ని వివరించారు. ఏవిధముగా వాహనాలను నడిపితే సురక్షిత ప్రయాణము చేయవచ్చునో తెలియచేసారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనము నడపడం నేరమే కాకుండా,రహదారి నియమ నిభంధనలు పాటించకపోవడం వాహన చోదకులతో పాటూ ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదమన్నారు.. రాష్ డ్రైవింగ్,ట్రిపుల్ డ్రైవింగ్ చేయరాదని, మద్యపానం చేసి వాహనాలు నడపరాదని అలాగే 18 యేళ్లు నిండిన ప్రతి విద్యార్థి డ్రైవింగ్ లైసెన్స్ ను తప్పక పొందాలని, లైసెన్స్ ఆన్ లైన్ ద్వారా లైసెన్స్ పొందే ప్రక్రియను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమములో కళాశాల యజమాన్యము మరియు సిబ్బంది ఉన్నారు.

## చెరువు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు

అనకాపల్లి, జనవరి 25, ప్రభాతవార్త



మునగపాక మండలం నాగవరం గ్రామంలో నీటీ వనరుల పునరుద్ధరణ పథకం కింద సుమారు రూ.23 లక్షలతో ఉర చెరువు అభివృద్ధి పనులను యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఏషియన్ పెయింట్స్ అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎస్ఆర్ నిధుల నుండి మునగపాక మండలంలో పలు గ్రామాల్లో త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా. మన నియోజకవర్గ అభివృద్ధిలో వెనుకబడిందని, భవిష్యత్తులో ఈ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరచాలని ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నానని అన్నారు. ఏషియన్ పెయింట్స్ ప్రతినిధులు, ఎంపీపీ మల్ల జయలక్ష్మి. మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, దాడి ముసలి నాయుడు, బిజెపి పార్టీ అధ్యక్షులు మల్ల కాళేశ్వరరావు, నాగవరం కూటమి నాయకులు దేవేశ్వరరావు, మెగా సత్యం, పాలపిని రాము, పాలిపిని అప్పారావు, చెప్పా శ్రీను, ఎంపీటీసీ శ్రీను, పాలిపిని చిన్న, నాగేశ్వరరావు, కొరపాటి రాజశేఖర్, పొలమరశెట్టి మురళి, సరగడం యోగి నాగేశ్వరరావు, యల్లపు శ్రావణ్ కుమార్, మల్ల నర్సింగరావు, ఎల్లేటి మాధవ, కొయ్య రమణ, సారిపల్లి ప్రసాద్, పెంటకోట గణేష్, కర్రీ ఉస్టేల్ నాయుడు, కాయల శ్రీను, ఎర్ర రాము, మొల్లి వెంక నాయుడు, మొల్లి అప్పలరాజు, బొడ్డేడ వెంకటరమణ, సుందరపు ధనలక్ష్మి, కొయ్య శేషు, దొడ్డి భాస్కరరావు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద స్వచ్ఛ దివాస్

నక్కపల్లి, జనవరి 25, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ దివాస్ స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాన్ని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో ఈవో పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు పరివేక్షణలో నక్కపల్లి పంచాయతీ కార్యదర్శి మూర్తి సారధ్యంలో నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణము చుట్టూ ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో పేరుకుపోయిన చెత్తను మండల స్థాయి అధికారులు స్వచ్ఛందంగా పాల్గొని శుభ్రం చేశారు ఆ ప్రాంతమంతా క్లోరినేషన్ చేశారు. ఈ సందర్భంగా ఈ ప్రత్యేక కార్యక్రమానికి హాజరైన డివిజనల్ పంచాయతీ అధికారి ఎస్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆశించిన మేరకు ప్రతి గ్రామం స్వచ్ఛ దివాస్– స్వచ్ఛ్ ఆంధ్ర గా ఉండేటట్లు కృషి చేయాలని మన గ్రామాన్ని మనం శుభ్రం చేసుకుందాం అనే విధంగా ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో కార్యదర్శులు పివిపి రాజశేఖర్ శానిటేషన్ సిబ్బంది ఉన్నారు.

## పల్లెలను పచ్చగా తీర్చిదిద్దుదాం: డిఎల్ పిఓ మూర్తి

నక్కపల్లి, జనవరి 25, ప్రభాతవార్త



మండలంలోని ప్రతి గ్రామం ఆరోగ్యవంతంగా కనిపించాలంటే ముందుగా ఆ గ్రామమంతా చెత్తాచెదారం లేకుండా మురికి కాలువలు నిల్వ ఉండకుండా చూసుకోవాలని దీనిపై ప్రతి కార్యదర్శి దృష్టి పెట్టాలని నర్సీపట్నం డివిజనల్ పంచాయతీ అధికారి ఎస్ఎస్ఎన్ మూర్తి సూచించారు. శనివారం నక్కపల్లి సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యదర్శి మూర్తి గ్రామ పారిశుధ్యం నిర్మూలన విషయంలో స్పందిస్తున్న తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు జవాబుదారీతనంగా ప్రతి ఒక్కరు పని చేసినప్పుడు ఆ గ్రామం అభివృద్ధి చెందుతుందని చేసే పని కూడా స్వచ్ఛందంగా చేయాలని అన్నారు. సచివాలయాల నిర్వహణ విషయంలో ప్రతి ఒక్కరూ నిబంధనలతో కలిసి పని చేయాలో అనేది సచివాలయ సిబ్బందికి సూచించారు. ప్రతిరోజు కార్యదర్శి గ్రామానికి సంబంధించిన పారిశుధ్యమే కాకుండా అభివృద్ధి విషయంలో దృష్టి పెట్టాలని ఇంటి పన్నులు వసూళ్లు నూటికి నూరు శాతం పూర్తి చేయాలని అన్నారు. వానవి వచ్చేనాటికి మంచినీటి కొరత లేకుండా ఎప్పటినుంచి చూసుకోవాలని వాటర్ ట్యాంకులు క్లోరినేషన్ చేయాలని అన్నారు జిల్లా కలెక్టర్ డిపిఒ ఆదేశాల మేరకు ప్రజలకు ప్రతి పంచాయతీ కార్యదర్శి అందుబాటులో ఉండాలని అన్నారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఇన్చార్జ్ ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు, కార్యదర్శి పివిపి రాజశేఖర్ ఉన్నారు.

## అగ్ని బాధితులకు సహాయం

నక్కపల్లి, జనవరి 25, ప్రభాతవార్త



మండలంలోని గొడిచెర్ల గ్రామంలో కొండ్ర రాజు పూరిల్లు అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన సందర్భంగా సర్వం కోల్పోయిన కుటుంబానికి స్పందించిన జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గెడ్డం బుజ్జి శనివారం పరామర్శించారు అనంతరం నిత్యావసర సరుకులు, నగదు అందజేసి ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెలగా సుధాకర్ మండల ఉపాధ్యక్షులు నల్లల రత్నాజి, తెలుగుదేశం మండల ఉపాధ్యక్షులు వైబోయిన రమణ టీడీపీ, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలన్నీ పరిశీలించి పరిష్కరిస్తాం: జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,జనవరి25,ప్రభాతవార్త



ప్రజలకు న్యాయం జరిగే విధంగా గిరిజన ప్రాంత సమస్యలు పరిష్కారంకు దశలవారీగా కృషి చేస్తానని జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ హామీ ఇచ్చారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు లో గల కిడారి క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ చైర్మన్ శ్రావణ్ కుమార్ నిర్వహించారు. ఈ దర్బారుకు వివిధ ప్రాంతాల నుంచి గిరిజనులు హాజరై సమస్యలతో కూడిన వినతిపత్రాలను చైర్మన్కు అందజేశారు. దీంతో క్యాంప్ కార్యాలయం ప్రాంగణం అంతా వినతులు ఇవ్వడానికి వచ్చిన అర్జీదారులతో కిక్కిరిసిపోయింది. వివిధ సమస్యలపై 73 వినతులను చైర్మన్ స్వీకరించి వాని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని చైర్మన్ శ్రావణ్ కుమార్ హామీ ఇచ్చారు. ముఖ్యంగా పాడేరు పట్టణం గడ్డికొంని కి చెందిన చెట్టి ముత్యాలమ్మ వితంతు పింఛను ఇప్పించాలని, గుడివాడ గ్రామానికి చెందిన సింహాచలం సాగుబడి భూమి పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించాలని, అదే విధంగా పలు మండలాల నుండి ఎన్టీఆర్ హౌసింగ్ బిల్లులు, కొత్తగా గృహాలు మంజూరు చేయించాలని వినతులు శ్రావణ్ కుమార్ అందజేశారు. బురదమామిడి,అలమగుండం, లబ్బరి, పెదలయలు, కప్పాడ తదితర గ్రామాల నుంచి మంచినీటి మరియు సిసి రోడ్లు బీటీ రోడ్లు మంజూరు చేయాలని కోరుతూ పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు జిసిసి చైర్మన్ శ్రావణ్ కోరారు.పలువురు ఇచ్చిన సమస్యలు...వినతులు స్వీకరిస్తూ వాటికి చైర్మన్ స్పందిస్తూ సంబంధిత (హౌసింగ్ ఎ ఇ, గిరిజన సంక్షేమ శాఖ ఈఈడీఇ, ఎంపీడీఓ ట్రైహదితర శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి వారి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిసిసి చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశించారు. ఈ ప్రజాదర్బార్లో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారేల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, సర్పంచ్ శశిభూషన్,మన్మదరావు, నారంజి ప్రసాద్, లైకోన్, సాయిరాం, మండ్యగురు స్వామి, కూడా భూషణం,రాంబాబు,త్రినాద్, సూర్యకాంతం, మహేశ్వరీ, కామేష్, తిరుపతి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన : జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ

పాడేరు, జనవరి 25, ప్రభాతవార్త



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యత విలువలపై పౌరులకు అవగాహన ఉండాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ అన్నారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటు హక్కుపై అవగాహనా ర్యాలీని పాడేరులో శనివారం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద మానవ హారం చేసారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు ఓటురుగా నమోదు చేసుకోవాలని సూచించారు. గత ఎన్నికలలో 70 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు. ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్ మాట్లాడుతూ ప్రజా స్వామ్యానికి పునాది ఓటు హక్కని చెప్పారు. 15 సంత్సరాల కృషికి ఫలితం 2024 ఎన్నికలలో ఓటు వినియోగం కనపడిందన్నారు. 20 వేల మంది పివిటిజిలను ఓటర్లుగా నమోదు చేయడం జరిగిందన్నారు. మారుమూల గ్రామాలైన గిన్నెలకోట, ఇంజరి, జామిగుడ గ్రామాలలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని చెప్పారు. ఎక్కువ మందిని ఓటరుగా నమోదు చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. ప్రతీ సంవతం వచ్చే సంక్రాంతిలాగా జాతీయ ఓటరు దినోత్సవాన్ని ప్రతీ సంవత్సరాన్ని జరుపుకుంటున్నామన్నారు. మృతి చెందిన ఓటర్లను ఓటరు జాబితా నుండి తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డి. ఆర్. ఓ. కె.పద్మలత, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, డిగ్రీ కళాశాల లెక్చరర్ గౌరీ శంకర్,పాడేరు తాహశీల్దార్ వంజంగి త్రినాధరావు నాయుడు, కలెక్టరేట్ సూపరిండెంట్ తిరుమల రావు, రెవెన్యూ సిబ్బంది పలువు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా జాతీయ ఓటర్ల దినోత్సవం.. పలువురికి కార్డులు పంపిణీ..!

నక్కపల్లి, జనవరి 25, ప్రభాతవార్త

జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా పాయక రావుపేట నియోజకవర్గ స్థాయిలో నక్కపల్లి కేంద్రంగా శనివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి హెచ్పీసీఎల్ డిప్యూటీ కలెక్టర్ సనపల సుధాసాగర్ ఆధ్వర్యంలో తహసిల్దార్ ఆర్.నరసింహమూర్తి సారధ్యంలో శనివారం అట్టహాసంగా నిర్వహిం చారు. ముందుగా పట్నంలోని ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఓటు హక్కుపై అవగాహన కలిగించే ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఆర్.నరసింహమూర్తి, ఎండిఓ దెందుకూరు సీతారామ రాజులు మాట్లాడుతూ భారతదేశం యొక్క రాజకీయ వ్యవస్థను నిలబెట్టేందుకు ఓటు అనే ఆయుధం చాలా ప్రాముఖ్యత కలిగినదని, అది ఏమాత్రం సక్రమమైన రీతిలో ఉపయోగించుకోకపోతే ఎంతో నష్టం వాటిల్లుతుందని, అందుకే ఆ హక్కును దుర్వినియోగం చేయకుండా సద్వినియోగపరచుకోవాలని కోరారు. టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ఓటు ఈ దేశ దిశ దశ లను మార్చేస్తాదని, అందుకే ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఆ విధంగా వినియోగించుకోవడం వల్ల దేశానికి, మన ప్రాంతానికి ఎంతో ఉపయోగ ఉంటుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందితే ఎంతో ఉపయోగ ఉంటుందని, ఒక ఓటు ఎన్నో మార్పులు తీసుకొస్తాదని అన్నారు. అనంతరం సీనియర్ సిటిజనులైన దేవవరపు కొండలరావు, నున్న సుబ్రమణ్యం, అద్దూరి ఈశ్వరరావులను ఎలక్షన్ డిటి నారాయణరావు, ఇన్చార్జ్ ఆరై కన్నబాబుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. 11మంది ఓటు హక్కు కలిగిన యువకులకు ఓటు కార్డులను అందజేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు తాసిల్దార్ ఆర్.నరసింహమూర్తి, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేశ్వర్ల చేతుల మీదుగా బహుమతులు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు, పాఠశాల చైర్మన్ శ్రీను, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కోసూరి నాని బాబు, బీసీ నాయకులు కోసూరు శ్రీను, వీఆర్వో కామరాజు, ఇన్చార్జి ఈవో పిఆర్డి మజ్జి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి మూర్తి, పివిపి రాజశేఖర్ సచివాలయ సిబ్బంది సురేష్, గణేష్లతో పాటు పలువురు రెవిన్యూ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఒక అవకాశం కల్పించండి.. మీ కోసం పని చేస్తాను: మాజీ ఎమ్మెల్సీ గాదే శ్రీనివాసుల నాయుడు

నక్కపల్లి, జనవరి 25, ప్రభాతవార్త



ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి జరుగుతున్న ఎన్నికల్లో గతంలో అవకాశం ఇచ్చారు. మీ సమస్యల పరిష్కార దిశగా పని చేశాను. మరో అవకాశం కల్పించండి... మీ కోసం పని చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి గాదె శ్రీనివాస నాయుడు అన్నారు. ఉపాధ్యాయులతో ఆత్మీయ కలయికలో భాగంగా శనివారం పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి వారితో సమావేశం అయ్యారు. ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడారు. ముందు గా వారి సమ స్యలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఎమ్మెల్సీగా పనిచేసినప్పుడు అనేకమైన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వంతో పోరాటం చేసి వాటి విజయానికి కృషి చేయడం జరిగిందని అన్నారు. మరోసారి అవకాశం కల్పిస్తే ఉపాధ్యాయులకు ఎటువంటి సమస్య ఎదురైన ఆ సమస్య పరిష్కారానికి ఎటువంటి విభేదాలు తావు లేకుండా పనిచేస్తానని అన్నారు. గతంలో పని చేశాను కాబట్టి మాజీ ఎమ్మెల్సీ అని ఉందని ఆ మాజీ అనే పదం పోయి మీ ఎమ్మెల్సీగా మీరందరూ గెలిపించాలని శ్రీనివాసులు నాయుడు అనే వ్యక్తి మీకు కొత్త కాదని, ఆనాడు మీ అందరి కోసం పనిచేసిన వ్యక్తిని, భవిష్యత్తులో కూడా పనిచేస్తానని, ఈనాడు అనేకమైన జీవోలు వచ్చాయంటే ఆనాడు పనిచేయబట్టేనని, ప్రతి ఒక్కరు ఆదరించి గెలిపించాలని పిలుపునిచ్చారు. పిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోపీనాథ్, రాష్ట్ర పిఆర్టియు నాయకులు నల్లల చలపతిరావు, డివి సన్యాసిరావు, పెద్ది నాయుడు, విశ్వేశ్వరరావు, రాపర్తి వీరభద్ర రావు, శ్రీనివాసరావు, జి.మురళి, నక్కపల్లి మండల అధ్యక్షులు, కార్యదర్శులు టీవీ రమణ, ప్రగడ శివాజీలు ఉన్నారు.

## జిల్లా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు

అనకాపల్లి, జనవరి 25, ప్రభాతవార్త



ప్రజలకు వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ హెచ్చరించారు. స్థానిక ఎన్.టి.ఆర్. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ శనివారం మద్యాహ్నం ఆకస్మిక తనిఖీ చేసారు. ప్రసూతి వార్డులో చికిత్స నిమిత్తం డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదుతో జిల్లా కలెక్టరు ఆకస్మిక తనిఖీ చేసి, విచారణ చేపట్టారు. ఆసుపత్రిలో రోగులు, ప్రసూతి వార్డులో బాలింతలతో జిల్లా కలెక్టరు నేరుగా మాట్లాడారు. ఆసుపత్రి సిబ్బందిని విచారించారు. విచారణ అనంతరం గైనిక్ వార్డులో విధులు నిర్వహిస్తూ ఆరోపణలు ఎదుర్కొంటున్న డా.సిహెచ్.శోభాదేవిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మెడికల్ సూపరింటెండెంటు ఇంచార్జి డిసిహెచ్ఎస్ ఎస్.శ్రీనివాసరావును జిల్లా కలెక్టరు ఆదేశించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## నాడి పట్టిన డీ.ఏం.హెచ్.వో

డుంబ్రిగుడ రూరల్, జనవరి 25, ప్రభాతవార్త



పిహెచ్సీలో సందర్శించిన ఆయన బాలింతలకు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో సుఖ ప్రసవాలు జరిగే విధంగా కృషి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. మందుల నిల్వలపై ఆరా తీశారు. 104ద్వారా జుర్రిపాడులో జరిగిన వైద్య శిబిరంలో సందర్శించిన ఆయన నాడి పట్టి గిరిజనులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఇంటింటికెళ్లి మాతా శిశు వైద్య సంరక్షణకు కల్పించిన కార్డును విధిగా పరిశీలించారు. చిన్నారులకు అందుతున్న వైద్యం తీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. కంటి పరీక్షలను నిర్వహించిన ఆయన శస్త్ర చికిత్సలకు సిద్ధంగా ఉండాలని గిరిజనులకసాయన సూచించారు. వైద్యాధికారులు రాంబాబు, అంబిక రమణి, ఎంపీహెచ్ఐవో శౌరి, పీహెచ్ఏ రత్నం, హెచ్ఎస్ రామారావు, హెచ్వి మంజుల, సిబ్బంది పాల్గొన్నారు.

## చింత చెట్టు నుండి జారిపడి గిరిజనుడు మృతి

రాజవొమ్మంగి, జనవరి 25, ప్రభాతవార్త

చికిలింత పంచాయితీ కరుదేవపాలెం గ్రామసమీప ఎర్రగరువు ప్రాంతానికి చెందిన కెచ్చల సత్తిబాబు (52)సం. శనివారం చింత చెట్టు ఎక్కి ఆకస్మాత్తుగా జారి పడిపోవడంతో కుటుంబీకులు జడ్డంగి పి.హెచ్.సి.కి తరలించారు. అప్పటికే సత్తిబాబు చనిపోవడం జరిగిం దని వైద్యాధికారిణి డా.యామిని ప్రియ తెలిపారు. మృత దేహాన్ని ఐటి.డి.ఏ అంబులెన్సు ద్వారా వారి నివాసానికి తరలించారు. మృతునికి భార్య లక్ష్మి, వీరబాబు, రమేష్ బాబు, లోవకుమారి ముగ్గురు సంతానం ఉన్నారు. సత్తిబాబు మృతి పట్ల చికిలింత సర్పంచ్ కొండ్ల సూరిబాబు, జనసేన నాయకులు కొచ్చా లోకేష్, ఎంపిటిసి చిన్నాలమ్మ సంతాపం తెలిపారు. ఇదే రోజున వాతంగి గ్రామానికి చెందిన కంచెం నాగేశ్వరరావు మోటార్ బైక్ పై పొలం నుండి ఇంటికి వెళుతుండగా బైక్ గోతులో పడటం వల్ల మార్మావయాలు వద్ద తీవ్ర రక్తస్రావం కావడంతో జడ్డంగి. పి హెచ్.సికి తీసుకొని వచ్చారు. స్టాఫ్ నర్స్ శిరీష ప్రాథమిక చికిత్స చేసి ఏలేశ్వరం రిఫర్ చేశారు. ఐటిడిఏ అంబులెన్సులో తరలించారు.

## 28న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

రాజవొమ్మంగి, జనవరి 25, ప్రభాతవార్త

ఈనెల 28 తేదీ ఉదయం రాజవొమ్మంగి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడిఓ. లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరుతున్నారు.

## పాడేరు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి మూలవిరాటికి తాగిన సూర్యకిరణాలు

పాడేరు,జనవరి2,ప్రభాతవార్త



పాడేరు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి మూలవిరాటికి తాగిన సూర్య కిరణాలు, తన్మయత్వంతో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు, పాడేరు పట్టణంలో అతిపురాతన శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి మూలవిరాట్ కూడా సంవత్సరానికి ముఖ్య పర్వదినాలలో స్వామివారి మరియు అమ్మవారి మూలవిరాట్కి సూర్యకిరణాలు నిత్యం తాకుతుంటాయి. అలాగే శనివారం ఉదయం శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి విగ్రహానికి సూర్యకిరణాలు తాకాయి. దీంతో భక్తులు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి మహిమా కటాక్షం వలనే సూర్యకిరణాలు తాకాయంటూ పూజలు నిర్వహించారు.




జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నక్కపల్లిలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతున్న టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్తో పాటు తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు లతోపాటు ఎలక్షన్ డిటి నారాయణరావులు ఉన్నదృశ్యం .. (నక్కపల్లి ,ప్రభాతవార్త)

## కొంప మునుగుతుందనే విజయ సాయిరెడ్డి రాజీనామా డ్రామా

అనకాపల్లి, జనవరి 25, ప్రభాతవార్త



తమ కొంప మునుగుతుందని గ్రహించే విజయ సాయిరెడ్డి రాజీనామా డ్రామా ఆడుతున్నారని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీశ్ అన్నారు. వైసీపీలో ఉన్నప్పుడు విజయసాయిరెడ్డి ఐదు సంవత్సరాల కాలంలో అబద్దాలతో ప్రజలు ఆస్తులను, ప్రభుత్వ భూములను కబ్జా చేసారని అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జిగా పాలన వ్యవహారాల్లో కనుసైగతో శాసించి శాఖలో మూడున్నర సంవత్సరాలు వైకాపా అంటే విజయసాయిరెడ్డి అన్నట్టుగా ఆయన హవా సాగిందని, ఇప్పుడు రాజీనామా డ్రామాతో చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి కేసులు నుండి బయటపడడానికి హై డ్రామా నడుపుతున్నారని అన్నారు. బిల్డ్ ఏపీ పేరుతో 6116 ఎకరాలు సన్న కారు చిన్న రైతులు దళితులు బలహీనవర్గాల భూములను అధికార మదంతో రైతులను బెదిరించి భీమిలి, కాపులఉప్పాడ, మధురవాడ, ఎండాడ, కొమ్మాది, పద్మనాభం, ఆనందపురం ప్రాంతాల్లో కీలకమైన భూములు అన్నింటిని బెదిరించి కారు చౌకగా కొనుగోలు చేసారని అన్నారు. సబ్ రిజిస్టర్ ఆఫీసులో రేట్లు ప్రకారం రైతుల నుండి కొనుగోలు చేసి రూ.800 కోట్ల దోచుకున్నారని అన్నారు. భీమిలి భోగాపురం మధ్య ప్రతిపాదిత ఆరు వరుసల రహదారి అలైన్మెంట్కు ఆనుకుని భీమిలి మండలం నేరెళ్లవలస, బీచ్ రోడ్డు విజయనగరం జిల్లా భోగాపురం విమానాశ్రయానికి సమీపంలో అనేక భూములు కొనుగోలు చేశారని, కూతురు అల్లుడికి చెందిన ఎల్.ఎల్.పి కంపెనీ పేరుమీద భారీగా రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని అన్నారు. అక్కడ రైతులకు విక్రయించడానికి అమ్మడానికి ఆసక్తి లేకపోయినా అధికారంతో మధ్యవర్తులు ద్వారా ఒత్తిడి తీసుకువచ్చి భీమిలి సబ్ రిజిస్టర్ ఆఫీస్ కేంద్రంగా చేసుకుని అనేక లావాదేవీలు చేసుకున్నారని, ఎన్నికలకు ముందు ఆనందపురం మండలం తుర్లవాడ వద్ద కొండపై భూములను పరిశీలించేందుకు విజయ్ సాయి రెడ్డి వెళ్లడం నాడు కలకలం సృష్టించిందని అన్నారు. తమ కుమార్తె నిర్మించే విద్యాసంస్థల కోసం వాటిని పరిశీలించినట్లు చర్చ సాగిందని, ఎంతో విలువైన ఆ ప్రాంత భూములను విజయ్ సాయి రెడ్డి గుప్పెట్లోకి వెళ్లిపోతాయని ప్రజలు ఆందోళన వ్యక్తపరిచారని అన్నారు. విశాఖ సి పోర్టు వ్యవహారంలో విజయసాయిరెడ్డి అల్లుడు మెడకు, ఉచ్చు బిగించిందని తెలుసుకున్న నేపథ్యంలో ఈడి రంగప్రవేశంతో కె.వి. రావుకు తిరిగి కాకినాడ సి పోర్ట్ను అప్పగించిన తరువాతే విజయ సాయి రెడ్డి రాజీనామా డ్రామాలాడుతున్నారని, వైసీపీలో చేయకూడని పాపాలన్నీ చేసి, ఇప్పుడు రాజకీయ వైరాగ్యాన్ని ప్రదర్శించి వ్యవసాయం చేసుకుంటానని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు.

## చీడిగుమ్మలలో ఘనంగా గౌరమ్మకు చీరసారే

గొలుగొండ, జనవరి 25, ప్రభాతవార్త



శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవాల సందర్భంగా చీడి గుమ్మల గ్రామంలో గౌరమ్మకు చీరాసారే ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి అణుపు సందర్భంగా ప్రతి ఇంటి నుంచి పిండివంటలతో మొక్కులు తయారు చేసుకుని అమ్మవారి వెంట నడిచారు. భారీ ఊరేగింపుగా సాగిన ఈ అనుపుత్సవం కనులు పండుగ నిర్వహించారు. గౌరీ పరమేశ్వరుల వెంట సార్తో మహిళలు పెద్దలు ఊరేగింపు చేసుకుంటూ తిరిగారు. సంబరంలో కాంతార సెట్టింగ్తో నిర్వహించిన డాన్సులు, డబ్బులు మూతలు, వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. పురవీధుల్లో విహరించిన అమ్మవారు ఊరేగింపు ప్రతి ఒక్కరూ తిలకించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాపరపు చిన్నబాబు, ఎంపిటిసి లెక్కల అప్పలనాయుడు, ఉప సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలో 100కు 100% ఉద్యోగాలు ఆదివాసులకు ఇవ్వాలి

పాడేరు, జనవరి25, ప్రభాతవార్త



పాడేరు మెడికల్ కళాశాలలో 244 పోస్టులు నిరుద్యోగ ఆదివాసులతోనే భర్తీ చేయాలని జుసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్కి వినతి అందజేసినట్టు ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ తెలిపారు. రాధాకృష్ణ మాట్లాడుతూ: అల్లూరి జిల్లా పాడేరు మెడికల్ కళాశాలలో ఆదివాసులకు వందకు వంద శాతం ఉద్యోగాల ఆదివాసులు కేటాయించాలని, కళాశాల నిర్మాణానికి స్థలం ఇచ్చిన వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఆదివాసి నిరుద్యోగుల వలసలు అరికట్టేందుకు ఆదివాసి నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. మెడికల్ కళాశాలలో గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ అనేకమంది నిరుద్యోగులు డీడీలు చెల్లించి ఆయా పోస్టులకు అప్లై చేయడం జరిగిందని ఆ డబ్బులు అంతా ఏమైంది? ఎక్కడ ఉంది? అధికారులు నెగ్గు తేల్చి అప్లై చేసిన లబ్ధిదారులకు తిరిగి ఇప్పించాలని అయన డిమాండ్ చేశారు.అరకులో ఎన్నికలలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణమే అమలు చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడాలని శ్రావణ్ కి వినతి పత్రంలో కోరినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి దిగజారుడు రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నాం..

చింతపల్లి, జనవరి 25, ప్రభాతవార్త



మండలంలోని వాం గెడ్డ కొత్తూరు గ్రామంలో వారం రోజుల వ్యవధిలో ముగ్గురు నవజాత శిశువులు మరణిస్తే దానిని వక్రీకరించి ప్రకటనలు చేయడం మాజీ ఎమ్మెల్యే గడ్డీస్వరి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం వైసిపి మండల నాయకులు మండిపడ్డారు. నిజాలను దాచిపెట్టి శిశువులు మరణించిన దానిని వక్రీకరించి ప్రకటన లు చేయడం ఆమె దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మాతా శిశు మరణాలు లేవని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సరియైన పర్యవేక్షణ లేక శిశు మరణాలు జరుగుతున్నాయన్నారు. చనిపోయిన శిశువుల యొక్క కుటుంబాలను పరామర్శించలేని మీరు వాస్తవాలను పక్కనపెట్టి విమర్శలు చేయడం సిగ్గుగా ఉందన్నారు. బిడ్డలు పోయి తీవ్ర మనస్థాపంతో ఉన్న కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజుని శిశు మరణాలపై రాజకీయం చేస్తున్నారని అనడం ఆమె అవివేకానికి నిదర్శనం అన్నారు. వైసిపి ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో విద్య వైద్యం కోసం పెద్ద పేటి వేసిందని అందులో భాగంగానే పాడేరులో మెడికల్ కాలేజీ చింతపల్లిలో వంద పడకల ఆసుపత్రి సరవేగంతో నిర్మాణ పనులు జరుగుతున్నాయి అన్నారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరికి చిత్తశుద్ధి ఉంటే ఆ గ్రామాలను సందర్శించి వాస్తవాలను తెలుసుకొని ప్రకటనలు చేయడం మంచిదన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడని మండల వైసీపీ నాయకులంతా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎంపీపీ ఎంపీపీ కోరాబు అనూష దేవి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు దుర్యా పుష్పలత, చౌడుపల్లి సర్పంచ్ గమ్మెలి లలిత, కొత్తపాలెం సర్పంచ్ వనగల సోమరత్నం, మండల కో ఆప్షన్ సభ్యుడు నాజర్వల్లి, మాజీ వైస్ఎంపీపీ పూసరి కృష్ణారావు, సీనియర్ నాయకులు సాగిన గంగన్న పడాల్, వనగల బెన్నిబాబు, దాసరి మత్స్యరాస, పీసా ఉపాధ్యక్షులు లోచలి రాజారావు,పెదపూడి మధు, పసుపులేటి మశ్చలింగం పడాల్ పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు నాణ్యమైన సేవలు అందించండి: ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్

పాడేరు,జనవరి25,ప్రభాతవార్త



గిరిజన పుత్రికలకు నాణ్యమైన సేవలు అందించా లని ఐటిడి ఏ పి.ఓ. వి. అభిషేక్ పేర్కొన్నారు. రూ.6 లక్షల వ్యయంతో ఆదునీకరించిన స్థానిక తలారిసింగి బాల సదనం భవన్నా న్ని శనివారం ఆయన ప్రారంభించారు. పీఓ మాట్లాడుతూ మహిళలకు, బాలలకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. రూ.2.5 కోట్లతో 35 అంగన్వాడీ భవనాలను నిర్మించామన్నారు. మూడు నెలలో గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు సకాలంలో పూర్తి చేసారని చెప్పారు. కొత్తగా 23 అంగన్వాడీలు మంజూర య్యాయని చెప్పారు. గిరిజన ప్రాంతానికి నిధులు మంజూరు చేస్తోందన్నారు. ఐసిడి ఎస్ అధికారులు పి ఓను శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి సత్కరించారు. తనతల్లి కేంద్ర ప్రభుత్వం సీనియర్ అసిస్టెంట్గా రిటైర్ అయ్యారన్నారు. మహిళలంటే తనకు అమితమైన గౌరవం ఉందన్నారు. ఐసిడిఎస్ పి.డి.ఎన్. సూర్యలక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ ఎఇఇ దుర్గా ప్రసాద్, పలువురు సిడిపి ఓలు, సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలి ఎమ్మెల్యే సుందరపు

ఎలమంచిలి, జనవరి 25 ప్రభాతవార్త



క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలు గుతాయని, ఉద్యోగం పొందేందుకు అవకాశముందని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. శనివారం రీక్రియేషన్ క్లబ్ 124 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వాణిజ్య సముదాయని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలని రీక్రియేషన్ క్లబ్ నిర్వాహకులను కోరారు. క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి, మున్సిపల్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు, క్లబ్ అధ్యక్షులు రాజన్న గోవిందరావు,వైస్ ఎంపీపీ రాజాన శేషు, కొటారు కొండబాబు, కే సన్యాసిరావు, కూటమి నాయకులు బోద్ధపు శ్రీను, జి నానాజీ, లవుడు లోవరాజు, ఆడారి చిన్న, లంక రాజు, దాసరి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## అటవీ శాఖ అడ్డంకులతో రహదారుల నిర్మాణానికి ఇబ్బందులు..

గూడెంకొత్తవీధి జనవరి 25 ప్రభాతవార్త

మండలంలో అటవీశాఖ అడ్డంకులతో మారు మూల గ్రామాలలో మంజూరైన రహదారుల నిర్మాణాలకు ఇబ్బందులు తప్పడం లేదని గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు పలువురు ప్రజా ప్రతినిధులు అన్నారు. శనివారం ఎంపీపీ బోయిన కుమారి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మండల ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరయ్యారు. మండల అభివృద్ధికి అధికారులు దృష్టి సారించాలని విధి నిర్వహణను బాధ్యతగా వ్యవహరించాల న్నారు. మారుమూల ప్రాంతాలలో అటవీ శాఖ అడ్డంకులతో రహదారుల నిర్మాణానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని పలుమార్లు సర్వసభ్య సమావేశంలో విన్నవించుకున్నప్పటికీ సమస్య పరిష్కారానికి అధికారులు చొరవ చూపలేదని గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు పలువురు ప్రజాప్రతినిధులు శాఖ సిబ్బందిపై మండిపడ్డారు. మండలంలో విద్యావ్యవస్థ అంతంత మాత్రంగానే ఉందని పాఠశాలలలో విద్యార్థులకు మెరుగైన వైద్యము సక్రమంగా మెనూ అమలు చేసేలా సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. పలు సమస్యల మీద పదే పదే ప్రశ్నిస్తున్నప్పటికీ అధికారులు తూతూ మంత్రంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. మారుమూల గ్రామాల పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత నియంత్రణకు దృష్టి సారించాలని ప్రతి పాఠశాలకు ఉపాధ్యాయులు రోజువారి విధులు తప్పని సరిగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను కోరారు. మండలంలో విడుదలవుతున్న నిధుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణాలపై కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని క్వాలిటీ లేని కారణంగా కొద్దికాలంలోనే రోడ్లు మరమ్మతులకు గురవుతున్నాయని అటువంటి కాంట్రాక్టర్లపై చర్యలు చేపట్టాలన్నారు. అన్ని శాఖల అధికారులు మండల అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజా ప్రతినిధులతో సమన్వయం కావాలన్నారు. అన్ని పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మన్యం మారుమూల పల్లెలో కమ్యూనిటి పోలీసింగ్

చింతూరు, జనవరి 25, ప్రభాతవార్త



మన్యం మారుమూల, చత్తీస్గడ్ సరిహద్దులను అనుకోని ఉన్న అల్లిగూడెం గ్రామములో శనివారం చింతూరు పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాం లో భాగంగా మెగా వాలీబాల్ టోర్నమెంట్, మెడికల్ క్యాంప్ మరియు ప్రజలతో భోజనం కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. పేగ పంచాయితీ గ్రామాలలో గల ప్రజలు అనేక ఇబ్బందులకు లోనగుట, వారికి సరైన రవాణా సౌకర్యం లేకపోవుట, మెరుగైన వైద్య సదుపాయం సకాలంలో అందక చాలామంది అనారోగ్యంతో బాధపడుతున్నారని, సెల్ఫోన్ నెట్వర్క్ లేని ప్రాంతాలు మరియు ముఖ్య గ్రామాలకు అనుసంధానం లేకపోవడం వంటి అసౌకర్యాలతో మెరుగైన జీవన విధానంకు నోచుకోని కారణంగా పోలీస్ డిపార్ట్మెంట్ వారు, వారి కోసం అనేక సౌకర్యాల కల్పనలో భాగంగా కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి 250 మంది వైద్య పరీక్షలు చేయటం జరిగింది.ఏడుగురాళ్లపల్లి, పేగ మధ్య రోడ్డు పునరుద్ధరణ, చింతూరు నుండి అల్లిగూడెం వరకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం నడుస్తున్నందున, ఈ బస్సు సౌకర్యాన్ని మల్లంపేట వరకు పొడిగించాలన్న కోరికను స్థానిక ప్రజలు కోరిక మెరకు ఏఎస్పీ సానుకూలంగా స్పందించి ,వారి కోరిక మేరకు త్వరలోనే ఆ రెండు కార్యక్రమాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మెగా వాలీబాల్ టోర్నమెంట్ లో 20 టీమ్స్ పాల్గొన్నాయి. పోలీసులు ఏర్పాటుచేసిన విందులో సుమారు 800 మంది పాల్గొన్నారు . పేగా పంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ పోలీస్ మరియు వైద్యుల పరస్పర సహకారంతో ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరిగిందని కొనియాడినారు. సిఆర్పిఎఫ్ ఏఓపి క్యాంపు ఏర్పాటు చేయడం ద్వారా పేగా పంచాయతీ గ్రామాలలో శాంతిభద్రతలు నెలకొన్నాయని, చింతూరు పోలీసు ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని కొనియాడినారు. ఈ కార్యక్రమం చింతూరు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా ఐపిఎస్, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండ్ చేతన్ బిఆర్, సిఐ నాగేంద్రప్రసాద్, చింతూరు పిఎస్ ఎస్ హెచ్ ఓ పి రమేష్, చింతూరు డిప్యూటీ డా. పుల్లయ్య చింతూరు పిహెచ్సి డాక్టర్. ఎం. వి .కోటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
RACPC-1 (05251), పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

**స్వాధీనత ప్రకటన**
(రూల్-8(1) ప్రకారం) (చర/స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC-1, విశాఖపట్నం జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీమతి జోస్ఫిన్ గర్రెడ్డి,** భర్త : గర్రెడ్డి అప్పలనాయుడు, ఇ.నెం.34-11-44/3, హోలీ క్రాస్ వీధి, జ్ఞానాపురం, విశాఖపట్నం - 530004. **వేరొక చిరునామా: శ్రీమతి జోస్ఫిన్ గర్రెడ్డి,** భర్త : గర్రెడ్డి అప్పలనాయుడు, డి.నెం.15-14-44/1సి/7, ఫ్లాట్ నెం.301, వుడా లే అవుట్, సుస్మిత రెసిడెన్సీ, మర్రిపాలెం, విశాఖపట్నం - 530018. **శ్రీ గర్రెడ్డి అప్పల నాయుడు,** ఇ.నెం.34-11-44/3, హోలీ క్రాస్ వీధి, జ్ఞానాపురం, విశాఖపట్నం - 530004. **వేరొక చిరునామా: శ్రీ గర్రెడ్డి అప్పల నాయుడు,** డి.నెం.15-14-44/1సి/7, ఫ్లాట్ నెం.301, వుడా లే అవుట్, సుస్మిత రెసిడెన్సీ, మర్రిపాలెం, విశాఖపట్నం - 530018. **(SBI HOME LOAN A/C NO- 34881480922 and SBI EB-MSME-CC-SMART SCORE A/C NO 39674267743)** వారు **తేది.15-11-2024** నాటికి **రూ.58,26,984/-** (అక్షరాల యాభై ఎనిమిది లక్షల ఇరవై ఆరు వేల తొమ్మిది వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది.16-11-2024** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.15-11-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.24-01-2025న లాంఛనాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ఋణగ్రహీతకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తుల విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.15-11-2024** నాటికి **రూ.58,26,984/-** (అక్షరాల యాభై ఎనిమిది లక్షల ఇరవై ఆరు వేల తొమ్మిది వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది. 16-11-2024** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్స్ ఆఫీస్, ద్వారకా నగర్, మర్రిపాలెం గ్రామం, సర్వే నెం.107, మర్రిపాలెం వుడా లే అవుట్ మంజూరు చేసిన లే అవుట్ ప్లాన్ లోని ప్లాట్ నెం.ఎమ్ఐజి-32 వద్ద 737 చ॥గ॥లు లేదా 616.22 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. **స్థలం హద్దులు: తూర్పు** : ఓపెన్ స్పేస్, **పడమర** : 30 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : ప్లాట్ నెం.ఎమ్ఐజి - 31, **దక్షిణం** : ప్లాట్ నెం. ఎమ్ఐజి - 34.

దీనిలో 59 చ॥గ॥లు లేదా 49.33 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంలో "సుస్మిత రెసిడెన్సీ" రెండవ అంతస్తు నందు 1455 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలతో సహా), స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల ఒక కార్ పార్కింగ్ సదుపాయంతో గల ఫ్లాట్ నెం.301 ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1317/2015, తేది.21.04.2015 ప్రకారం శ్రీ గర్రెడ్డి అప్పల నాయుడు మరియు శ్రీమతి జోస్ఫిన్ గర్రెడ్డి, భర్త : గర్రెడ్డి అప్పల నాయుడు గార్లకు చెందినది. ఈ సేల్ డీడ్ ద్వారా అమ్మకందారులచే కొనుగోలుదారులకు విక్రయించబడినది. **రెండవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.301 హద్దులు : తూర్పు** : ఓపెన్ స్పేస్, **దక్షిణం** : ఓపెన్ స్పేస్, **పడమర** : లిఫ్ట్, మెట్లు & కామన్ కారిడార్, **ఉత్తరం** : ఓపెన్ స్పేస్.

తేది : 24-01-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC-1, విశాఖపట్నం


## దొంగిలించిన ద్విచక్ర వాహనాలు స్వాధీనం..

### ఇరువురు అరెస్టు..!

నక్కపల్లి, జనవరి 25, ప్రభాతవార్త

వివిధ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను పట్టుకుపోయిన ఇరువురు నిందితులను శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు నర్సీపట్నం డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాసరావు చెప్పారు. ఎస్ రాయవరం మండలం అడ్డరోడ్డు సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూఇటీవల అడ్డరోడ్డు పరిసర ప్రాంతాల్లో తమ సిబ్బంది వాహనాలను తనిఖీ చేసే సమయంలో సరైన రికార్డులు లేని రెండు వాహనాలను గుర్తించారని. ఆ వాహనాలకు సంబంధించిన పూర్తి రికార్డులను పరిశీలించడం జరిగిందని చెప్పారు. ద్విచక్ర వాహనాలు తీసుకొచ్చిన తిమ్మాపురం గ్రామానికి చెందిన సిహెచ్. దుర్గాప్రసాద్, అల్లూరి సీతారామరాజు జిల్లా దారకొండకు చెందిన గుంటు కొమ్ములు అదుపులోకి తీసుకొని విచారణ చేయగా వారితో పాటు మరో ఇద్దరు వ్యక్తులు కలిసి వాహనాలను కొట్టుకుపోయినట్లు విచారణలో తేలిందని చెప్పారు. ఈ మేరకు విజయవాడకు చెందిన సత్తార్ బేక్, అలాగే ఇటీవల నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కేసులోని పట్టుబడిన బషీర్ అనే వ్యక్తులతో కలిసి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించమని చెప్పారు. ఈ వాహనాలతో ఏజెన్సీకి వెళ్లి గంజాయిని కొనుగోలు చేసి రవాణాకు ఉపయోగిస్తున్నారని అన్నారు. రికవరీ చేసిన ఈ వాహనాలు వివిధ జిల్లాలో దొంగలించినట్లు కేసులు నమోదు అయ్యి ఉన్నాయని తెలిపారు. ఈ కేసు విషయంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ ఎల్. రామకృష్ణ, ఎస్సై ఏ.విభూషణరావు, సిబ్బందిని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో వారిని అభినందిస్తున్నామని చెప్పారు.




**కెనరా బ్యాంక్ Canara Bank** (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం. 9-29-15/7, పద్మావతి టవర్స్,
బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
1) తాడి సత్యనారాయణ రెడ్డి, తండ్రి: టి. శ్రీరాముల రెడ్డి, డి.నెం. 14/255, వాటర్ ట్యాంక్, లక్ష్మినగర్, గోపాలపట్నం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530027.
2) తాడి ఆదిలక్ష్మి, భర్త: తాడి సత్యనారాయణరెడ్డి, డి.నెం.14/244, లక్ష్మినగర్, గోపాలపట్నం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530027.

డియర్ సర్/మేడమ్,

**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).**

కెనరా బ్యాంక్, ఆదర్శనగర్ బ్రాంచ్, యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్"గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ **1) తాడి సత్యనారాయణ రెడ్డి, తండ్రి: టి. శ్రీరాముల రెడ్డి, 2) తాడి ఆదిలక్ష్మి, భర్త: తాడి సత్యనారాయణరెడ్డి, తనఖాదారులు మరియు హామీదారులు** (పైన తెలిపిన పేర్లు) బకాయి **రూ. 8,72,600.95 (ఎనిమిది లక్షల డబ్బై రెండు వేల ఆరు వందల రూపాయల తొంభై ఐదు పైసలు)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ అధీకృత అధికారి తేది **29.10.2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 02-01-2025**న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును **ఆంధ్రప్రభ (తెలుగు) & దెక్కన్ క్రానిక్ (ఇంగ్లీషు)** వార్తాపత్రికలలో తేది.09-01-2025న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు బకాయి **రూ.8,72,600.95 (ఎనిమిది లక్షల డబ్బై రెండు వేల ఆరు వందల రూపాయల తొంభై ఐదు పైసలు)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు/అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, పెందుర్తి ఎస్.ఆర్.ఒ. పరిధి, లక్ష్మీపురం గ్రామం, పాపయ్యరాజుపాలెం గ్రామం, ఎస్.నెం. 105/2, కూల్చివేసిన డోరు నెం.10-138/14, మొత్తం స్థలము 145 చ॥గ॥ లేదా 117.058 చ॥మీ॥ లలో గల ప్రతిపాదిత రెసిడెన్షియల్ బిల్డింగ్. **హద్దులు: తూర్పు:** అమ్మకందారు మిగిలిన ఆస్తి, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** పేరూరి అప్పారావుకు చెందిన ఆస్తి, **ఉత్తరం:** ఇతరుల స్థలము. **కొలతలు: తూర్పు వింగ్:** 43.0 అ॥ లేదా 13.10మీ॥, **దక్షిణం వింగ్:** 35.6 అ॥ లేదా 11.22 మీ॥, **పడమర వింగ్:** 35.0 అ॥ లేదా 10.67 మీ॥, **ఉత్తరం వింగ్:** 35.6 అ॥ లేదా 11.22 మీ॥.

తేది: 22-01-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


## ఉపాధ్యాయుల సమగ్ర సమాచారాన్ని ఆన్‌లైన్ చేయాలి

రాజవొమ్మంగి, జనవరి 25, ప్రభాతవార్త

ప్రతీ ఉపాధ్యాయులు సమగ్ర సమాచారాన్ని టి.ఐ.ఎస్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ చేయాలని మండలవిద్యాధికారి కె.వి.వి.సత్యనారాయణదొర అందరూ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. శనివారం రాజవొమ్మంగి ఎపిఆర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం జరిగింది. అవాస ప్రణాళిక, పాఠశాల ప్రణాళిక, వర్క్ షీట్లను పూర్తి చేయాలన్నారు. 27న పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. ఏకలవ్య ఆరోతరగతి ప్రవేశానికి అర్హత కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి తెలపాలన్నారు. 26న రిపబ్లిక్ డే కార్యక్రమ వివరాలను విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యాకమిటీ వారికీ తెలిపి హాజరు అయ్యేలా చూడాలని యం.ఇ.ఓ అన్నారు. ఈకార్యక్రమంలో యం.ఇ.ఓ కె.వి.వి.సత్యనారాయణదొర, టి. సూరయ్యరెడ్డి, హెచ్. యంలు సుబ్రమణ్యేశ్వరి, రమేష్ బాబు, సి.ఆర్పీలు శ్రీనివాస్, ఆదినారాయణ రెడ్డి, విష్ణు, మంగరాజు, సతీష్,, అన్ని పాఠశాలల ప్రధానోపాద్యాయులు పాల్గొన్నారు.




**LIC HFL LIC HOUSING FINANCE LTD**
**LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రీజనల్ ఆఫీస్, ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 201, 2వ అంతస్తు, క్రిష సఫైర్, సౌత్ బ్లాక్, సర్వే నెం.88, ఇమేజ్ హాస్పిటల్ దగ్గర, మాధాపూర్, హై-టెక్ సిటీ రోడ్డు, హైదరాబాద్-500081. ఫోన్: +91 4040165302, ఇ-మెయిల్ : ro.southeastern@lichousing.com

(రూల్ 8(1)) **స్వాధీనతా ప్రకటన** సెక్షన్ 13(4) క్రింద సర్ఫేసి యాక్ట్, 2002 లోని (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002లో చట్టం 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి (రూల్ 3)తో చదివే సెక్షన్ 13(12) ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్., హైదరాబాద్** యొక్క అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు **ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ స్వర్ణ సాయి కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ యర్రా శ్రీనివాస్ యాదవ్, మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ వెనుంబాక శ్రీహరి రెడ్డి, పార్ట్‌నర్ శ్రీమతి వెనుంబాక పద్మజ, పార్ట్‌నర్ మిస్. యర్రా అపర్ణ (ఋణగ్రహీత & తనఖాదారు),** 37-12-57, NGGOs కాలనీ, మురళీనగర్, విశాఖపట్నం-530007. **2) శ్రీ యర్రా శ్రీనివాస్ యాదవ్,** తండ్రి. శ్రీ రాజారావు, నివాస డి.నెం.10-12-6/120, ఫ్లాట్ నెం.టి-1, రామ్‌రాజ్ టవర్స్, రెడ్హమ్ గార్డెన్స్, విశాఖపట్నం-530020 (హామీదారు). **3) శ్రీమతి యర్రా అపర్ణ,** భర్త. శ్రీ వై. శ్రీనివాస్ యాదవ్, నివాస డి.నెం.10-12-6/120, ఫ్లాట్ నెం.టి-1, రామ్‌రాజ్ టవర్స్, రెడ్హమ్ గార్డెన్స్, విశాఖపట్నం-530020 (హామీదారు). **4) శ్రీ వెనుంబాక శ్రీహరి రెడ్డి,** తండ్రి. శ్రీ నరస రెడ్డి, 37-12-57, NGGOs కాలనీ, మురళీనగర్, విశాఖపట్నం-530007. **5) శ్రీమతి వెనుంబాక పద్మజ,** భర్త. శ్రీ వి. శ్రీహరి రెడ్డి, 37-12-57, NGGOs కాలనీ, మురళీనగర్, విశాఖపట్నం-530007. **(హామీదారు)** వారు తీసుకున్న బకాయి మొత్తం **రూ.7,61,57,898/- (అక్షరాల ఏడు కోట్ల అరవై ఒక్క లక్షల యాభై ఏడు వేల ఎనిమిది వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే)** (బాకీ ఉన్న అసలు, వడ్డీ, పెనాల్టీ మరియు చెల్లించని టిడిఎస్ తో సహా కలిపి) **తేది.05.10.2024** నుండి వర్తించు భవిష్య వడ్డీ, కాంట్రాక్టువల్ రేటు మరియు ఇతర ఖర్చులు (ఏమైనా చెల్లింపులు ఉన్నచో మినహాయించి) ఈ నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.04.10.2024న డిమాండ్ నోటీసును** జారీ చేసినారు. **లోన్ ఖాతా నెంబు.700000000109.**

ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు సదరు మొత్తమును తిరిగి చెల్లించక విఫలమైనందున సదరు రూల్స్ లోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో 8వ రూల్‌తో చదవబడే సదరు చట్టంలో సెక్షన్ 13 లోని సబ్-సెక్షన్ (4) క్రింద దిగువ సంతకందారు తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.,** వారికి దిగువ తెలిపిన ఆస్తిని **తేది.20.01.2025 న** తేదీన **నిర్మాణాత్మకంగా/లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకున్నారని ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయటమైనది.

ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవి అయినా ఋణం మొత్తం **తేది.04.10.2024** నాటికి **రూ.7,61,57,898/- (అక్షరాల ఏడు కోట్ల అరవై ఒక్క లక్షల యాభై ఏడు వేల ఎనిమిది వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే)** (బాకీ ఉన్న అసలు, వడ్డీ, పెనాల్టీ మరియు చెల్లించని టిడిఎస్ తో సహా కలిపి) **తేది.05.10.2024** నుండి వర్తించు భవిష్య వడ్డీ, కాంట్రాక్టువల్ రేటు మరియు ఇతర ఖర్చులు (ఏమైనా చెల్లింపులు ఉన్నచో మినహాయించి) మరియు సర్ఫేసి ప్రకారం ఇతర అయిన ఖర్చులతో సహా **LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, హైదరాబాద్** వారి చార్జీకి లోబడి ఉంటాయి.

**షెడ్యూల్ ఆస్తి వివరములు**

ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం, గాజువాక, చినగంట్యాడ గ్రామం, కుంచమాంబ కాలనీ, సర్వే నెం.55/4, 55/5పి లోని విస్తీర్ణం 4259.574 చ॥గ॥లు భూమి నందు **"స్వర్ణ సాయి ఎన్‌క్లేవ్"** నందు ఏదైనా నిర్మాణంతో మరియు నిర్మించబడి ఉన్నది. **హద్దులు : తూర్పు** : ఇతరుల భూమి, **దక్షిణం** : కె. అప్పలరెడ్డి మరియు ఇతరులు యొక్క భూమి, **పడమర** : 40 అ॥ల రోడ్డు, **ఉత్తరం** : 30 అ॥ల రోడ్డు, సిరి ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ మరియు ఇతరులు యొక్క భూమి.

**తనఖా పెట్టిన ఫ్లాట్లు వివరములు :** దెవలపర్స్ స్థలం యొక్క హక్కు జాబితా వివరములు :

| క్ర సం. | ఫ్లాట్ నెం. | చ॥అ॥లులోని బిల్టప్ ఏరియా | చ॥గ॥లులోని UDS | తూర్పు | దక్షిణం | పడమర | ఉత్తరం |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 101 | 1040 | 40.163 | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ స్పేస్ & లిఫ్ట్ | కారిడార్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 2 | 102 | 1040 | 40.163 | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | టాట్-లాట్ | కారిడార్ | ఓపెన్ స్పేస్ & లిఫ్ట్ |
| 3 | 104 | 1140 | 44.025 | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ |
| 4 | 105 | 1120 | 43.252 | కారిడార్ | కారిడార్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 5 | 106 | 1025 | 39.584 | కారిడార్ | మెట్లు & ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| 6 | 107 | 1145 | 44.218 | కారిడార్ | కారిడార్ | లిఫ్ట్ & టాట్ లాట్ | మెట్లు & ఓపెన్ స్పేస్ |
| 7 | 108 | 1145 | 44.218 | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | మెట్లు & టాట్-లాట్ | కారిడార్ |
| 8 | 109 | 1120 | 43.252 | ఓపెన్ స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | సెట్‌బ్యాక్ స్పేస్ |
| 9 | 110 | 1025 | 39.584 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ |
| 10 | 111 | 1145 | 44.218 | లిఫ్ట్ & టాట్-లాట్ | కారిడార్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ |
| 11 | 112 | 1145 | 44.218 | మెట్లు & టాట్-లాట్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| 12 | 113 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | కారిడార్ | లిఫ్ట్ & టాట్ లాట్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 13 | 114 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | మెట్లు & టాట్ లాట్ | కారిడార్ |
| 14 | 202 | 1040 | 40.163 | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | టాట్-లాట్ | కారిడార్ | ఓపెన్ స్పేస్ & లిఫ్ట్ |
| 15 | 402 | 1040 | 40.163 | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | టాట్-లాట్ | కారిడార్ | ఓపెన్ స్పేస్ & లిఫ్ట్ |
| 16 | 403 | 1360 | 52.251 | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ | టాట్ లాట్ |
| 17 | 404 | 1140 | 44.025 | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | కారిడార్ & ఓపెన్‌స్పేస్ | ఓపెన్ స్పేస్ |
| 18 | 405 | 1120 | 43.252 | కారిడార్ | కారిడార్ | ఓపెన్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 19 | 406 | 1025 | 39.584 | కారిడార్ | మెట్లు & ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| 20 | 407 | 1145 | 44.218 | కారిడార్ | కారిడార్ | లిఫ్ట్ & టాట్ లాట్ | మెట్లు & ఓపెన్ స్పేస్ |
| 21 | 408 | 1145 | 44.218 | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | మెట్లు & టాట్ లాట్ | కారిడార్ |
| 22 | 409 | 1120 | 43.252 | ఓపెన్ స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 23 | 410 | 1025 | 39.584 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | కారిడార్ |
| 24 | 411 | 1145 | 44.218 | లిఫ్ట్ & టాట్-లాట్ | కారిడార్ | ఓపెన్‌స్పేస్ | ఓపెన్ స్పేస్ |
| 25 | 412 | 1145 | 44.218 | మెట్లు & టాట్-లాట్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| 26 | 413 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | కారిడార్ | లిఫ్ట్ & టాట్ లాట్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 27 | 414 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | మెట్లు & టాట్ లాట్ | కారిడార్ |
| 28 | 415 | 1435 | 55.417 | లిఫ్ట్ & టాట్-లాట్ | కారిడార్ | ఓపెన్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 29 | 416 | 1435 | 55.417 | మెట్లు & టాట్-లాట్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| 30 | 417 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 31 | 418 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ |
| 32 | 513 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | కారిడార్ | లిఫ్ట్ & టాట్ లాట్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 33 | 514 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | మెట్లు & టాట్ లాట్ | కారిడార్ |
| 34 | 515 | 1435 | 55.417 | లిఫ్ట్ & టాట్-లాట్ | కారిడార్ | ఓపెన్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 35 | 516 | 1435 | 55.417 | మెట్లు & టాట్-లాట్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| 36 | 517 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 37 | 518 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ |
| | మొత్తం | 45630 చ॥అ॥లు | 1762.149 | | | | |

**List of Flats other than Negative Lien**

| Sl. No | Flat No. | Built Up Area in Sq.ft | UDS in Sq.yds | East | South | West | North |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 203 | 1360 | 52.521 | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ | టాట్ లాట్ |
| 2 | 204 | 1140 | 44.025 | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ |
| 3 | 205 | 1120 | 43.252 | కారిడార్ | కారిడార్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 4 | 206 | 1025 | 39.584 | కారిడార్ | మెట్లు & ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| 5 | 207 | 1145 | 44.218 | కారిడార్ | కారిడార్ | లిఫ్ట్ & టాట్ లాట్ | మెట్లు & ఓపెన్ స్పేస్ |
| 6 | 208 | 1145 | 44.218 | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | మెట్లు & టాట్-లాట్ | కారిడార్ |
| 7 | 209 | 1120 | 43.252 | ఓపెన్ స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 8 | 210 | 1025 | 39.584 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ |
| 9 | 211 | 1145 | 44.218 | లిఫ్ట్ & టాట్-లాట్ | కారిడార్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ |
| 10 | 212 | 1145 | 44.218 | మెట్లు & టాట్-లాట్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| 11 | 213 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | కారిడార్ | లిఫ్ట్ & టాట్ లాట్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 12 | 214 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | మెట్లు & టాట్ లాట్ | కారిడార్ |
| 13 | 215 | 1435 | 55.417 | లిఫ్ట్ & టాట్-లాట్ | కారిడార్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 14 | 216 | 1435 | 55.417 | మెట్లు & టాట్-లాట్ | మెట్లు & టాట్-లాట్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| 15 | 217 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 16 | 218 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ |
| 17 | 302 | 1040 | 40.163 | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | కారిడార్ | ఓపెన్ స్పేస్ & లిఫ్ట్ |
| 18 | 303 | 1360 | 52.521 | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | కారిడార్ | టాట్ లాట్ |
| 19 | 304 | 1140 | 44.025 | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ |
| 20 | 305 | 1120 | 43.252 | కారిడార్ | కారిడార్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 21 | 306 | 1025 | 39.584 | కారిడార్ | కారిడార్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| 22 | 307 | 1145 | 44.218 | కారిడార్ | కారిడార్ | లిఫ్ట్ & టాట్ లాట్ | మెట్లు & ఓపెన్ స్పేస్ |
| 23 | 308 | 1145 | 44.218 | కారిడార్ & ఓపెన్ స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ | మెట్లు & టాట్ లాట్ | కారిడార్ |
| 24 | 309 | 1120 | 43.252 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 25 | 310 | 1025 | 39.584 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ |
| 26 | 311 | 1145 | 44.218 | లిఫ్ట్ & టాట్-లాట్ | లిఫ్ట్ & టాట్-లాట్ | ఓపెన్‌స్పేస్ | ఓపెన్ స్పేస్ |
| 27 | 312 | 1145 | 44.218 | మెట్లు & టాట్-లాట్ | మెట్లు & టాట్-లాట్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| 28 | 313 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | లిఫ్ట్ & టాట్ లాట్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 29 | 314 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | మెట్లు & టాట్ లాట్ | కారిడార్ |
| 30 | 315 | 1435 | 55.417 | లిఫ్ట్ & టాట్-లాట్ | లిఫ్ట్ & టాట్-లాట్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 31 | 317 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| | మొత్తం | 38130 చ॥అ॥లు | 1472.513 | | | | |

**Flats Under Mortgage to GVMC**

| Sl. No | Flat No. | Built Up Area in Sq.ft | UDS in Sq.yds | East | South | West | North |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 501 | 1040 | 40.163 | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ స్పేస్ & లిఫ్ట్ | కారిడార్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 2 | 502 | 1040 | 40.163 | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | టాట్ లాట్ | కారిడార్ | ఓపెన్ స్పేస్ & లిఫ్ట్ |
| 3 | 503 | 1360 | 52.521 | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ | టాట్ లాట్ |
| 4 | 504 | 1140 | 44.025 | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ |
| 5 | 505 | 1120 | 43.252 | కారిడార్ | కారిడార్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 6 | 506 | 1025 | 39.584 | కారిడార్ | మెట్లు & ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| 7 | 507 | 1145 | 44.218 | కారిడార్ | కారిడార్ | లిఫ్ట్ & టాట్-లాట్ | మెట్లు & ఓపెన్ స్పేస్ |
| 8 | 508 | 1145 | 44.218 | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | మెట్లు & టాట్-లాట్ | కారిడార్ |
| 9 | 509 | 1120 | 43.252 | ఓపెన్ స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 10 | 510 | 1025 | 39.584 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | లిఫ్ట్ & టాట్-లాట్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ |
| 11 | 511 | 1145 | 44.218 | లిఫ్ట్ & టాట్-లాట్ | కారిడార్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ |
| 12 | 512 | 1145 | 44.218 | మెట్లు & టాట్-లాట్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| | TOTAL | 13450 చ॥అ॥లు | 519.416 | | | | |

Note 1): Wherever NOC is issued by LICHFL from the abovementioned flats and full sale consideration is received to the master collection account i.e, "M/s Swarna Sai Constructions RERA Collection Account Number: 437905000317, ICICI Bank, NAD Branch, Vishkhapatnam" such flats are exempted from the SARFAESI action. Details are:

**LIST OF FLATS NOC ISSUED BY THE LICHFL**

| Sl. No | Flat No. | Built Up Area in Sq.ft | UDS in Sq.yds | East | South | West | North |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 204 | 1140 | 44.025 | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ |
| 2 | 205 | 1120 | 43.252 | కారిడార్ | కారిడార్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 3 | 206 | 1025 | 39.584 | కారిడార్ | మెట్లు & ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| 4 | 207 | 1145 | 44.218 | కారిడార్ | కారిడార్ | లిఫ్ట్ & టాట్-లాట్ | మెట్లు & ఓపెన్ స్పేస్ |
| 5 | 208 | 1145 | 44.218 | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | మెట్లు & టాట్-లాట్ | కారిడార్ |
| 6 | 209 | 1120 | 43.252 | ఓపెన్ స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 7 | 210 | 1025 | 39.584 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ |
| 8 | 212 | 1145 | 44.218 | మెట్లు & టాట్-లాట్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| 9 | 215 | 1435 | 55.417 | లిఫ్ట్ & టాట్-లాట్ | కారిడార్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 10 | 216 | 1435 | 55.417 | మెట్లు & టాట్-లాట్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| 11 | 217 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 12 | 218 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ |
| 13 | 303 | 1360 | 52.521 | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ | టాట్-లాట్ |
| 14 | 304 | 1140 | 44.025 | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ |
| 15 | 305 | 1120 | 43.252 | కారిడార్ | కారిడార్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 16 | 306 | 1025 | 39.584 | కారిడార్ | మెట్లు & ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| 17 | 308 | 1145 | 44.218 | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | మెట్లు & టాట్-లాట్ | కారిడార్ |
| 18 | 310 | 1025 | 39.584 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ |
| 19 | 312 | 1145 | 44.218 | మెట్లు & టాట్-లాట్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| 20 | 314 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | మెట్లు & టాట్-లాట్ | కారిడార్ |
| 21 | 317 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 22 | 406 | 1025 | 39.584 | కారిడార్ | మెట్లు & ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| 23 | 407 | 1145 | 44.218 | కారిడార్ | కారిడార్ | లిఫ్ట్& టాట్-లాట్ | మెట్లు & ఓపెన్ స్పేస్ |
| 24 | 408 | 1145 | 44.218 | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | మెట్లు & టాట్-లాట్ | కారిడార్ |
| 25 | 409 | 1120 | 43.252 | ఓపెన్ స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ |
| 26 | 410 | 1025 | 39.584 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ |
| 27 | 414 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | మెట్లు & టాట్-లాట్ | కారిడార్ |
| 28 | 416 | 1435 | 55.417 | మెట్లు & టాట్-లాట్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| 29 | 506 | 1025 | 39.584 | కారిడార్ | మెట్లు & ఓపెన్ స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| 30 | 507 | 1145 | 44.218 | కారిడార్ | కారిడార్ | లిఫ్ట్& టాట్-లాట్ | మెట్లు & ఓపెన్ స్పేస్ |
| 31 | 508 | 1145 | 44.218 | కారిడార్ & ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | మెట్లు & టాట్-లాట్ | కారిడార్ |
| 32 | 512 | 1145 | 44.218 | మెట్లు & టాట్-లాట్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ స్పేస్ | కారిడార్ |
| 33 | 418 | 1435 | 55.417 | ఓపెన్ స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | ఓపెన్ సెట్‌బ్యాక్‌స్పేస్ | కారిడార్ & ఓపెన్ స్పేస్ |

Note 2): The Borrower/Mortgagor/Guarantor has taken project loan by executing a registered MODT, the entire extent of the land property admeasuring 4259.574 sq.yds project viz"Swarna Sai Enclave" along with the flats which was narrated in the above notice.

Given under my hand and seal on 20th January 2025.
Date : 20.01.2025
Place : Visakhapatnam
Sd/- Authorized Officer
LIC Housing Finance Limited

# జిల్లా కలెక్టర్‌కు ఉత్తమ ఎన్నికల అధికారిగా అవార్డు



శ్రీకాకుళం, జనవరి 25 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఎన్నికల అధికారిగా అవార్డు లభించింది. 2024 ఓటర్ల జాబితా రూపకల్పనలో, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియలో అత్యుత్తమ పనితీరు కనబర్చినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ చేతుల మీదుగా ఈఅవార్డును ప్రధానం చేశారు.15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లాకు చెందిన మరో నలుగురు ఎన్నికల అధికారులు కూడా ఈ అవార్డును అందుకున్నారు. 2024 ఎన్నికల నమోదు ప్రక్రియలో జిల్లా ఎన్నికల అధికారిగా కలెక్టర్, ఆయన బృందం చేసిన కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ అవార్డు జిల్లా అధికారుల కృషికి ఒక గుర్తింపుగా నిలుస్తోంది. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో పాటుజిల్లా నుంచి అవార్డు అందుకున్న వారిలో శ్రీకాకుళం మండలం తహశీల్దార్ సి.హెచ్.గణపతి, పలాస అసెంబ్లీ నియోజకవర్గంలోని బీఎల్‌ఓ ఐ.నీలవేణి, శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గంలోని బిఎల్‌ఓ వంజరాపు జగన్నాధరావు, కల్కరేట్ సి సెక్షన్ టెక్నికల్ సపోర్టర్ ఎం.సత్యనారాయణ కూడా ఉన్నారు.

# గోకర్ణపురం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం

కంచిలి, జనవరి 25 ప్రభాతవార్త



మండలం గోకర్ణపురం గ్రామంలో శనివారం మండల పశువైద్యాధికారి డాక్టర్ టి.శిరీష ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో 34 దూడలకు ఏలిక పాముల నివారణ మందులు తాగించడం, 14 ఆవులకు గర్భకోశ చికిత్సలు, 125 ఆవులకు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామపెద్దలు, సిబ్బంది హరీష్, విజయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా ఇంటర్న్‌షిప్

కంచిలి, జనవరి 25 ప్రభాతవార్త

కంచిలి మండలంలో ఇంటర్న్‌షిప్ కార్యక్రమం తూతూ మంత్రంగా సాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాల్లో పదవ తరగతి విద్యార్హత పైబడి 21 నుంచి 24 సంవత్సరాల వయస్సు గల విద్యార్థినీ విద్యార్థుల కోసం ఈ కార్యక్రమం చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ అధికారులు మాత్రం ఈ కార్యక్రమానికి తూతూ మంత్రంగా సాగిస్తున్నారు. విద్యార్థిని విద్యార్థుల ఆధార్‌కార్డు, విద్యార్హత ధృవీకరణ పత్రాలు, ఆధార్‌కార్డుకు లింకు చేయబడిన మొబైల్ నెంబర్, మెయిల్ ఐడితో మండలం దగ్గరలో గల సచివాలయం 2లో నమోదు కోసం ఎటువంటి ప్రచారాలు చేపట్టకపోవడంతో మండలం గల విద్యార్థిని విద్యార్థులు చాలా ఇబ్బందులు పడ్డారు. ఎటువంటి సమాచారం లేకపోవడంతో ఆందోళన చెందారు. అసలే ఒక పక్క ఉద్యోగులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమానికి ప్రచారం లేకపోవడంతో ప్రతి ఒక్కరు విమర్శలు గుప్పిస్తున్నారు.

# అల్టిమేర్ కేర్ ఆవిష్కరణ

టెక్కలి, జనవరి 25 ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ ఆరోగ్య బీమా సంస్థలలో ఒకటైన కేర్ హెల్త్ ఇన్సురెన్స్, ఆరోగ్య కవరేజీలో కొత్త ప్రమాణాలను నిర్దేశించడానికి రూపొందించబడిన ఒక అద్భుతమైన ఆరోగ్య బీమా పాలసీ అల్టిమేట్ కేర్‌ను తీసుకు వచ్చినట్లు ప్రకటించింది. ఊహించని వైద్య అత్యవసర పరిస్థితుల సమస్యలను పరిష్కరించడానికి రూపొందించబడిన విస్తృత ప్రయోజనాలను అల్టిమేట్ కేర్ మిళితం చేస్తోంది మరియు ఆరోగ్యంగా ఉన్నందుకు మీకు బహుమతులు ఇస్తోంది. అల్టిమేట్ కేర్ మనీ బ్యాక్ ఫీచర్‌తో సహా విస్తృతమైన ఆరోగ్య కవరేజీని అందిస్తోంది. ఇక్కడ పాలసీదారులు ఆరోగ్యంగా ఉండటానికి రివార్డ్ పొందుతారు. ప్రతి 5 క్లెయిమ్ ఫ్రీ సంవత్సరాల తర్వాత కంపెనీ మొదటి సంవత్సరం బేస్ ప్రీమియంను తిరిగి చెల్లిస్తోంది. దీని లాయల్టీ బూస్ట్ 7 క్లెయిమ్ ఫ్రీ సంవత్సరాల తర్వాత మొదటి పాలసీ సంవత్సరం ఇన్స్యూర్ చేసిన మొత్తంకి సమానమైన అదనపు బీమా మొత్తాన్ని అందిస్తోంది.

# ఎన్నాళ్లో వేచిన హృదయం ప్రారంభం

అరసవిల్లి, జనవరి 24 ప్రభాతవార్త

ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్‌తో ఆకట్టుకుంటున్న జీ తెలుగు మరో కొత్త సీరియల్‌తో ప్రేక్షకుల ముందుకు రానుందని ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచిన హృదయం జనవరి 27న ప్రారంభం కానుందని మీడియా ప్రతినిధి తెలిపారు. బాధ్యతలు, బంధాలే ప్రధానంగా సాగే అందమైన ప్రేమకథ ఎన్నాళ్లో వేచి హృదయం సోమవరం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2.30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్నదని అన్నారు. ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ త్రిపుర (తన్వియ) అనే స్కూల్ టీచర్, వ్యాపారవేత్త అయిన బాలకృష్ణ (చందు గౌడ) మధ్య సాగే కథతో రూపొందుతోంది. చందు గౌడ, తన్వియ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, ముంతాజ్, లక్ష్మణ్, ఉమ, కౌశల్, ప్రసాద్, కరాటే కల్యాణి, విశ్వ ఇతర పాత్రల్లో నటిస్తున్నారని అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో కథ సాగుతుందన్నారు.

# సెబీ వద్ద డీఆర్‌హెచ్‌పి దాఖలు

ఎచ్చెర్ల, జనవరి 25 ప్రభాతవార్త

కెంట్ ఆర్వో సిస్టమ్స్ లిమిటెడ్ తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పి) మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి)తో ఫైల్ చేసింది. ప్రారంభ పబ్లిక్ ఆఫర్ ద్వారా ఈక్విటీ షేర్ క్యాపిటల్ ఆఫర్ ద్వారా నిధులను సేకరించాలని కంపెనీ యోచిస్తోంది. మొత్తం ఆఫర్ సైజులో ఆఫర్ ఫర్ సేల్ 10,094568 ఈక్విటీ షేర్‌లను కలిగి ఉంటుంది. ఇందులో ప్రమోటర్ సెల్లింగ్ షేర్ హోల్డర్‌ల ద్వారా ఒక్కో షేర్ రూ.1ముఖ విలువ ఉంటుంది. బ్రాండ్ కెంట్ బాగా స్థిరపడింది. భారతదేశంలో వాటర్ ప్యూరిఫైర్ ఉత్పత్తి విభాగంలో రివర్స్ ఆస్మోసిస్ (ఆర్‌ఓ) సాంకేతికతను పరిచయం చేయడంలో అగ్రగామిగా గుర్తించబడింది. సంవత్సరాలుగా కంపెనీ తన ఉత్పత్తి పరిధిని వాటర్ ప్యూరిఫైయర్ ఉత్పత్తి విభాగంలో విస్తరించింది.

# ఓటు హక్కు దేశానికి గొప్ప శక్తి

సంతకవిటి, జనవరి 25 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మందరాడలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉరిటి రవిశంకర్, స్కౌట్ మాస్టర్ గడే అప్పలనాయుడు ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ మరియు మానవహారాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గడే అప్పలనాయుడు మాట్లాడుతూ ఓటుహక్కు చాలా విలువైనదని దాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఓటుహక్కు దేశానికి గొప్ప శక్తి అని, ఓటు అనేది బుల్లెట్ కంటే శక్తివంతమైనదని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఓటు అనేది మన తలరాతను మారుస్తుందని చెబుతూ విద్యార్థులను, గ్రామస్తులను అవగాహన పర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పల్లి గౌరినాయుడు, ఎం.శ్రీనివాసరావు, రాకోటి శ్రీనివాసరావు, పోతురాజు సీతారాం, గెడ్డపు పాపారావు, వావిలపల్లి వెంకటరమణ, సచివాలయం సిబ్బంది, కింతలి పాపారావు, వీఆర్వో ఏవి సత్యనారాయణ పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన

రేగిడి, జనవరి 25 ప్రభాతవార్త

15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం జిల్లా వాఖ శ్రీశ్రీ కళావేదిక ప్రధాన కార్యదర్శి వావిలపల్లి రాజారావు మాస్టారు ఓటు ప్రాముఖ్యత గురించి పలువురు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారావు మాస్టారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు ఓటు యొక్క ఆవశ్యకతను, బాధ్యతను వివరించారు. ఓటు నమోదు మరియు దాని వినియోగం పట్ల యువత యొక్క ప్రాధాన్యతను తెలిపారు.




తహశీల్దార్ ఎం.రమేష్ ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఏర్పాటై 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు.( ప్రభాతవార్త-కంచిలి)

# ఆదివాసి సాంస్కృతిక గోడపత్రిక ఆవిష్కరణ



సీతంపేట, జనవరి 25 ప్రభాతవార్త

ఆదివాసి సాంస్కృతిక మహోత్సవం గోడపత్రికను ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి శనివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఫిబ్రవరి 5, 6 తేదీల్లో రాజమండ్రిలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఎన్‌టిఆర్ కన్వెన్షన్ ఆడిటోరియంలో ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఆదివాసి సాంస్కృతిక మహోత్సవాలు జరుగుతాయన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు కె.అక్కులప్పనాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.భగవాన్, మన్యం జిల్లా అధ్యక్షులు జి.భవానీప్రసాద్, సెక్రటరీ డి.వెంకటరమణ, చిన్న నాయక్, ఐటీడీఏ ఏపీఓ జి.చినబాబు, జిల్లా గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ అన్నదొర, తదితరులు పాల్గొన్నారు.

# సిరుసువాడలో ఉచిత పశువైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే

కొత్తూరు, జనవరి 25 ప్రభాతవార్త



కొత్తూరు మండలం సిరుసువాడ గ్రామంలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇందులో భాగంగా పశువులకు ట్యాగింగ్ చేయించుకోవాలని సూచించారు. ప్రధానంగా పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలని అప్పుడే ఎటువంటి వ్యాధులు రాకుండా నివారించవచ్చని, పాడి పశువుల పెంపక రైతులకు పశు వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పవువైద్య సిబ్బందికి ఎమ్మెల్యే ఎంజీఆర్ ఆదేశించారు. అనంతరం పాడి రైతులకు మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వెంట తెదేపా నేతలు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, అగతముడి అరుణ్‌కుమార్‌లతో పాటు డిడి ఏ.హెచ్ శ్రీకాకుళం డాక్టర్ పి.రామ్మోహనరావు, ఈఓ డిఎల్ డిఏ సిహెచ్ సత్యప్రకాష్, ఏడి డిఎల్ డాక్టర్ కిషోర్‌కుమార్, డాక్టర్ సిహెచ్ సుబ్రహ్మణ్యం, ఏడి సరుబుజ్జిలి, డాక్టర్ జి.నారాయణరావు ఏడి కొత్తూరు, డాక్టర్ బి.శ్రీనివాసరావు ఏడీ సీతంపేట, డాక్టర్ పి.అనిల్ వి.ఏ.ఎస్ కొరసవాడ, డాక్టర్ టి.హరికృష్ణ, వీఏఎస్ మెట్టూరు మరియు ఇతర పశుసంవర్ధక శాఖ అధికారులు, సిరుసువాడ గ్రామ పాడి రైతులు, గ్రామస్తులు, తెదేపా నేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# రిక్త హస్తాలతో దావోస్ నుంచి బాబు

## సుమారు 90 కోట్లు బూడిదపాలు -వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్

ఆముదాలవలస, జనవరి 25 ప్రభాతవార్త



దావోస్ పర్యటనకు సుమారు నెల రోజులు ముందు నుంచే చంద్రబాబు తన ఎల్లో మీడియా చేసిన హడావుడి సాదాసీదాగా లేదని, తీరా చూస్తే దావోస్ నుంచి రిక్తహస్తాలతో చంద్రబాబు వెనుదిరిగారని ఇది తన ఘోర వైఫల్యానికి నిదర్శనం అని, దీనికై సుమారు 90 కోట్లు బూడిద పాలైందని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. తన ఎల్లో మీడియాతో విజనరీ అని బాకాలు ఊదించుకున్న బాబు దావోస్ నుంచి ఎటువంటి పెట్టుబడులు తీసుకు రాలేకపోవడం నిజంగా శోచనీయం. పక్క రాష్ట్రం తెలంగాణ సుమారు 1లక్షా 35 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు ఆకర్షించగలిగిందని, మన రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కక్ష సాధింపులపై పెట్టిన శ్రద్ధ పాలనపై లేదని, గత సారి మొదటిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన జగన్మోహన్‌రెడ్డి తన మొదటి ప్రయత్నంలోనే సుమారు 1లక్షా 70వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించారని అప్పట్లో పవన్‌కళ్యాణ్ దీనిపై స్పందిస్తూ స్వదేశీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి కోట్లు ఖర్చుపెట్టి దావోస్ వరకు వెళ్లాలా! అంటూ ఎద్దేవా చేశారని మరి ఏ ఒప్పందాలు లేకుండా సుమారు 90 కోట్లు ఖర్చు పెట్టి రిక్తహస్తాలతో తిరిగొచ్చిన చంద్రబాబుపై ఇప్పుడు ఏమీ మాట్లాడడం లేదని రవికుమార్ విమర్శించారు. చంద్రబాబు తన కుమారుడు లోకేష్‌ని ఎప్పుడూ బాకీలు పెట్టి లోపే తమ ఎల్లో మీడియా ఏం రాయలో తెలియని దిక్కు తోచక అయోమయంలో ఉందని చింతాడ రవికుమార్ ఎద్దేవా చేశారు.

# ఘనంగా ముందస్తు గణతంత్ర దినోత్సవ వేడుకలు



నరసన్నపేట, జనవరి 25 ప్రభాతవార్త

నరసన్నపేటలోని పలు వీధుల్లో శనివారం జాతీయ ఓటర్ దినోత్సవం, పర్యాటక దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీజ్ఞానజ్యోతి స్కూల్‌లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి దేశం కోసం పోరాడిన నాయకుల యొక్క విశిష్టతను తెలియజేశారు. అలాగే ముందస్తు గణతంత్ర దినోత్సవ వేడుకలను వివిధ జాతీయ నాయకుల వేషధారణలతో చిన్నారులు అలరించారు. ముఖ్యఅతిథిగా నరసన్నపేట ఎక్సైజ్ ఎస్సై గురుమూర్తి, సీనియర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు రాంబాబు, వార్డు మెంబర్ రామారావు, స్కూల్ మేనేజ్‌మెంట్ బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యన్నారాయణ, పాగోటి లక్ష్మీ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలు పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పని చేయాలి

## రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, జనవరి 25 ప్రభాతవార్త

ప్రజాసమస్యలు పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పని చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన కోటబొమ్మాళి పార్టీ కార్యాలయంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తమ వినతులను ఆయనకు అందజేశారు. వచ్చిన వినతులను స్వయంగా పరిశీలించి గ్రీవెన్స్‌కు హాజరైన రెవెన్యూ, ఇరిగేషన్, రహదారులు, పంచాయతీ, విద్యుత్‌శాఖ అధికారులకు అక్కడికక్కడే ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా ఆదేశించారు. ప్రజల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా రబీలో సాగు చేసేందుకు రైతులు సాగునీరు అందించాలని మంత్రిని కోరారు. కోటబొమ్మాళి మండలం తెంబూరు మీదుగా ఉన్న అసర్లసాగర్ నుంచి నీరు విడుదల చేయాలని కోరారు. వెంటనే ఇరిగేషన్ అధికారులతో చరవాణితో మాట్లాడి మైనర్ ఇరిగేషన్ నుంచి నీరు విడుదల చేయాలని ఆదేశించారు. సుమారు 10 గ్రామాలకు రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు. అలాగే ఒప్పంద అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, తెదేపా నాయకులు పీరుకట్ల విశ్వప్రసాద్, బగ్గు లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.



# రహదారి నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

ఇచ్ఛాపురం, జనవరి 25 ప్రభాతవార్త

రహదారి నిబంధనలు ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.గోవిందరాజు అన్నారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా డ్రైవర్లకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత గురించి, ట్రాఫిక్ నిబంధనలు గురించి వివరించారు. నూతన మోటార్ వాహన చట్టం గురించి తెలియజేశారు. ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్లకు నిబంధనలు గురించి ప్రత్యేక అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణభారతి విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి, శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి, సత్యసాయి స్కూల్ కరస్పాండెంట్ రిక్కి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలి

ఇచ్ఛాపురం, జనవరి 25 ప్రభాతవార్త

రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కాపాడాలని బిజెపి జిల్లా ట్రేడ్ సెల్ కన్వీనర్ జి.సాయికామేష్ కోరారు. ఆయన బస్టాండ్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి నాయకులు, కార్మికులు, విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆర్టికల్ 370 రద్దు, జిఎస్‌టి బిల్లు విధానాలను అమలు చేశారని, ట్రిబుల్ తలాక్ బిల్లు ప్రవేశపెట్టారని, అగ్రవర్ణాల కులాల్లో ఉన్న నిరుపేదలకు 10శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును తీసుకు వచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు మంగి లక్ష్మి, నందిని, శశి, కాళి, సాలిన ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.



# పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కోటబొమ్మాళి, జనవరి 25 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఉచితంగా నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారులు డాక్టర్ లచనేని కిరణ్‌కుమార్, ఎం.ప్రజు చైతన్యలు అన్నారు. మండలంలో గల తాటిపర్తి, దుప్పిలపాడు గ్రామాల్లో వనివారం ఉచిత పశువైద్యశిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా 104 గొర్రెలకు, 79 మేకలకు నట్టల నివారణ మందులు, 651 గొర్రెలకు, 113 మేకలకు అమ్మవారు టీకాలు, 346 కోళ్లలో కొక్కెరవ్యాధి నివారణ టీకాలు వేశారు. అలాగే అనారోగ్యంతో ఉన్న 18 పశువులకు, 10 ఎదకు రాని ఆవులకు, 13 చూడి పశువులకు, 7 చూడి నిలవని పశువులకు గర్భస్థ పరీక్షలు చేశారు. గతంలో వేయని పశువులకు 12 జబ్బవాపు, 23 గొంతువాపు, 09 ముద్దచర్మవ్యాధి, 11 గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు బి.రాంబాబు, సీహెచ్.రాంబాబు, గ్రామపెద్దలు మెండ అప్పారావు, కూన జనార్ధనరావు, మెండ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం

కవిటి, జనవరి 25 ప్రభాతవార్త

ఎస్‌విజె డిగ్రీ కాలేజీ యూనిట్ 1 మరియు 2 విద్యార్థులు జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఎస్‌విజె డిగ్రీ కళాశాల ఆవరణ నుంచి కవిటి బస్టాండ్ వరకు ఓటర్లు నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. కవిటి బస్టాండ్‌లో మానవహారం నిర్వహించారు. ఓటర్ల ప్రతిజ్ఞ విద్యార్థులచే నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కవిటి తహశీల్దార్ బి.మురళీమోహన్, కవిటి ఎండిఓ కె.శ్రీనివాసరావు, కవిటి ఎస్సై రవివర్మ మాట్లాడుతూ మనది పెద్ద ప్రజాస్వామ్య దేశమని 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటు నమోదు చేసుకోవాలని ఓటును న్యాయబద్ధంగా చేయాలని ప్రజాస్వామ్యంలో ఎన్నికలు నిర్వహించడంలో యువత కీలకంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విజె డిగ్రీ యూనిట్ 1 మరియు 2 వాలంటర్లు ప్రిన్సిపాల్ ఎం.భాస్కరరావు, పీఓలు రా.మహేష్ గా.జగన్నాయకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# ప్రాథమికోన్నత పాఠశాలలను యధావిధిగా కొనసాగించాలి

వీరఘట్టం, జనవరి 25 ప్రభాతవార్త

మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేసిది. ఈ మేరకు శనివారం విలేకర్లకు పత్రికా ప్రకటన జారీ చేశారు. 6, 7, 8 తరగతుల 30 రోలు దాటిన ఎం.వి.పురం, హుస్సేన్‌పురం, పి.వి.ఆర్‌పురం యుపి పాఠశాలలను యధావిధిగా కొనసాగించాలన్నారు. అలాగే ఉన్నత పాఠశాలకు మూడు కిలోమీటర్లు దూరం దాటి ఉన్న గడగమ్మ, కిమ్మి, చిదిమి, తూడి యూపీ పాఠశాలలను యధావిధిగా కొనసాగించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని యుటిఎఫ్ కార్యదర్శి మజ్జి పైడిరాజు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కురమాన గోవిందరావు, బోనంగి దుర్గాప్రసాద్‌లు కోరారు.

# వరి నూర్పిడిలతో విద్యుత్ సరఫరాకు అంతరాయం

## రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



ఆముదాలవలస, జనవరి 25 ప్రభాతవార్త

పొలాల్లో రైతులు యంత్రాలతో వరికుప్పలు నూర్పిడి చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించకపోవడం వలన విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఈఈ పైడి యోగేశ్వరరావు శనివారం తెలిపారు. పొలాల్లో ధాన్యాన్ని నూర్పిడి యంత్రాల ద్వారా చేసే సమయంలో ఎండు గడ్డి, గాలివలస విద్యుత్ 11 కెవి, 33 కెవి వైర్లుపై పడి ఉంటున్నాయి. దీని వలన రాత్రి వేళల్లో మంచు తాకిడితో విద్యుత్ వైర్లుపై ఉన్న ఎండు గడ్డి వలన షార్ట్ సర్క్యూట్ జరిగి బ్రేక్ డౌన్ కారణంగా వినియోగదారులకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది. రైతులు నూర్పిడి యంత్ర వాహనదారులు వరి పంటను నూర్పిడి చేసే సమయంలో విద్యుత్ వైర్లు వైపు కాకుండా వేరొక మార్గం వైపు నూర్పిడి చేస్తే తీగలపై గడ్డి నిల్వ ఉండదు. రైతులు ఈ సమస్యను గుర్తించి నూర్పిడి చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇప్పటికే గ్రామాల్లో విద్యుత్ సిబ్బందితో నూర్పిడి చేసే సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రైతులు సహకరించి ప్రమాదాలకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు పాటించి వరి నూర్పిడి చేసుకోవాలని సూచించారు.

# ఓటు హక్కుపై చైతన్యం

హిరమండలం, జనవరి 25 ప్రభాతవార్త



సామాన్యుడి చేతిలోని వజ్రాయుధం ఓటు అని తహశీల్దార్ ఎన్.హనుమంతరావు, ఎంపీడీఓ ఆర్.కాళీప్రసాదరావులు అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని హిరమండలం ఏబీ రహదారిపై శ్రీరామేశ్వరి డిగ్రీ కళాశాల, హిరమండలం ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు, ప్రజా ప్రతినిధులతో ర్యాలీ జరిగింది. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కాళీప్రసాద్, తహశీల్దార్ హనుమంతరావులు మాట్లాడుతూ నచ్చిన అభ్యర్థిని పాలకులుగా ఎన్నుకునే అవకాశం ఓటు హక్కు ద్వారానే లభిస్తుందని తెలిపారు. ఓటరుగా దేశ రాజకీయ వ్యవస్థనే మార్చే అవకాశం ఉన్నందున మనమందరం గర్వించాలన్నారు. ఓటుహక్కు నమోదు వినియోగంపై అవగాహన కల్పించే దిశగా యేటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఓటు హక్కుపై చైతన్యం కలిగి సరైన ప్రజాప్రతినిధులను, ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీటీ కె.బాలకృష్ణ, ఆర్ఐ ఉమామహేశ్వరరావు, సర్పంచ్‌లు, వీఆర్వోలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గత ఐదు సంవత్సరాల నుంచి పాతపట్నం నుంచి మెళియాపుట్టి వెళ్లే ఆల్ ఆంధ్ర రోడ్డు దుస్థితిపై పరిష్కార మార్గం కోసం వేచి చూస్తూ నిత్యం ఆ రహదారిపై ప్రయాణించే వాహనదారులు సురక్షితంగా ప్రయాణించేందుకు ఎట్టకేలకు మోక్షమార్గం వచ్చిందనడానికి నిదర్శనమే నేడు ప్రారంభమైన ఆల్ ఆంధ్ర రోడ్డు మార్గంలో మరమ్మతు పనులు. (ప్రభాతవార్త-మెళియాపుట్టి)

**CHANGE OF NAME**

I, **GOWRI** Wife of No: 15782396X, Rank :HAV, Name : **BHANUMURTHY GULIVINDALA** Residing AT Village, Post NAVAGAM, Thesil PALAKONDA, Dist - SRIKAKULAM, State ANDHRA PRADESH - 532462, Have changed my name from **GOWRI** to **GULIVINDALA GOWRI** vide affidavit No:0026949883, Dated: 24.01.2025, advocate, **Routhu Satyanarayana.**

**CHANGE OF NAME AND DATE OF BIRTH**

I, **APPALANARASAMMA** Mother of No: 15782396X, Rank : HAV, Name : **BHANUMURTHY GULIVINDALA** Residing at Village, Post NAVAGAM, Thesil PALAKONDA, Dist- SRIKAKULAM, State ANDRA PRADESH -532462. Have changed my name from **APPALA NARASAMMA** to **GULIVINDALA APPALANARASAMMA** & Date of birth from **1.7.1963** to **1.1.1964** vide affidavit No:0026949884, Dated: 24.01.2025, advocate, **Routhu Satyanarayana**

**CHANGE OF NAME**

I, Service No: 15782396X, Rank :HAV, Name : **BHANUMURTHY GULIVINDALA** Residing AT Village,Post NAVAGAM, Thesil PALAKONDA, Dist- SRIKAKULAM, State ANDHRA PRADESH - 532462, Have changed my Daughter name from **GULIVINDALA LIKHITA D/o BHANUMURTHY** to **GULIVINDALA LIKHITA D/o GULIVINDALA BHANUMURTY** vide affidavit No:0026949885, Dated: 24.01.2025, advocate, **Routhu Satyanarayana.**

**CHANGE OF NAME**

I, **Abdul Yunas, S/o Late Abdul Jabar,** Muslim, aged 61 years, residing at D.No. 12-17-76, Z.P Road, Kaki Street, Srikakulam Town & District, Andhra Pradesh-532001. Have changed my name from **YUNAS** (old name) to **ABDUL YUNAS** (new name) shall henceforth be known as **ABDUL YUNAS** for all purposes.

**CHANGE OF NAME**

I, Service No: 15782396X, Rank : HAV, Name : **BHANUMURTHY GULIVINDALA** Residing AT Village, Post NAVAGAM, Thesil PALAKONDA, Dist - SRIKAKULAM, State ANDHRA PRADESH - 532462, Have changed my son name from **JAYA PRAKASH** to **GULIVINDALA JAYAPRAKASH** vide affidavit No:0026949886 Dated: 24.01.2025, advocate, **Routhu Satyanarayana.**

# విద్యార్థి నాని మృతితో గ్రామంలో విషాద ఛాయలు



గరివిడి జనవరి 25 ప్రభాతవార్త :

ఇంజనీరింగ్ విద్యార్థి మీసాల నాని మృతితో కందిపేటలో విషాదం అలుముకుంది. నాని ఇంట రోదనలు మన్నునంటాయి. నాని తల్లిదండ్రులు కుమారుని మృతదేహాన్ని చూసి దిక్కులు పిక్కటిల్లే విధంగా రోదనలు ఆ గ్రామంలో మార్మోగాయి. ఒక్కగానొక్క కుమారుడుని ఇంజనీర్‌గా చూద్దామనుకున్న ఆ తల్లిదండ్రులు తన కొడుకుని విగత జీవిగా చూసి తల్లడిల్లిపోయారు. పండుగ శెలవులకు ఇంటికి వచ్చి వెళ్ళిన కొద్ది రోజుల్లోనే కుమారుడు మృత్యువాత పడిన వార్త ఆ కుటుంబంలో విషాదం నింపింది. కన్న కొడుకు కోసం రెక్కలు ముక్కలు చేసుకుని రేయింబవళ్లు శ్రమిస్తూ చదివిస్తున్న ఆ తల్లిదండ్రులు రోదనలు మిన్నునంటాయి. కొడుకు పార్దీవ దేహం ముందు ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తీరు అక్కడి వారిని కంటతడి పెట్టించింది. మండలంలోని కందిపేటకు చెందిన మీసాల నాని అనే విద్యార్థి విశాఖపట్నం జిల్లా కొమ్మాది గాయత్రి ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతూ ఆరుగురు మిత్రులతో కలిసి ఆనందపురం మండలం గంభీరం రిజర్వాయర్‌లో ఈతకు దిగి మృత్యువాత పడ్డాడు. తల్లిదండ్రులు మీసాల విజయలక్ష్మి, దాలినాయుడు కంది పేటలో వ్యవసాయం చేస్తూ చాలీచాలని పైసలతో పూట గడుపుతూ, కన్నకొడుకుని ఇంజనీరుగా చూడాలని కలలు కన్నారు. కొడుకు ఇంజనీరుగా వస్తాడనుకున్న సమయంలో విగతజీవిగా రావడంతో తల్లిదండ్రులు కలలు ఆవిరై పోయాయి. కొడుకు దూరమై పోయాడు. ఆకలి తీర్చేకొడుకు అనంత లోకాలకు వెళ్లడంతో తల్లిదండ్రులు విజయ లక్ష్మి, దాలినాయుడులు వేదన, రోదనలతో కందిపేటలో విషాదం అలుకుముంది. తన తోటి విద్యా ర్థులు, మిత్రులు బంధువులు కుటుంబీకులు రాజకీయ నాయకులు, ప్రముఖులు రాకతో ఆ గ్రామంలో గల ప్రతి ఒక్కరిలో విషాదం చోటు చేసుకుంది. వేలాది మంది ఆప్తులు, బందుమిత్రులు, రాజకీయ ప్రముఖులు, అశ్రునయనాల మధ్య శనివారం నాని అంత్యక్రియలు స్వగ్రామమైన కందిపేటలో జరిగాయి.

# ఘనంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం

మెరకముడిదాం, జనవరి 25 ప్రభాతవార్త :




మండలంలో రెవెన్యూ తహాశీల్దార్ కార్యాలయం సోమలింగాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా జరిగింది. మండల రెవెన్యూ తహాశీల్దార్ అజు రఫీజాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఓటర్ల దినోత్సవంలో మానవహారంగా ఏర్పడి ఓటు హక్కుపై అవగాహన, ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. అదేవిధంగా గరుగుబిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎంపటిసి చిరంజీవినాయుడు, ఎస్టీసెల్ అధ్యక్షుడు వరపుల శంకరరావు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు.

# దివ్యాంగుల ఆశ్రమానికి ఆహార వస్తువులు అందజేత

కొత్తవలస, జనవరి 25 ప్రభాతవార్త :



స్థానిక ఆంజనేయపేటలో ఉన్న చైతన్య దివ్యాంగుల ఆశ్రమానికి శనివారం శ్రీకాకుళం జిల్లా ఆముదావలసకు చెందిన పి.వి .రమేష్, 65 వేల ఖర్చుతో నెల రోజులకు సరిపడే ఆహార వస్తువులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా పి.వి.రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఇటువంటి సంస్థకు సహాయం చేయండి చాలా ఆనందగా ఉందన్నారు. వ్యవస్థాపకులు బోజంకి సన్యాసిరావు, దివ్యాంగ విద్యార్థులు, ప్రిన్సిపాల్ బి.ఎ.నాయుడు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ విద్యార్థి అదృశ్యం

దత్తిరాజేరు, జనవరి 25 ప్రభాతవార్త :

మండలంలోని వంగర గ్రామానికి చెందిన దత్తి చైతన్య కనిపించడం లేదని తండ్రి దత్తి నారాయణప్ప లనాయుడు పెద మానాపురం పోలీస్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లిమర్ల మండలం కొండ వెలగాడ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతూ సంక్రాంతి పండుగ శెలవులకు స్వగ్రామం వంగర గ్రామానికి వచ్చి తిరిగి సోమవారం కళాశాలకి బయలుదేరి వెళ్ళాడు. బుధవారం కళాశాలలో జాయిన్ అయి గురువారం సాయంత్రం నుంచి కళాశాలలో కనిపించడం లేదని కళాశాల ప్రిన్సిపల్ తల్లిదండ్రులకు ఫోన్ చేశారు. వెంటనే కుటుంబ సభ్యులు బంధువులందరికీ ఫోన్ చేస్తూ కళాశాల యాజమాన్య సిబ్బంది అందరూ వెతుకుతున్నామని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి విద్యార్థి అచూకీ తెలిసిన వెంటనే సమాచారం అందిస్తామని తల్లిదండ్రులకు తెలిపారు.

# జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలో కురుపాం విద్యార్థులు ద్వితీయస్థానం

కురుపాం, జనవరి 25 ప్రభాతవార్త




జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో జరిగిన వకృత ్వ పోటీలో కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి గెలుపొందినట్లు ప్రదానోపాధ్యా యులు తోట శంకరరావు తెలియజేశారు. మండల స్థాయిలో ప్రధమ స్థానం సాధించిన పదోతరగతి విద్యార్థులు శశిశ్రీ, రిషిత పార్వతీపురంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం సాధించారని తెలిపారు. శనివారం పార్వతీపురం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో ఫీల్డ్ సర్టిఫికేట్లు అందుకున్నారని తెలిపారు. అలాగే కురుపాం తహాశీల్దార్ కార్యాలయంలో జరిగిన ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు తహాశీల్దార్ బహుమతులు అందజేశారు.

# పటిష్ఠ ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు కీలకం




పార్వతీపురం, జనవరి 25 ప్రభాతవార్త :

దేశ పటిష్ట ప్రజాస్వామ్య నిర్మాణానికి ఓటు హక్కు ఎంతో కీలకమని జిల్లా కలెక్టర ఎ.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని ఆర్.సి.ఎం కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ప్ల కార్డులను ప్రదర్శించి ఓటు హక్కు కాదు మన బాద్యత కూడా నిజాయితీగా ఓటు వేయండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి నినాదాలతో విద్యార్థినీ విద్యార్థులు చైతన్య ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటిష్ట ప్రజాస్వామ్యా వ్యవస్థకు ఓటు హక్కు అనే ఆయుదాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు పౌరుల బాద్యతలను గుర్తు చేసి స్ఫూర్తి నింపేందుకు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. ఉన్నత విద్య కోసం వేరే ప్రాంతాలకు వెళ్ళే యువత ఓటర్లుగా నమోదు కావాలని సూచించారు. యువత ఓటుహక్కు నమోదుతో పాటు ఓటు హక్కు లేని వారికి ఓటర్‌గా నమోదు చేయడంలో బాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సీనియర్ సిటిజన ఓటర్లను సన్మానించారు. 18 ఏళ్ళు నిండిన యువతకు ఫొటో ఓటరు గుర్తింపు కార్డులను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కొత్త ఓటర్లు నమోదులో సమర్థవంతంగా పనిఏసిన ఓఎల్‌ఒలను ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, డిబేట్, చిత్రలేఖనం, ఉపన్యాసం వంటి పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా దృవపత్రాలను జ్ఞాపికలను అందజేశారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, కె.ఆర్.ఆర్.సి ప్రత్యేక ఉప కలెక్టర సి.దర్మ, చంద్రారెడ్డి, తహాశీల్దార్ జె.జయలక్ష్మి ఉప తహాశీల్దార్ పి.కిరిటి, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీకాలనీలో తాగునీటి ఎద్దడి

మక్కువ, జనవరి 25 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో బీసీ కాలనీ గత నాలుగు రోజులుగా తాగునీటి కోసం కటకటలాడుతున్నారు. బీసీ కాలనీలో గత నాలుగు రోజులుగా కొళాయిలు రాకపోవడంతో కాలనీ ప్రజలంతా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. వేసవి కాలం రాకముందే తాగునీటి కోసం ఇబ్బంది పడాల్సి వస్తుందని కాలనీవాసులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బీసీ కాలనీ కొళాయిలను మరమ్మతు చేయించి నీరు ఇప్పించాల్సిందిగా బీసీ కాలనీ వాసులు కోరుకుంటున్నారు.

# మున్సిపల్ కార్మికునికి కన్నీటి వీడ్కోలు



సాలూరు, జనవరి 25 ప్రభాతవార్త

సాలూరు పురపాలక సంఘం కార్మికుడు ప్రమాదవశాత్తూ వేగావతి నదిలో మునిగిపోయి మృతి చెందడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ, అధికారులు అలాగే సిబ్బంది శనివారం మున్సిపల్ కారా ్యలయం ఆవరణలో తుపాకుల శివశంకర్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి సంతాపం తెలిపారు. పట్టణ గాంధీనగర్‌కు చెందిన శివశంకర్ ఇలా ఆకస్మాత్తుగా మరణించడంతో వారి కుటుంబ సభ్యులు శోసముద్రంలో మునిగిపోయారు. మున్సిపల్ చైర్మన్ అధికారులు శివశంకర్ కుటుంబ సభ్యులకు చైర్మన్ ధైర్యం చెప్పి వారికి ప్రగాడ సానుభూతి తెలియజేశారు. ఇన్‌చార్జి శానటరీ ఇన్‌స్పెక్టర్ రాజీవ్, మేనేజర్ శివప్రసాద్, రాంగోపాల్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 69 మద్యం బాటిళ్లతో ఒకని అరెస్టు

గజపతినగరం, జనవరి 25 ప్రభాతవార్త



స్థానిక చంపావతి బ్రిడ్జి సమీపంలో 69 మద్యం బాటిల్స్‌తో ఎస్.ఐ కె.లక్ష్మణరావు తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. గజపతినగరంలోని వైన్‌షాప్ నుంచి దేవుపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ అనే వ్యక్తి శుక్రవారం అర్థరాత్రి 12 గంటల సమయంలో కొనుగోలు చేసి సైకిల్‌పై తీసుకెళుతుండగా పోలీసులకు పట్టుబడ్డాడు. దీంతో వెంకటరమణను అరెస్టు చేసి మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు నిమిత్తం కోర్టుకు తరించినట్లు ఎస్.ఐ కె.లక్ష్మణరావు తెలిపారు.

# ఓటు హక్కు వజ్రాయుధం కంటే బలమైంది




చీపురుపల్లి, జనవరి 25 ప్రభాతవార్త

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుదం కంటే బలమైంది శక్తివంతమైందని చీపురుపల్లి ఆర్డీవో బి.సత్యవాణి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలో పలు కళాశాల పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో బారీ ఎత్తున జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆర్డీఒ బి.సత్యవాణి తహశీల్దార్ ఎం.రాజారావు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. తహశీల్దార్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాఈ మూడు రోజు జంక్షన్ మీదుగా గాంధీ బొమ్మ జంక్షన్ వరకు సాగింది. ఈ ర్యాలీలో బుల్లెట్ కంటే బ్యాలెట్ బలమైంది. ఓటు మన హక్కు ప్రజాస్వామయంలో ఓటు వజ్రాయుదం వంటిదంటూ పలు నినాదాలు చేశారు. స్థానిక కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథగా పాల్గొన్న ఆర్డీవో బి.సత్యవాణి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్క వజ్రాయుధం వంటిదని ప్రతి ఓటరు ఓటు హక్కును సద్వినియోగపరుచుకోవాలని ఆమె కోరారు. ఓటు హక్కు ద్వారా ప్రభుత్వాలు మార్పు చెందుతాయని ఆమె అన్నారు. అలాగే సీనియర్ ఓటర్లను సన్మానించారు. తహశీల్దార్ ఎస్.రాజారావు రెవెన్యూ అధికారులు పలు కళాశాల అద్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తి మరమ్మతు పనులతో తప్పని ఆగచాట్లు



గుర్ల, జనవరి 25 ప్రభాతవార్త

ఇటీవల సంక్రాంతికి ముందు చేపట్టిన రోడ్డు మరమ్మతు పనులు, జంగిల్ క్లియరెన్స్ ఇష్టానుసారంగా మరమ్మతు పనులు చేపట్టడంతో వాహన చోదకులకు ఆగచాట్లు తప్పడం లేదు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల మేరకు రోడ్డు మరమ్మతు పనులు, జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టిన సంగతి విదితమే. అయితే గుత్తేదారు తమ నచ్చిన దగ్గర గుంతలు పూడ్చి మిగతా ఒట్ల వదిలేయడంతో వాహన చోదకులు నానా అవస్థపడుతున్నారు. గుజ్జంగివలస, చుక్కపేటలో మధ్యలో జంగిల్ క్లియరెన్స్‌గాని రోడ్డు మరమ్మతు పనులు పూర్తి స్థాయిలో చేపట్టలేదు. అలాగే గరిడ గ్రామానికి వెళ్లే రహదారిలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. గుత్తేదారులు అసంపూర్తి పనులు చేపట్టడంతో ఇంకా గోతులతో రోడ్డు దర్శనమిస్తుంది. చేపట్టిన పనులకు అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడంతో ఈ పరిస్థితి నెలకొందని పలువురు వాహన చోదకులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యం ఒకటైతే గుత్తేదారులు పూర్తి స్థాయిలో మరమ్మతు పనులు జంగిల్ క్లియరెన్స్ చేయకపోవడంతో ఇటు గుంతలు, అటు చెట్లు రోడ్డుపై వాలి దర్శనమిస్తున్నాయి. దీంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు తప్పించే క్రమంలో ప్రమాదాలు చవిచూస్తున్నాయి. అసలు పనులు జరిగే సమయంలో అధికారులు పర్యవేక్షణ లోపం కూడా పూర్తి స్థాయిలో కనిపిస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని వాహన చోదకులు కోరుతున్నారు.


# గోల్జాం రైతులందరూ ఏకమయ్యారు

లక్కవరపుకోట, జనవరి 25 ప్రభాతవార్త



ఎక్కడైనా ఎంతటి సమస్యనైన ఐకమత్యం ద్వారా పరిష్కరించుకోవచ్చని చేయి చేయి కలిపితే ఎంతటి పెద్ద పని అయినా సులువుగా చేయవచ్చని సత్యాన్ని గొల్జాం గ్రామ రైతులు నిజం చేశారు. ఇంక వషయంలోకి వెళితే గొల్జాం గ్రామం ఎల్.కోట మండలంలోనే పెద్ద గ్రామం ఇక్కడ వ్యవసాయ ప్రదాన ఆదాయ వనరుగా రైతులు చేసుకుని భూమిని నమ్ముకుని జీవిస్తున్నారు. గ్రామంలో వందల ఎకరాలలో పంటలు పండిస్తున్నారు. పంటను సకాలంలో ఇంటికి తెచ్చుకుని అమ్ముకోవడమో లేక సొంతానికి వాడుకోవడమో చేస్తున్నారు. అందరి రైతులు లాగానే జామి వారి కల్లాలు, జోగయ్య కల్లాలు, పిన్నింటి వారి కల్లాలు కన్నయ్య కల్లాలు జొన్న పల్లి వారి కల్లాలకి సంబందించిన రైతులు కూడా ఎన్నో వందల ఎకరాల్లో పంటలు పండించిన సరైన రహదారి లేక పంటను సకాలంలో ఇంటికి తెచ్చుకోలేక కళ్లంలోని ఉంచేసి అందరి పంటలు పొలం నుంచి బయటకు వెళ్ళాక ఇంటికి తెచ్చుకునే వారు ఇలా రోజులు నెలలు తరబడి తమ పంట నిల్వ చేసుకోవాల్సి రావడంతో ఒక్కోసారి పంట పాడైపోయి నష్టం వస్తుంది ఎన్నో ఏళ్లుగా ఇలాగే ఇబ్బంది పడుతూ నష్టపోతున్నారు. ఇలా ఎన్నో వందల ఏళ్ళనాటి సమస్యను పరిష్కరించడంలో ముందుడుగు వేసిన సర్పంచ్ గ్రామంలో 1.5 కోట్ల ఖర్చుతో ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. పార్టీల కంటే ప్రజల శ్రేయస్సు గ్రామాభివృద్ధి ముఖ్యంగా పని చేస్తున్న గ్రామ సర్పంచ్ సంతోషమ్మ, రామకృష్ణ దంపతుల్ని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు ఇంతలా జరగటానికి సహకరిస్తున్న ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి రాంప్రసాద్ దంపతులకి ప్రజలతో పాటు సర్పంచ్ సంతోషమ్మ దంపతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# కార్యకర్తలను పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం




మక్కువ, జనవరి 25 ప్రభాతవార్త

మండలంలోని సీబిల్లి పెదవలస గ్రామ మాజీ సర్పంచ్ పూడి శ్రీనివాసరావు సర్పంచ్ ప్రతినిధి పూడి తిరుపతిరావు తల్లి పూడి చినతల్లి స్వర్గస్తులు అయిన విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర వారి ఇంటికి వెళ్ళి స్వర్గీయ చినతల్లి కుటుంబ సభ్యుడును పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన వైఎస్సార్‌సిపి కార్యకర్త తేలు కోటేశ్వరరావు తండ్రి తేలు లక్ష్మణరావు చినిపోయారని తెలుసుకుని వారి కుటుంబీకులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా ఓటర్ల దినోత్సవ సీనియర్ ఓటర్లకు సన్మానాలు

రామభద్రపురం, జనవరి 25 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో శనివారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఆకుల సులోచన రాణి ఆధ్వర్యంలో 15వ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా తహశీల్దార్ కార్యాలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు విద్యార్థులు బారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బైపాస్ రోడ్డు వద్ద ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18సంవత్రాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఓటు ఒక ఆయుధం లాంటిదని ప్రతి ఒకక్రూ వినియోగించుకోవాలని ఆమె కోరారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ ఓటర్లకు దుశ్శాలువతో సత్కరించారు. అలాగే ఈ ఓటరు దినోత్సవంపై ఏర్పాటు చేసిన వ్యాసరచన వక్తృత్వ పోటీలు విజేతలకు బహుమతులు ప్రశ్నాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ ్వర జూనియర్ కళాశాల అద్యాపకులు శంకరరావు ఓటరు దినోత్సవంపై ఒక పాట పడారు. ఈ సమావేశంలో హెచ్‌డిటి గిరిధర్, ఎ.ఎస్.ఐ ఆర్.అప్పారావు, కానిస్టేబుల్ నాగర్జున రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# నెల్లిమర్లలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

నెల్లిమర్ల, జనవరి 25 ప్రభాతవార్త



నెల్లిమర్లలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా జరిగింది. ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ వి.వి.ఆర్. జగన్నాథపురం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల, కళాశాల విద్యార్థులతో పాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ సుదర్శనరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుకు ఎంతో విలువ ఉందని అన్నారు. ఎన్నికల్లో ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు ఉత్తమ బిఎల్‌ఒలను, సూపర్‌వైజర్లను ఘనంగా సత్కరించారు. వృద్ధ ఓటర్లను సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖాధికారి రమణ, తహశీల్దార్ సుదర్శన్‌రావు, డిప్యూటీ తహశీల్దార్ జగన్నాథరావు, ఎంపిడివో రామకృష్ణరాజు, సబ్ రిజిస్టర్ రాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ, ఎంఈఒ యు.ఎస్.ఎన్ మూర్తి, ఆర .ఐ యామిని దేవి, ప్రసన్నకుమార్, మహేష్, బాస్కర్, బి.ఎల్‌ఒలు విద్యార్థులు పాల్గొన్నారు.

**తంగుడుబిల్లిలో...**

మండలంలోని తంగుడుబిల్లి ఉన్నత పాఠశాలలో కూడా ఓటర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఓటర్స్‌డే ఇంగ్లీషు అక్షరాల అకృతిలో విద్యార్థులు ఆసనాలు వేశారు. గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్య సమకూర్చిన నిధులతో విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

# సీఎం సహాయ నిధి అందజేత



గజపతినగరం, జనవరి 25 ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సిఫార్స్ మేరకు అనారోగ్యంతో బాధపడుతున్న పడాల అప్పలనాయుడి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. పది లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ చెక్కును రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ లబ్దిదారుడైన అప్పలనాయుడుకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, జనసేన పిఎసి సభ్యురాలు పడాల అరుణ, మాజీ ఎంపిపి కొండపల్లి కొండలరావు, దత్తిరాజేరు మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



మక్కువ, జనవరి 25 ప్రభాతవార్త

జాతీయ 15వ ఓటర్ల దినోత్సవ వేడుకలను రెవెన్యూ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి పాల్గొన్న సభ్యులకు బహుమతులను తహశీల్దార్ షేక్ ఇబ్రహీం అందజేశారు. అనంతరం మక్కువ రహదారుల గుండా ర్యాలీగా వెళ్ళి ప్రదాన కూడలిలో మానవహారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ శ్రీనివాసరావు, రి సర్వే డిటి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పాడి రైతులకు అవగాహన

రామభద్రపురం, జనవరి 25 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం సౌజన్యంతో ఈ నెల 20 నుంచి 31వ తేదీ వరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలో ్ల నిర్వహించనున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ తెలిపారు. ఔత్సాహికులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అనుమతులు లేకుండా తరలిస్తున్న పశువులు సీజ్ : ఎస్.ఐ



దత్తిరాజేరు, జనవరి 25 ప్రభాతవార్త

అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న పశువులను సీజ్ చేశామని పెదమానాపురం ఎస్.ఐ జయంతి అన్నారు. శనివారం పోలీస్‌స్టేషన్ వద్ద మూడు మినీ లారీలు పట్టుకోవడం జరిగిందన్నారు. మానాపురం సంత నుంచి గుంటూరు తరలిస్తున్న పది ఎద్దులను మానాపురం నుంచి ఆలమండ సంతకు 13 ఎద్దులను పట్టుకుని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

# మద్యం అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు

చీపురుపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :



రిపబ్లిక్ డే సందర్భంగా సోమవారం నాడు ఏ ఒక్కరైనా అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపితే వారిపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చీపురుపల్లి ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.చక్రవర్తి తెలిపారు. చీపురుపల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గల మద్యం దుకాణాలకు రిపబ్లిక్‌డే సందర్భంగా సీజ్ చేయడం జరిగిందన్నారు. నిబంధనలను అతిక్రమించి ఏ ఒక్కరైనా మద్యం అమ్మకాలు జరిపినట్లు వారిపైన 14405 టోల్ ఫ్రీ నెంబర్ సమాచారం అందజేయాలని ఈ సందర్భంగా సిఐ తెలిపారు.

# వర్క్‌షాప్‌లో సోలార్ ఎలక్ట్రిక్ హైబ్రిడ్ వాహనాలు రూపొందించిన విద్యార్థులు



గరివిడి, జనవరి 25 ప్రభాతవార్త

స్థానిక అవంతీస్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సోలార్ ఎలక్ట్రిక్ హైబ్రిడ్ వాహనాలు రూపొందించి తమ ప్రతిభ కనబరిచారు. గరివిడి అవంతీస్ సెయింట్ దెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులు పాటు జరిగిన వర్క్‌షాప్‌లో కళాశాలకు చెందిన ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్ బ్రాంచ్‌లకు సంబందించిన ఇంజనీరింగ్ తృతీ సంవతసరం విద్యార్థులు కాలుష్య రహిత వాహనాలు రూపొందించి తమ సత్తా చాటారు. విశాఖపట్నానికి చెందిన సూర్య రెన్యూవబ్ ఎనర్జీ సిస్టమ్ ప్రతినిధులు లోకేష్, వసంత్‌లు కళాశాలలో రెండు రోజులు నిర్వహించిన వర్క్‌షాప్‌లో విద్యార్థులకు తయారీ విధానంపై శిక్షణ ఇచ్చారు. వారు సూచనలు మేరకు విద్యార్థులు వాహనాలు తయారు చేసి తమ ప్రతిభ చాటుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ కాలుష్య నివారణ సోలార్ ఎలక్ట్రిక్ హైబ్రిడ్ వాహనాలుకి డిమాండ్ పెరుగుతుందన్నారు. ఆధునాతన పరికరాలతో తారు చేసే వాహనాలు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటామని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను ఆయన కొనియాడారు. ఈ వాహనాలు 300 కిలోల బరువుతో 80 నుంచి వంద కిలోమీటర్లు ప్రయాణించవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 'అఖండ 2: తాండవం' సంయుక్త ఆన్ బోర్డ్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ అఖండ 2: తాండవం కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తు న్నారు. వెరీ ట్యాలెంటెడ్ సంయుక్త ఈ చిత్రంలో ఫీమేల్ లీడ్ గా ఎంపికయ్యారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న సంయుక్త కొన్ని హైప్రొఫైల్ ప్రాజెక్టులలో నటిస్తున్నారు. తన హీరోయిన్స్‌ని అద్భుతమైన పాత్రల్లో చూపించే బోయపాటి శ్రీను, సంయుక్తను చాలా క్రూషియల్ క్యారెక్టర్‌లో చూపించనున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. సీక్వెల్‌ను భారీ బడ్జెట్‌తో బిగ్ కాన్వాస్‌పై నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ సి రాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఏఎస్ ప్రకాష్. బాలకృష్ణ, బోయపాటి శ్రీను ఇద్దరికీ పాన్ ఇండియా స్థాయిలో మేడిన్ మూవీ అఖండ 2 ఇండియా అంతటా విడుదల కానుంది. సెప్టెంబర్ 25, 2025న దసరా సందర్భంగా థియేటర్లలోకి రానుంది.

నటీనటులు: గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సంయుక్త, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను, నిర్మాతలు: రామ్ ఆచంట, గోపి ఆచంట
బ్యానర్: 14రీల్స్ ప్లస్, సమర్పణ: ఎం తేజస్విని నందమూరి, సంగీతం: థమన్ ఎస్
డీవోపీ: సి రాంప్రసాద్, సంతోష్ డి డిటాకై
ఆర్ట్: ఏఎస్‌ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, ఫైట్స్: రామ్‌లక్ష్మణ్, పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.



# 'ఎల్.వై.ఎఫ్' టీజర్ లాంచ్

శ్రీహర్ష, కషిక కపూర్ జంటగా నటిస్తూ మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, అన్నపరెడ్డి స్టూడియోస్ బ్యానర్లపై కిషోర్ రాటి, మహేష్ రాటి, ఏ రామస్వామి రెడ్డి నిర్మాతలుగా పవన్ కేతరాజు దర్శకత్వంలో వస్తున్న చిత్రం ఎల్ వై ఎఫ్. ఎస్పీ చరణ్, ప్రవీణ్, భద్రం, నవాబ్ షా, షకలక శంకర్, రవిబాబు, రియా, సంధ్య తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం అందించారు. కథ తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ చిత్ర టీజర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, "శ్రీహర్ష, కషిక కపూర్ యువ జంటగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు వస్తున్న చిత్రం ఎల్ వై ఎఫ్. మంచికథతో వస్తున్న ఈ చిత్రం గొప్ప విజయాన్ని సాధించాలి అని కోరుకుంటున్నాను. తీసే సినిమాలు ఎక్కువ బడ్జెట్లో కాకుండా మంచి కంటెంట్‌తో తక్కువ బడ్జెట్‌తో ఉంటే సినిమాలు బాగుంటాయి. ఎక్కువ బడ్జెట్ పెట్టి తర్వాత టికెట్ రేట్లు పెంచాలని ప్రభుత్వాన్ని అడగడం కంటే తక్కువ బడ్జెట్లో మంచి కంటెంట్ ఉన్న చిత్రాలు



ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడం మంచిది. ఈ ఎల్ వై ఎఫ్ అనే చిత్రం అలా తక్కువ బడ్జెట్లో మంచి కంటెంట్ తో వస్తున్న చిత్రం. ఇటువంటి చిత్రాలను ప్రోత్సహించడంలో సినిమాటోగ్రఫీ మినిస్టర్‌గా నేను ముందుంటాను. ఓటిటిలో అయినా థియేటర్లో అయినా తక్కువ బడ్జెట్‌తో వచ్చే చిన్న సినిమాలు మంచి విజయాన్ని సాధిస్తున్నాయి. కొత్త సినిమాలతో పోటీపడుతూ కలెక్షన్స్ వసూలు చేస్తున్నాయి. ఈ చిత్రం కూడా అదే విధంగా సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటీనటులు: శ్రీహర్ష, కషిక కపూర్, ఎస్. పి. చరణ్, నవాబ్ షా, ప్రవీణ్, భద్రం, రఘుబాబు, షకలక శంకర్, రియా, సంధ్య తదితరులు. టెక్నీషియన్స్: నిర్మాణం: మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, అన్నపరెడ్డి స్టూడియోస్, నిర్మాతలు: కిషోర్ రాఠీ, మహేష్ రాఠీ మరియు ఏ. రామస్వామి రెడ్డి, రచన, దర్శకత్వం: పవన్ కేతరాజు
సినిమాటోగ్రఫీ: శ్యామ్ కె నాయుడు
సంగీతం: మణిశర్మ, యాక్షన్: కార్తీక్ క్రౌడర్
ఎడిటర్: ఆర్. కె
కొరియోగ్రఫీ: మోయిన్.

# వాస్తవాలు తెలుసుకుని రాయండి..

గత మూడు, నాలుగు రోజులుగా తెలుగు చిత్ర పరిశ్రమలోని కొందరు నిర్మాతల మీద ఐటీ దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రముఖ నిర్మాత దిల్ రాజు తన మీద జరిగిన ఐటీ దాడులు, మీడియాలో వచ్చిన ఆరోపణలు, కొందరు రాసిన రూమర్ల మీద స్పందించారు. ఈ క్రమంలో ఆయన ఏం చెప్పారంటే.. 'ఐటీ రైడ్స్ అనేవి కామన్‌గా జరుగుతుంటాయి. గతంలో అంటే 2008లో మాపై ఐటీ రైడ్స్ జరిగాయి. మళ్లీ ఇప్పుడు జరిగాయి. ఏ వ్యాపారంలో ఉన్న ఇలాంటి రైడ్స్ అప్పుడప్పుడు జరుగుతూనే ఉంటాయి. కానీ మీడియాలో కొందరు తెలిసీ తెలియక ఇష్టమొచ్చినట్టుగా వార్తలు రాశారు. ఖరీదైన డాక్యుమెంట్లు లభ్యం అయ్యాయని, కోట్ల రూపాయల నగదు లభ్యం అయ్యిందనే ప్రచారాలు చేశారు. కానీ అవన్నీ అవాస్తవాలే. మా అందరి దగ్గర కలిపి రూ.20 లక్షల నగదు మాత్రమే దొరికింది. వాటికి కూడా అన్నీ లెక్కలు ఉన్నాయి. డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిషన్ ఇలా అన్నింటికి సంబంధించిన పత్రాలు అడిగారు. అన్నింటినీ చూపించాం. అలాగే బంగారంకి లెక్కలు చూపించాం. ఎవరి దగ్గర ఎంత ఉండాలో అంతే ఉంది. గత ఐదేళ్లలో మేము ఎలాంటి ఆస్తులను కొనుగోలు చేయలేదు. ఆ విషయాన్ని ఐటీ అధికారులకు తెలియజేశాం. ఐటీ రైడ్స్‌కి పూర్తిగా సహకరించాం. సినీ పరిశ్రమలో బ్లాక్ మనీ అనేది లేదు. దాదాపుగా ఎనభై శాతం మంది ఆడియన్స్ టిక్కెట్స్‌ను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటున్నారు. ఇక బ్లాక్‌మనీ ఎక్కడి నుండి వస్తుంది. అమ్మకు గత కొన్ని రోజులుగా జలుబు, దగ్గు ఉంది. ఇటీవల దగ్గు ఎక్కువ కావడంతో ఆసుపత్రిలో జాయిన్ చేశాం. దాంతో ఆమెకు గుండెపోటు అంటూ వార్తలు రాశారు. లంగ్స్ ఇన్‌ఫెక్షన్ వల్ల కాస్త దగ్గు ఎక్కువైంది. ఆమె వయసు 81 ఏళ్లు, ఆమె పూర్తి ఆరోగ్యంగా ఉన్నారు. ఆసుపత్రి నుంచి ఇప్పటికే ఆమె డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చారు. మీడియాలో ఇలా తెలిసీ తెలియక ఇష్టమొచ్చినట్టుగా రాస్తున్నారు. సెలెబ్రిటీలం కాబట్టి మా మీద ఎక్కువ క్యూరియాసిటీ ఉంటుంది. కానీ నిజాలు తెలుసుకుని రాయండి' అని అన్నారు.


నిర్మాత దిల్ రాజు

# 'మిషన్ 007' ట్రైలర్ లాంచ్

మహంకాళి పిక్చర్స్ పతాకంపై భరత్‌చౌదరి, ప్రియాంక నాంది హీరో హీరోయిన్లుగా జె.మోహన్‌కాంత్ దర్శకత్వంలో మహంకాళి నాగ మహేష్ నిర్మించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మిషన్ 007' ట్రైలర్ లాంచ్ హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు మోహన్ కాంత్ మాట్లాడుతూ, మా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు విచ్చేసిన అందరికీ ధన్యవాదాలు. మధ్యప్రదేశ్ టూరిజం బోర్డ్ ఇక్కడ ఒక మీటింగ్ పెట్టారు. చిన్న సినిమాలు అక్కడకు వచ్చి షూటింగ్ చేసుకుంటే సబ్సిడీ కూడా ఇస్తామని చెప్పారు. నేను వెళ్లి లొకేషన్‌లు కూడా చూసుకున్నాను. ఆర్.వి. నన్ను చక్కగా గైడ్ చేశారు. లైన్ ప్రొడ్యూసర్ క్రియేటర్ డ్రీమ్స్ అధినేత సాథ్‌ఖాన్ లేకపోతే మేం ఇంత హ్యాపీగా సినిమా కంప్లీట్ చేసుకునే వాళ్లం కాదు. హీరోయిన్ ప్రియాంకా అక్కడ పెట్టిన స్క్రీన్ టెస్ట్‌కు హాజరయ్యారు. తెలుగులో సింగిల్ టేక్‌లో డైలాగ్‌లు చెప్పి మమ్మల్ని ఆశ్చర్య పరిచారు. ఇక ఇమ్రాన్‌ఖాన్ హిందీలో పెద్ద సినిమాలు చేస్తున్నా.. మా సినిమా అంగీకరించడం గొప్ప విషయం. నటి తనూ హట్కర్ అయితే నేచురాలిటీ కోసం నిజంగా దెబ్బలు తిన్నది. సంగీత దర్శకులు సుభాష్ చాలా కష్టపడ్డారు. మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన టూరిజం మినిస్టర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు. హీరో భరత్ అయితే సినిమా మొత్తం రిస్క్ తీసుకుని చేశారు. ఎందుకంటే దాదాపు అన్నీ రిస్క్ షాట్సే. సెంకడ్ హీరోగా చేసిన వంశీకృష్ణ కూడా అమేజింగ్ హార్డ్ వర్కర్. ప్రతి ఆర్టిస్ట్, టెక్నీషియన్ ఇది తమ స్వంత ప్రొడక్షన్ అన్నట్లుగా పనిచేశారు. అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు. మా నిర్మాత మహంకాళి నాగమహేష్ తొలి ప్రొడక్షన్ అయినప్పటికీ చెప్పిన దానికన్నా ఎక్కువ బడ్జెట్ అయినా, కాంప్రమైజ్ కాకుండా నిలబడ్డారు. అందరికీ నచ్చే మూవీ ఇది అన్నారు. నిర్మాత నాగమహేష్ మాట్లాడుతూ, ముందుగా మమ్మల్ని ఆశీర్వదించటానికి ఈ ఈవెంట్‌కు విచ్చేసిన పెద్దలకు నా ధన్యవాదాలు. మోహన్‌గారు లైన్ చెప్పినప్పుడు చాలా ఎగ్జైట్ ఫీలయ్యా. ముందుగా అనుకున్న బడ్జెట్‌ను క్రాస్ చేసి వెళుతున్నా.. సినిమా అవుట్‌పుట్ మీద ఉన్న నమ్మకంతో వెనక్కు తగ్గలేదు. యూనిట్ మొత్తం తమ స్వంత సినిమా భావించి పని చేశారు. ఖచ్చితంగా ప్రేక్షకుల్ని థ్రిల్‌కు గురి చేసే సినిమా అవుతుంది. మాకు అన్ని విధాలా సహకరించిన మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. హీరో భరత్ మాట్లాడుతూ, దర్శకులు మోహన్ గారు స్టోరీ చెప్పినప్పుడు ఆర్మీ బ్యాక్‌డ్రాప్ అనగానే భయం వేసింది. కానీ ఆయనలోని కాన్ఫిడెన్స్ చూసి నేను డేర్ చేశాను. ఆయన వెరీ ప్యాషనేట్. నిర్మాత నాగ మహేష్ దీన్ని ఒక హైబడ్జెట్ మూవీ రేంజ్‌కు తీసుకువెళ్లారు. వేరే నిర్మాత అయితే ఇంత క్వాలిటీగా అవుట్ పుట్ రావడం అసాధ్యం. ఆయన ధైర్యానికి హేట్సాఫ్. హీరోయిన్ ప్రియాంక, తను, వంశీకృష్ణ ఇలాఅందరూ ప్రాణం పెట్టి చేశారు.




గాయత్రీ భరద్వాజ్ నయా లుక్

# 'గార్డ్-రివెంజ్ ఫర్ లవ్' టీజర్ రిలీజ్

అను ప్రొడక్షన్స్ నుంచి ఫిబ్రవరిలో నెలలో 'గార్డ్ - రివెంజ్ ఫర్ లవ్' అనే చిత్రం రానుంది. రివెంజ్ ఫర్ లవ్ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమా థ్రిల్లర్, హారర్ వంటి అంశాలతో రూపొందింది. విరాజ్ రెడ్డి చీలం ఈ మూవీలో హీరోగా నటించారు. ఈ సినిమాలో మిమీ లియానార్డ్, శిల్పా బాలకృష్ణ కథానాయికలుగా నటించారు. అను ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అనసూయ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించగా.. జగ పెద్ది దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ అందరిలోనూ ఆసక్తిని పెంచిన సంగతి తెలిసిందే. సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా, స్పైన్ చిల్లింగ్ అంశాలతో ఈ చిత్రం తెరకెక్కింది. ఇక తాజాగా రిలీజ్ చేసిన ఈ టీజర్‌లో సుశాంత్ పాత్రలో సెక్యూరిటీ గార్డుగా విరాజ్ రెడ్డి కనిపిస్తున్నాడు. ల్యాబ్, అందులోని దెయ్యం అంటూ ఇలా హారర్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో కట్ చేసిన టీజర్ అందరినీ భయపెట్టేలా ఉంది. ఇక ఈ టీజర్‌లోని బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ వెన్నులో వణుకు పుట్టించేలా ఉంది. విరాజ్ రెడ్డి చీలం యాక్షన్, డైలాగ్ డెలివరీ ఆకట్టుకునేలా ఉంది. టీజర్ చూస్తుంటే యాక్షన్‌ప్యాక్డ్ డ్రామాగా ఈ చిత్రం ఉండ బోతోందని తెలుస్తోంది. లవ్ ట్రాక్‌ను కూడా ఈ టీజర్‌లో చూపించారు. సామ్‌సుశాంత్ ట్రాక్ యూత్‌కు నచ్చేలా, వారు మెచ్చేలా నే ఉంది. ప్రేమ పేరుతో ఊహించని శక్తులపై హీరో చేసే పోరాటాలు ఈ సినిమాకు హైలెట్ అయ్యేలా ఉన్నాయి. ఈ చిత్రానికి మార్క్ కెన్‌ఫీల్డ్ సినిమాటోగ్రాఫర్‌గా, సిద్ధార్థ్ సదాశివుని నేపథ్య సంగీత దర్శకుడిగా, రాజ్ మేడ ఎడిటర్‌గా పని చేశారు. ఈ మూవీకి ప్రణయ్ కాలేరు పాటలకు బాణీలను అందించారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో షూటింగ్ చేశారు. ప్రస్తు తం ఈ చిత్రం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది.

నటీనటులు: విరాజ్‌రెడ్డి చీలం, మిమీ లినోర్డ్, శిల్పా బాలకృష్ణ తదితరులు, సాంకేతిక బృందం: బ్యానర్: అను ప్రొడక్షన్స్, నిర్మాత: అనసూయ రెడ్డి, దర్శకుడు: జగ పెద్ది, నేపథ్య సంగీత దర్శకుడు: సిద్ధార్థ్ సదాశివుని, సంగీత దర్శకుడు: ప్రణయ్ కాలేరు, సినిమాటోగ్రాఫర్: మార్క్ కెన్ఫీల్డ్, మిక్సింగ్ అండ్ మాస్టర్: విస్టార్ అండ్ వాల్యూమ్ స్టూడియోస్, స్టంట్ డైరెక్టర్: పువెన్ పాంథర్, ఎడిటర్: రాజ్ మేడ
పీఆర్వో: వంశీ కాకా.



# నువ్వే కావాలి సాంగ్ విడుదల

మహబూబ్ దిల్ సే, శ్రీ సత్య కలిసి చేసిన ప్రైవేట్ ఆల్బమ్ యూత్ ఫుల్ సాంగ్ నువ్వే కావాలి లాంచ్ ఘనంగా జరిగింది. ఈ పాటకి సురేష్ బనిశెట్టి లిరిక్స్ అందించగా, భార్గవ్ రవడ డిఓపి, ఎడిటింగ్ మరియు డైరెక్షన్ అన్ని తానే అయ్యి ఈ సాంగ్‌ను చిత్రీకరించారు. ఈ సాంగ్ మనీష్ కుమార్ మ్యూజిక్ అందించి పాట పాడగా, వైషు మాయ ఫిమేల్ వాయిస్‌కి ఆయనతో జతకట్టారు. యూరోప్‌లోని బార్సిలోన, మెక్సికో మరియు పారిస్ వంటి అద్భుతమైన లొకేషన్స్‌లో అందంగా చిత్రీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సోహెల్, నోయల్, రాహుల్ సిప్లిగంజ్, రోల్ రైడా, గౌతమ్ కృష్ణ, ప్రియాంక, సిరి హనుమంత్, గీతు రాయల్ మరియు ఇతర బిగ్ బాస్ సెలబ్రిటీలు మరియు క్రియేటివ్ హెడ్ క్రాఫ్టీ చందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా ఆర్గనైజ్ చేసింది డైస్ ఆర్ట్ ఫిలిమ్స్. ఈ సందర్భంగా గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ, నాకు మెహబూబ్, శ్రీ సత్య బిగ్ బాస్ ముందు నుంచే తెలుసు. అదేవిధంగా భార్గవ్ తో నాకు ముందు నుంచే పరిచయం ఉంది. ఈ సాంగ్ చాలా అద్భుతంగా చిత్రీకరించారు. ఇప్పటివరకు నేను చూసిన ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్స్ అన్నిట్లో కల్లా ఇది కచ్చితంగా బెస్ట్‌గా నిలబడుతుంది. అద్భుతమైన లొకేషన్స్‌లో చాలా బాగా ఈ సాంగ్‌ని చిత్రీకరించారు. మహబూబ్ టిక్ టాక్ మొదలుపెట్టి యూట్యూబ్ వరకు ఎన్నో వీడియోస్, సాంగ్స్ కష్టపడి చేసి ఈ స్థాయికి వచ్చాడు. ఈ టీం అందరికీ ఆల్ ద బెస్ట్ మరియు కంగ్రాట్స్ తెలియజేస్తున్నాను అన్నారు. సిరి హనుమంత్ మాట్లాడుతూ, మెహబూబ్ ది ముందు నుంచి కష్టపడే తత్వం. ఖాళీ దొరికితే ఏ వీడియో సాంగ్ చేయాలనే ఆలోచిస్తూ ఉంటాడు. శ్రీ సత్య, మెహబూబ్ కలిసి సాంగ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సాంగ్‌ని నాకు ముందే చూపించారు. మంచి లొకేషన్స్‌లో చాలా అద్భుతంగా చిత్రీకరించారు. ఈ సాంగ్‌తో మెహబూబ్, శ్రీ సత్య, భార్గవ్, మనీష్‌కి మంచి మంచి పేరు తీసుకురావాలని ఇంకా పెద్ద పెద్ద ప్రాజెక్ట్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ప్రియాంక జైన్ మాట్లాడుతూ, సాంగ్ చాలా బాగా ఉంది. ఈ సాంగ్ రిలీజ్ కోసం ఎంతో కాలం నుంచి వెయిట్ చేస్తున్నా. ఇవాళ ఈ సాంగ్ ఇంత గ్రాండ్‌గా లంచ్ అవడం చాలా ఆనందంగా ఉంది. వాళ్లు ఈ సాంగ్ తీయడానికి ఎంత కష్టపడ్డారు నాకు తెలుసు. ప్రతిప్రేమ చాలా ఫ్రెష్‌గా అందంగా ఉంది.




# ఫిబ్రవరి 26న 'రాక్షస'

కన్నడ డైనమిక్ ప్రిన్స్ ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం రాక్షస. ఈ చిత్రాన్ని శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ఒరిజినల్ వెర్షన్ కన్నడతో పాటు తెలుగులోనూ రిలీజ్ చేయనున్నారు. గతంలో శివరాజ్ కుమార్ నటించిన వేద చిత్రాన్ని విడుదల చేసిన ఎంవీఆర్ కృష్ణ రాక్షస తెలుగు రైట్స్‌ను దక్కించుకున్నారు. కంచి కామాక్షి కోల్‌కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్‌పై రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ మూవీ తెలుగు ట్రైలర్‌ను శనివారం రిలీజ్ చేశారు. ఇందులో ప్రజ్వల్ దేవరాజ్ డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తూ ఆకట్టుకున్నారు. కూతురుపై ఉన్న ప్రేమతో ఇందులో హీరో చేసిన చర్యలు సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. నోబిన్ పాల్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ హైలెట్‌గా నిలిచింది. లోహిత్ హెచ్ దర్శకత్వం వహించిన ఈ టైమ్ లూప్ హారర్ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ సినిమాపై బజ్‌ను పెంచగా, తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేలా ఉంది. ఈ సందర్భంగా నిర్మాత ఎంవిఆర్ కృష్ణ మాట్లాడుతూ, ఈ చిత్రం ప్రేక్షకులకు థ్రిల్లింగ్ ఎక్స్పీరియన్స్‌ను అందిస్తుంది. ప్రజ్వల్ దేవరాజ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు ట్రైలర్ కు మంచి ఆదరణ దక్కుతోంది. సినిమా కూడా అందరూ ఇష్టపడేలా ఉంటుంది. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. బాగా ఈ చిత్రానికి కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కుతుందని నమ్మకం ఉంది అని చెప్పారు. ఈ చిత్రంలో అరుణ్ రాథోడ్, శ్రీధర్, గౌతమ్, సోమశేఖర్, విహాన్ కృష్ణ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: నోబిన్ పాల్, సినిమాటోగ్రఫీ: జైబిన్ పి జాకబ్.

చిత్రం: రాక్షస, నటీనటులు: డైనమిక్ ప్రిన్స్ ప్రజ్వల్ దేవరాజ్, అరుణ్ రాథోడ్, శ్రీధర్, గౌతమ్, సోమశేఖర్, విహాన్ కృష్ణ, జయంత్ తదితరులు. బ్యానర్: కంచి కామాక్షి కోల్‌కతా కాళి క్రియేషన్స్, నిర్మాత: ఎం వి ఆర్ కృష్ణ, సినిమాటోగ్రఫీ: జైబిన్ పి జాకబ్, సంగీత దర్శకుడు: నోబిన్ పాల్
దర్శకుడు: లోహిత్ హెచ్
పీఆర్వో: హర్ష



# 'మై సౌత్ దివా కేలండర్ 2025 లాంచింగ్ ఈవెంట్

ప్రముఖ ఫొటోగ్రాఫర్ మనోజ్ కుమార్ కటొకర్ రూపొందించిన ప్రతిష్టాత్మకమైన సౌత్ దివా కేలండర్ ద్వారా ఇప్పటికే పలువురు హీరోయిన్స్ పరిచయమై.. అగ్రశ్రేణిలో ఉన్నారు. తాజాగా 2025 కేలండర్‌ను 12 మంది స్టార్స్‌తో గ్రాండ్‌గా లాంచ్ చేశారు. హీరోయిన్స్ శ్రియా శరన్, కేథరిన్ థెరిస్సా, కాజల్ అగర్వాల్, మాళవికా శర్మ, తాన్య హోప్, ఐశ్వర్య కృష్ణ, కుషిత కొల్లాపు, వినాలీ భట్నాగర్, రియా సచ్ దేవ్, కనిక మాన్, పలక్ అగర్వాల్‌తో ఈ కేలండర్‌ను హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. కేలండర్ ఫౌండర్ మనోజ్ కుమార్ కటొకర్, భారతి సిమెంట్స్ మార్కెటింగ్ డైరెక్టర్ రవీందర్ రెడ్డితోపాటు ప్రముఖ సినిమాటోగ్రాఫర్ జ్ఞాన శేఖర్, దర్శకులు కరుణ కుమార్, సుజనా రావు ముఖ్య అతిథులుగా హాజరై తమ విషెస్ తెలియజేశారు. ఈ సందర్భంగా, మై సౌత్ దివా క్యాలెండర్ ఫౌండర్, ఫోటోగ్రాఫర్ మనోజ్ కుమార్ కటొకర్ మాట్లాడుతూ, 'మా క్యాలెండర్ ను తొమ్మిది ఏళ్లుగా సపోర్ట్ చేస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. 12 మంది హీరోయిన్స్‌తో కూడిన ఈ కేలండర్ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నా. మా కేలండర్ ద్వారా ఇప్పటికే కొత్తవారిని మోడల్స్‌గా పరిచయం చేశాం. అలాగే కొంత మంది హీరోయిన్స్‌గా మంచి గుర్తింపును అందుకున్నారు. ఈ ఏడాది మరో ఐదుగురిని ఇంట్రడ్యూస్ చేస్తున్నాం. ఈ జర్నీలో నాకు సపోర్ట్‌గా నిలిచిన మా పార్ట్నర్స్ భారతి సిమెంట్స్, కియారా జ్యుయెలరీ, ఈరా క్లినిక్స్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు" అని చెప్పారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ జ్ఞాన శేఖర్ మాట్లాడుతూ, 'ఈ కేలండర్‌లోని కలర్స్ చాలా బాగున్నాయి. మనోజ్ చాలా డెడికేటెడ్‌గా వర్క్ చేస్తారు' అని చెప్పారు. డైరెక్టర్ కరుణ కుమార్ మాట్లాడుతూ, 'పలాస' మూవీ టైమ్‌లో మనోజ్ నాకు చేసిన సపోర్ట్ మర్చిపోలేనిది. ఆయనతో నాకు ఐదేళ్ల జర్నీ ఉంది.



ఇప్పటికీ నా సినిమాల్లో హీరోయిన్స్ కోసం ఆయన రిఫరెన్స్ తీసుకుంటాను. ఈ సందర్భంగా 'పలాస' చిత్రాన్ని మార్చి 6న రీ రిలీజ్ చేయాలని ప్రకటిస్తున్నాం' అని చెప్పారు. దర్శకురాలు సుజనారావు మనోజ్‌కి బెస్ట్ విషెస్ తెలియజేశారు.

# భారత్ స్టార్‌ల మధ్య పోటీ



## డేంజర్‌లో ముగ్గురు ఆటగాళ్ల కెరీర్

## టీ20లో ఇకపై వీరి రీఎంట్రీ డౌట్

**న్యూఢిల్లీ:** భారత జట్టులో స్థానం సంపాదించడం ఎల్లప్పుడూ కష్టమే. టీమిండియాలో చోటు కోసం ఎంతోమంది ప్లేయర్లు ఎదురుచూస్తున్నారు. ఐపీఎల్ వచ్చినప్పటి నుంచి ఆటగాళ్ల మధ్య చాలా పోటీ ఉంది. ఇప్పుడు ప్రతి స్థానానికి అనేక ఎంపికలు ఉన్నాయి. అందుకే ప్రతి ఆటగాడు తన స్థానాన్ని కాపాడుకోవడానికి స్థిరమైన ఆటను ప్రదర్శించాల్సిన అవసరం ఏర్పడింది. ఇప్పటికే స్థానం సంపాదించిన ప్లేయర్లు తమ స్థానాన్ని కాపాడుకోవడానికి తంటాలు పడుతున్నారు. రీప్లేస్‌మెంట్స్‌గా ఎంపికైన ఆటగాళ్ల టీ20 టీమ్‌లో తమకు వచ్చిన అవకాశాలను చక్కగా ఉపయోగించుకున్నారు. అందుకే వారు ఇప్పుడు ప్రధాన ఆటగాళ్లకు సమస్యగా మారారు. ఎందుకంటే, ఇప్పుడు వారి పునరాగమనం అంత సులభం కాదు.

ఈ క్రమంలో ప్రస్తుతం టీ20 జట్టులో తిరిగి రీ ఎంట్రీ ఇచ్చేందుకు కష్టపడుతున్న ముగ్గురు ఆటగాళ్ల గూర్చి తెలుసుకుంటే టీమిండియాలో సంజు శాంసన్‌కు, రిషబ్ పంత్‌కు మధ్య పోటీ ఎదురైంది. సంజు రాకతో రిషబ్ పంత్ రీ ఎంట్రీని కష్టంగా మార్చుతోంది. టెస్టు ఫార్మాట్‌లో రిషబ్ పంత్ సాధించినంత విజయాలు వన్డే, టీ20ల్లో అందుకోలేకపోయాడు. అయినప్పటికీ, టీ20లో ఈ ఆటగాడిపై భారత్ నిరంతరం విశ్వాసం వ్యక్తం చేసింది. అయితే, ఇప్పుడు టీమిండియాకు సంజూ శాంసన్ రూపంలో అద్భుతమైన వికెట్ కీపర్ కం బ్యాట్స్‌మెన్ దొరికాడు. శాంసన్‌కి ఇప్పుడు రెగ్యులర్ అవకాశాలు అందుకుంటూ ఓపెనర్‌గా దూసుకుపోతున్నాడు. గతేడాది కూడా ఈ ఫార్మాట్‌లో భారత్ తరపున మూడు సెంచరీలు సాధించాడు. ఇలాంటి పరిస్థితుల్లో సాధారణ రికార్డు ఉన్న పంత్ మళ్లీ టీ20 జట్టులోకి రావడం అంత సులువు కాదు.

ఇక యశస్వి జైస్వాల్‌కు అభిషేక్ శర్మ నుండి ఇబ్బందులు పెరుగుతున్నాయి. యశస్వి ఒకప్పుడు టీ20లో క్రమం తప్పకుండా ఆడేవాడు. అయితే కొంతకాలంగా అతను కూడా భారతదేశం కోసం పొట్టి ఫార్మాట్‌లో ఆడలేదు. అతని స్థానంలో అభిషేక్ శర్మకు అవకాశం లభిస్తోంది. ఈ ఆటగాడు తన ప్రదర్శనతో నిరంతరం అందరినీ ఆకట్టుకుంటున్నాడు. అభిషేక్‌కు ఆరంభం నుంచి వేగంగా పరుగులు సాధించే సత్తా ఉంది. తాజా ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టీ20 అద్భుత ప్రదర్శన చేశాడు. ఇటువంటి పరిస్థితిలో ఇప్పుడు యశస్వి తిరిగి రావడానికి అభిషేక్ సవాలును అధిగమించవలసి ఉంటుంది. కాగా కుల్దీప్ యాదవ్‌కు వరుణ్ చక్రవర్తి ముప్పుగా తయారయ్యాడు.

చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ చివరిసారిగా గతేడాది ప్రపంచ కప్ ఫైనల్లో భారత్ తరపున టీ20 మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత అతనికి టీ20 జట్టులో అవకాశం రాకపోవడంతో ఇప్పుడు వరుణ్ చక్రవర్తి అతనికి పెద్ద ముప్పుగా మారాడు. వరుణ్ తిరిగి వచ్చినప్పటి నుంచి, అతను విధ్వంసం సృష్టిస్తున్నాడు. ప్రధాన స్పిన్నర్‌గా తన స్థానాన్ని దాదాపుగా సుస్థిరం చేసుకున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో కుల్‌దీప్‌కు పునరాగమనం అంత సులువు కాదు.



## రెండో టెస్టులో.. పాకిస్థాన్ శుభారంభం

### 163 పరుగులకే వెస్టిండీస్ ఆలౌట్

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో రెండో టెస్టులో భాగంగా జరిగిన మ్యాచ్‌లో పాకిస్తాన్ శుభారంభం చేసింది. పాక్ బౌలర్ల ధాటికి వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 163 పరుగులకే ఆలౌట్ అయింది. పాకిస్తాన్ బౌలర్ల దెబ్బకు విండీస్ బ్యాటింగ్ ఆర్డర్ పేకమేడలా కుప్ప కూలింది. ముల్తాన్ వేదికపై శనివారం రెండో టెస్టు మొదలైంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన వెస్టిండీస్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే పాకిస్తాన్ స్పిన్నర్లు ఆది నుంచే విండీస్ బ్యాటర్లకు చుక్కలు చూపించారు. టెయిలెండర్ గుడకేశ్ మోటీ (55) అర్ధ శతకంతో చెలరేగగా, కేమార్ రోచ్ (25), జామెల్ వారికన్ (36 నాటౌట్) రాణించారు. టాప్, మిడిలార్డర్లో కలిపి కేవెం హాడ్జ్ (21) ఒక్కడే డబుల్ డిజిట్ స్కోరు సాధించాడు. ఓపెనర్ మికైల్ లూయిస్ (4)ను కశిఫ్ అలీ పెవిలియన్‌కు పంపగా, సాజిద్ ఖాన్ వన్డౌన్ బ్యాటర్ ఆమిర్ జాంగూ (0)ను రెండో వికెట్‌గా వెనక్కి పంపాడు. ఈ క్రమంలో 10వ ఓవర్లో తన వికెట్ల వేట మొదలుపెట్టిన నొమన్ అలీ తొలుత కెప్టెన్ క్రెగ్ బ్రాత్‌వైట్ (9)ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. అనంతరం సాజిద్ ఖాన్ అథనాజ్ (0)ను ఔట్ చేయగా, నోమన్ అలీ మరోసారి యాక్షన్‌లోకి దిగాడు. విండీస్ ఇన్నింగ్స్‌లో 12వ ఓవర్ మొదటి బంతి నుంచే చెలరేగిన ఈ వెటరన్ స్పిన్నర్ వరుస బంతుల్లో జస్టిన్ గ్రీవ్స్ (1), టెవిన్ ఇమ్లాచ్ (0), కెవిన్ సిన్‌క్లెయిర్ (0)లను అవుట్ చేశాడు.

## వాణిజ్యం పసిడి ధరలు ఆల్‌టైమ్ రికార్డ్!

**ముంబై, జనవరి 25:** ట్రంప్ జమానాలో బంగారం ధరలు ఊపందుకున్నాయి. వచ్చే 6 నెలల వరకు బంగారం రేట్లు అస్థిరంగా కొనసాగు తాయని అంచనా వేస్తున్నారు. అప్పటివరకు అధిక ధరలు కొనుగోళ్లపై ప్రభావం చూపిస్తాయని పేర్కొంటున్నారు. ఇన్వెస్టర్లకు మాత్రం ఉపయోగకరమేనని అంటున్నారు. స్పాట్ గోల్డ్, గోల్డ్ ఫ్యూచర్స్‌లో దూకుడు కనిపిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 2781 డాలర్లుగా ఉంది. అటు మనదేశం లోనూ బంగారం ధర పెరుగుతోంది. ఇండియన్ బులియన్, జ్యుయెలరీ అసోసియేషన్ (ఐబిజెఎ) ప్రకారం తొలిసారి రూ. 80,194 దాటింది. 2024, అక్టోబర్ 30నాటి రూ.79,681ని దాటేసింది. ట్రంప్ తాజా నిర్ణ యాలతో ఆర్థికవ్యవస్థలు దెబ్బతింటాయని ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. అందుకే బంగారం ధరలు పెరుగు తున్నాయి. బంగారం పెరగడానికి 4 కారణాలు, బంగారం పెరగడానికి నాలుగు కారణాలు కనిపిస్తున్నా యన్నారు బిజినెస్ నిపుణులు.

అంతర్జాతీయంగా పసిడికి డిమాండ్ పెరుగుతోందని, ట్రంప్ వచ్చిన తర్వాత ఆర్థిక మాంద్య భయాలు పెరిగి పోయాయని తెలిపారు. బంగారం నిల్వలు పెంచుకోవ డానికి అన్ని దేశాల సెంట్రల్ బ్యాంకులు ఫోకస్ చేస్తు న్నాయి. మరోవైపు అంతర్జాతీయంగా యుద్ధభయాలు పెరిగాయి. ఈ పరిస్థి తుల్లో స్టాక్‌మార్కెట్లు అంత సేఫ్ కాదని నిపుణులు అంచనా వేస్తు న్నారు. అందుకే బంగారంపై భారీగా పెట్టుబడులు పెరుగుతు న్నాయి. అలాగే మన స్టాక్‌మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు తమ షేర్లను అమ్ముకుంటున్నారు. దీంతో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం పతనం అవుతోంది. అన్ని కారణాలతో బంగారం ధర పెరుగుతోం దని ఆర్థికవేత్తల అంచనా.

## అమ్మకాల్లో ఆటోమొబైల్ టాప్‌గేర్

**న్యూఢిల్లీ, జనవరి 25:** తయారీ కంపెనీల నుంచి డీలర్లకు చేరిన వాహనాల సంఖ్య 2024లో 11.6శాతం పెరిగి 2,54,98,763 యూనిట్ల కు చేరుకుందని సొసైటీ ఆఫ్ ఇండి యన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యా క్చరర్స్ (సియామ్) తెలిపింది. వినియోగదారుల నుంచి సాను కూల సెంటిమెంట్ నేపథ్యంలో ద్విచక్ర వాహనాలకు బలమైన డిమాండ్ ఈ వృద్ధికి దోహదం చేసిందని సియామ్ తెలిపింది. 2023లో హోల్‌సేల్‌గా అమ్ముడైన మొత్తం వాహనాల సంఖ్య 2,28,39,130 యూనిట్లు. 2024 ఆటో పరిశ్రమకు సహేతుకంగా మంచిదే. విని యోగదారుల సానుకూల సెంటిమెంట్, దేశ స్థూల ఆర్థిక స్థిరత్వం అన్ని వాహన విభాగాలలో వృద్ధిని అందించడంలో సహాయపడింది. భారత ప్రభుత్వ స్థిర విధాన పర్యావరణ వ్యవస్థ కొన్నేళ్లుగా కొనసాగడం 2024లో పరిశ్రమకు కలిసి వచ్చింది. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో ద్వారా సానుకూల సెంటిమెంట్‌తో కొత్త సంవత్సరం ప్రారంభమైంది. ఈ ఊపు 2025లో వృద్ధి ని మరింత ముందుకు తీసుకువెళుతుంది అని సియామ్ ప్రెసిడెంట్ శైలేష్ చంద్ర తెలిపారు. ద్విచక్ర వాహన విభాగం హోల్‌సేల్‌లో గత యేడాది 14.5 శాతం దూసుకెళ్లి 1,95,43,093 యూనిట్లు నమోదైంది. స్కూటర్స్ విక్రయాలు 20శాతం అధిక మై 66,75,231 యూనిట్లు, మోటార్ సైకిల్స్ 12శాతంపెరిగి 1,23,52,712 యూనిట్లకు చేరుకున్నాయి. ప్యాసిం జర్ వాహనాలు 4శాతం పెరిగి 43 లక్షల యూనిట్లు, త్రీవీలర్స్ 7శాతం పెరిగి 7.3 లక్షల యూనిట్లకు చేరాయి. ప్యాసింజర్ వాహనాలు, త్రీవీలర్స్ ఒక యేడాదిలో ఈ స్థాయిలో హోల్‌సేల్ అమ్మకాలు నమోదు కావడం ఇదే తొలిసారి.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.